

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
08 పేజీలు
శనివారం 28 అక్టోబర్ 2023



50వేల పైచిలుకు మెజారిటీతో గెలుస్తా

- కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా
- ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్

వివరాలు 13లో..



కబ్జా చేశానని నిరూపిస్తే రాజకీయాలు వదిలేస్తా..

- హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు నాయిని

వివరాలు 3లో..

రైతుబంధు రూ.16వేలు వద్దా ?

చెప్పాలే కాబట్టి చెబుతున్నా.. : సీఎం కేసీఆర్



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

రైతుబంధుతో డబ్బు దుబారా చేస్తున్నారని కాంగ్రెస్ నేతలు విమర్శిస్తున్నారని, రైతుబంధు రూ.16 వేలు కావాలా ? వద్దా..? అని సీఎం కేసీఆర్ సభికులను ప్రశ్నించారు. వారంతా కావాలంటూ కేకలు వేశారు. శుక్రవారం సాయంత్రం హన్మకొండ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం కాజీపేట మండలం భట్టుపల్లి గ్రామంలో జరిగిన 'ప్రజా ఆశీర్వాద సభ'లో సీఎం మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుబంధు దుబారా అని కాంగ్రెస్ నేత ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అంటున్నారని, మీకు రైతు బంధు కావాలా..? వద్దా..? మీరే చెప్పాలి.. వినపడుతలేదు.. ఇటు నుండి రావాలే.. రావాలంటే బిఆర్‌ఎస్‌ను గెలిపించండి.. ఎన్నికల తరువాత రైతుబంధును రూ.16 వేలకు పెంచనున్నట్లు చెప్పారు. నేను చెబుతున్న మాటలను మీరు మీ గ్రామాల్లో చర్చ పెట్టాలన్నారు. 50 ఏండ్లు కాంగ్రెస్ పాలించిందని, కాంగ్రెస్ పాలనలో రైతుల పరిస్థితి ఎలా వుండేది..? ఎరువులు దొరక్క, సాగు నీరు లేక, కరెంటు లేక తీవ్ర సమస్యలుండేవన్నారు. అరూరి రమేష్ వర్ధన్నపేట



ఎమ్మెల్యే అయ్యాక నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. కాంగ్రెస్ పాలనలో వర్ధన్నపేటలో ఎస్సారె-స్పీ కాలువల్లో చెట్లు మొలిచి అధ్వాన్నంగా వుండేవన్నారు. తెలంగాణ వచ్చినంక కాలువలన్నీ బాగు చేసుకున్నామన్నారు. ఇప్పుడు ఐనవోలు, హసన్‌పర్తి మండలాలకు దేవాదుల ప్రాజెక్టు నీరు తీసుకొచ్చినమన్నారు. అరూరి రమేష్ ప్రజల మధ్య వుండే మనిషని, ఒకసారి 80 వేలతో, మరోసారి 90 వేల మెజార్టీతో గెలిపించారని, ఈసారి లక్ష ఓట్ల భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. రూ.160 కోట్లు తీసుకొచ్చి వర్ధన్నపేటను మున్సిపాల్టీ చేశాడన్నారు. రింగ్ రోడ్డు కోసం ల్యాండ్ పూలింగ్ అంటూ దుష్ప్రచారం చేస్తున్నారని, అరూరి రమేష్‌ను నేరుగా ఓడించడం చేతకాని వాళ్లు చేస్తున్న పనని, ల్యాండ్ పూలింగ్ ఏమి వుండదని స్పష్టం చేశారు. ఎన్నికల కోసం వచ్చి ఇష్టమొచ్చినట్లు మాట్లాడే వారి మాటలు

మిగతా 2లో...



అర్ధాంతరంగా వెళ్లిపోయిన ప్రజలు

సీఎం కేసీఆర్ ప్రసంగిస్తుండగానే ప్రజలు అర్ధాంతరంగా లేచి వెళ్లిపోయారు. ముఖ్యంగా మహిళలు ప్రసంగం వినడానికి శ్రద్ధ కనపరచకపోవడం గమనార్హం. భట్టుపల్లికి మధ్యాహ్నం 3గంటలకు రావాల్సి ఉండగా, సాయంత్రం 5.10 గంటలకు చేరుకున్నారు. 5.20 గంటలకు ప్రసంగం ప్రారంభించి 5.35 గంటలకు ముగించారు. ఎమ్మెల్యే అరూరి రమేష్ భారీ జన సమీకరణ చేసినా, ఎండకు ప్రజలు సభాస్థలిలో కాకుండా రోడ్డుపైనే నిలబడిపోయారు. సీఎం కేసీఆర్ ప్రసంగిస్తుండగానే సగం మంది తిరిగి వెళ్లిపోవడం గమనార్హం.

నిబంధనల మేరకే...

- వరిధాన్యం కొనుగోలు చేయాలి
- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి



వానాకాలం 2023-24 వరి ధాన్యం కొనుగోళ్ళ లో రైతుల కు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిబంధనల మేరకు వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, రైస్ మిల్లర్లు, ధాన్యం రవాణ కాంట్రాక్టర్లు, అధికారులతో నిర్వహించిన సన్నాహక సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. ఎన్నికల కోడ్ ఉన్నందున రైతుల ధాన్యం కొనుగోలును ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేయాలన్నారు. పండించిన వరి ధాన్యాన్ని రైతుల దగ్గరి నుండి కొనుగోలు కేంద్రాలలో ఇబ్బందులు తలెత్తకుండా గన్ని బ్యాగులు, టార్పాలిన్‌లు, ప్యాడిక్లీనింగ్ మిషన్‌లు,టెంట్ లు, మంచి నీళ్ళు, కుర్చీలు, గన్ని బ్యాగ్స్ నిల్వ ఉంచడానికి ఒక రూంను అందుబాటులో ఉంచాలని అన్నారు. ఈ సంవత్సరం జిల్లా వ్యాప్తంగా 25 లక్షల గన్ని బ్యాగ్స్ అవసరం కానున్నాయని గన్ని బ్యాగ్స్ కొరత ఉంటే మిల్లర్లు

మిగతా 2లో...



వివరాలు 10లో..

గిరిజన సంక్షేమ శాఖ జిల్లా అధికారిని సస్పెండ్ చేయాలి

- తెలంగాణ గిరిజన సంఘం

మేడిగడ్డ నిర్మాణలోపానికి సీఎం కేసీఆర్‌దే బాధ్యత

- సీపీఐ(మావోయిస్టు) పార్టీ

వివరాలు 2 లో...



కాంగ్రెస్ పార్టీ రెండో జాబితా విడుదల

- ఉమ్మడి వరంగల్ నుంచి 7గురికి చోటు..

12లో..



గుడిసె వాసులను కలుసుకోనీయకపోవడం దారుణం

- సీపీఐ(ఎం) నాయకులు,
- మాజీ మంత్రి కొండ సురేఖ

నవతెలంగాణ - మట్టెవాడ

సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జక్కలొద్దీలో పేదలు వేసుకున్న గుడిసెలలో గుడిసె వాసులను భయభ్రాంతులకు గురిచేసి తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అనుచరులు కొందరు అక్రమంగా గుడిసె వాసులను నిర్బంధించి, ప్రలోభాలకు గురిచేసి బీఆర్‌ఎస్ పార్టీలో చేర్చుకున్నారని ఆరోపిస్తూ సీపీఐ(ఎం) వరంగల్ జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య ఆధ్వర్యంలో జిల్లా కమిటీ సభ్యులు జొక్కలొద్ది ఏరియా బాధ్యులతో కలిసి జక్కలొద్ది భూ పోరాటానికి వెళ్లిన సందర్భంగా పోలీసులు వారిని అడ్డుకున్నారు. గుడిసె వాసులతో మాట్లాడాలని చూస్తున్న సందర్భంలో రంగశాయిపేట ఏరియా కార్యదర్శి మాలోతు సాగర్‌ను బీఆర్‌ఎస్ తీర్థం పుచ్చుకున్న కొందరు దాడి చేసి తోసి వేశారు. గుడిసె వాసులతో మాట్లాడడానికి వెళ్తున్న వారిని అడ్డగించడంతో కొంత ఘర్షణ వాతావరణం నెలకొంది. ఇంతలో అక్కడికి చేరుకున్న కాంగ్రెస్ నాయకురాలు మాజీ మంత్రి కొండ సురేఖ గుడిసె వాసులతో మాట్లాడడానికి సీపీఐ(ఎం) నాయకులతో కలిసి లోపలికి వెళ్లాలని చూడడంతో గొడవ ముదిరే అవకాశం ఉండడంతో రంగంలోకి దిగిన పోలీసులు వారిని అడ్డగించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగే అవకాశం ఉన్నందున సహకరించాలని నాయకులను కొండ సురేఖను డీసీపీ రవీందర్, మామునూర్ ఏసీపీ సతీష్ బాబు వారించారు. ఎవరి పైన ఆరోపణలు ఉంటే ఫిర్యాదు చేయాలని పోలీసులు చర్యలు తీసుకుంటారని సూచించారు. అనంతరం సీపీఐ(ఎం) నాయకులు, మాజీ మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ... అధికార పార్టీలో

మిగతా 2లో...

c m y k

అనుదినం... జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
శనివారం అక్టోబర్ 28 2023 www.navatelangana.com

రైతుబంధు రూ.16వేలు వద్దా ?

నమ్మొద్దన్నారు. ఆగమాగం కావద్దు.. నేను చెప్పే మాటలు గ్రామాల్లో చర్చ పెట్టండన్నారు.

'అరూరి'కి 'ఎర్రబెల్లి', 'కడియం' ఆశీస్సులున్నయ్..

వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్‌కు ఇదే నియోజకవర్గానికి చెందిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మాజీ మంత్రి కడియం శ్రీహరిల ఆశీస్సులున్నాయన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో వున్న 42 విలీన గ్రామాల్లో సాదా బైనామాలను రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం ఎన్నికల అనంతరం ఇస్తామని సీఎం హామినిచ్చారు. రైతు రాజ్యంగా, సంక్షేమ రాజ్యాంగా రాష్ట్రాన్ని తీర్చి దిద్దుకున్నామన్నారు. ఈసారి ఎన్నికల్లో రమేష్‌ను లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సభలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, రాష్ట్ర గిరిజన సంక్షేమం, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, ఛీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్, శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ డాక్టర్ బండా ప్రకాశ్, మేయర్ గుండు సుధారాణి, వరంగల్ ఎంపి దయాకర్, ఎమ్మెల్సీలు కడియం శ్రీహరి, బస్వరాజ్ సారయ్య, ఎమ్మెల్యే నరేందర్, డిసిసిబి ఛైర్మన్ మార్నేని రవీందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

మేడిగడ్డ నిర్మాణలోపానికి సీఎం కేసీఆర్‌దే బాధ్యత

సీపీఐ(మావోయిస్టు) పార్టీ

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజీ పిల్లర్లు 30 మీటర్లు కుంగిన ఘటనకు సీఎం కేసీఆర్ పూర్తి బాధ్యత వహించాలని సీపీఐ(మావోయిస్టు) పార్టీ భూపాలపల్లి, మహబూబాబాద్, వరంగల్, పెద్దపల్లి డివిజన్ కమిటీ కార్యదర్శి వెంకటేశ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. లక్ష్మీ బ్యారేజీ పిల్లర్లు 19, 20, 21 మధ్య 30 మీటర్లకుపై బ్రిడ్జి కుంగిందని, ఈ సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. 60 ఏండ్లలో లేని అభివృద్ధి 10 ఏండ్లలో సాధించామని సీఎం ప్రగల్భాలు పలికారని, మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవడంతో ఇందులో సీఎం కుటుంబం ఎంత కమిషన్లు తీసుకుందో ఇప్పుడు ప్రజలకు అర్థమైందన్నారు. సీఎం కేసీఆర్ కుటుంబం పెద్ద మొత్తంలో కమిషన్లు తీసుకోవడం వల్లే బ్యారేజీని నాసిరకంగా నిర్మించారన్నారు. వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసి మేడిగడ్డ బ్యారేజీని ఎల్ అండ్ టి సంస్థ నిర్మించి మూడేళ్లయ్యిందన్నారు. లక్ష్మీ బ్యారేజీ కుంగిపోవడంతో అందులోని నీటిని సముద్రంపాలు చేశారన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలతోపాటు వనరులన్నింటినీ దోపిడి చేయడంతో ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కావాలని సబ్బండ వర్గాల ప్రజలు పోరాడి వేలాది మంది త్యాగం చేసి తెలంగాణ సాధించుకున్నారన్నారు. మేడిగడ్డ బ్యారేజీతోపాటు ఇతర నిర్మాణ పనులను కూడా ఆంధ్రా కాంట్రాక్టర్లకు ఇచ్చారని ఆరోపించారు.

నిబంధనల మేరకే...

ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని అన్నారు. నాలుగు ఫ్లెక్సీలను వరి దాన్యం కోనుగోలు కేంద్రాల వద్ద, గ్రామ పంచాయితీ కార్యాలయాల వద్ద ఏర్పాటు చే యాలన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు వద్ద తూనికలు,కొలతలు శాఖ ద్వారా అనుమతి పొందిన డిజిటల్ వేయింగ్ మిషన్‌లు ఏర్పాటు చేయాలని తెలిపారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ధాన్యాన్ని తీసుకు వచ్చేటప్పుడు వారి వెంట పట్టాదారు పాసుపుస్తకాలు, ఆధార్ కార్డు తప్పనిసరి తీసుకురావాలని ఓక వేల పట్టాదారు పాసు పుస్తకాలు లేనియెడల స్థానిక వ్యవసాయ శాఖ అధికారితో లెటర్ తీసుకురావాలని అన్నారు. మంచి నాణ్యమైన వరి ధాన్యాన్ని తేమ శాతం తక్కువ ఉండేలా చూసుకోవాలని ఎలాంటి తాలు, రాళ్ళు మట్టి గుళ్ళలు లేకుండా ఉన్న వరిదాన్యాన్ని కోనుగోలు కేంద్రాలకు తరలించాలని అన్నారు. వరి ధాన్యం కొనుగోలు లో ఎలాంటి అవకతవకలు పాల్పడితే వారి పై తగు కటిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, పిడి డిఆర్డిఏ, పురుషోత్తం, డిసిఎస్ఓ నర్సింగరావు, డియం సివిల్ సప్లై రాఘవేందర్, డిఎఓ, విజయ భాస్కర్ ,డియంఓ కనకషేకర్, డిసిఓ, , పిఎసిఎస్ సిఓలు, డిఆర్డిఓ, ఎపియంలు, రైస్ మిల్లర్ల ప్రతినిధులు, తదితరులు పాల్గోన్నారు.

కొమరం భీం వర్ధంతిని నిర్వహించాలి

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

నేటి కొమరం భీం వర్ధంతిని నిర్లక్ష్యం వహించ కుండా ఘనంగా నిర్వహించాలని తుడుందెబ్బ ములుగు జిల్లా అధ్యక్షుడు పులుసే బాలకృష్ణ ప్రకటనలో కోరారు. ఐటీడీఏ అధికారులు ఖర్చు తప్పించుకోవడానికి నామమాత్రంగా వర్ధంతి జరుపుతున్నారని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలను ఘనంగా చేసినట్లు ఆ తర్వాత బిల్లులు పెట్టుకొని అధికారులు అధిక మొత్తంలో కాజుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి అధికారులపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

గుడిసె వాసులను కలుసుకోనీయకపోవడం దారుణం

ఉన్న నాయకులకు ఒకలా ప్రతిపక్షంలో ఉన్న నాయకులకు ఒకలా చూడడం మంచిది కాదని పోలీసుల మాటను తాము గౌరవిస్తామని అన్నారు. పోలీసుల ముందే సిపిఎం నాయకులపై దాడి జరుగుతున్న పోలీసులు అడ్డుకోకపోవడం అనేది ప్రజాస్వామ్యంలో మంచిది కాదని హితవు పలికారు. గుడిసె వాసులకు అన్యాయం జరుగుతే ఊరుకోమని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. సందర్శనకు వెళ్లిన వారిలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు జగదీష్, జిల్లా జిల్లా కార్యవర్గ సభ్యులు, నలిగంటి రత్నమాల, సింగారపు బాబు, ముక్కెర రామస్వామి, ఆరూరి కుమార్, డివైఎఫ్ఐ అధ్యక్షులు సాంబమూర్తి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ప్రశాంత్, దుర్గయ్య, నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ విమర్శించే అర్హత పోచంపల్లికి, సతీష్ రెడ్డికి లేదు

కాంగ్రెస్ పార్టీ తాడ్వాయి మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్

నవతెలంగాణ -తాడ్వాయి

కాంగ్రెస్ పార్టీ ని విమర్శించే అర్హత పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి, సతీష్ రెడ్డికి లేదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బోళ్లు దేవేందర్ ముదిరాజ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం వద్ద తాడ్వాయి గ్రామ అధ్యక్షులు పాక రాజేందర్ ఆధ్వర్యంలో మండల ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే, ప్రజలకు లబ్ధి చేయాలని ఆశిస్తే ఎన్నికల కోడ్ కంటే ముందే ఎందుకు లబ్ధిదారులకు లబ్ధి చేకూర్చే ప్రయత్నం చేయలేదన్నారు. ఇంకోసారి కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీలో ఓనమాలు నేర్చుకుని, నిన్న, మొన్నటిదాకా కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీలు కట్టిన నాయకులు కూడా ఇవ్వాళ కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడే వారు అయ్యారా అని అన్నారు. ఈ సందర్భంగా వెంకటకృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ భూ సంస్కరణల చట్టం తెచ్చి దళితులకు భూములు పంపిణీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి ఉందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల ద్వారా ముఖ్యంగా లబ్ధి చేకూరిందని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు పండించిన పంటను కూడా అమ్ముకొలేని దీన స్థితిలో రైతు ఉన్నాడంటే కారణం కెసిఆర్ సర్కారు అని అన్నారు. రైతుబంధు ప్రతి ఏటా అక్టోబర్ నెలలో రైతుల ఖాతాల్లో జమ చేసే ప్రభుత్వం ఈ సారి ఎందుకు వేయలేదు అన్నారు. వరదల వల్ల నష్టపోయిన రైతు లకు ఎందుకు నష్టపరిహారం అందించ లేదని అన్నారు. ఇప్పటికీ అయిన కాంగ్రెస్ పార్టీ ఏం చేసింది అనే కొందరు అధికార పార్టీ నాయకులు ముందు కాంగ్రెస్ పార్టీ చరిత్ర తెలుసుకొని మాట్లాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి ముజఫర్, జిల్లా నాయకులు అరెంలచ్చు పటేల్, తాడ్వాయి సర్పంచ్ ఇర్ప సునీల్ దొర, ఎస్టీ సెల్ జిల్లా నాయకులు పీరిల వెంకన్న, మండల నాయకులు ఆరకుంట రమేష్, కుంజ వెంకట నారాయణ, కళ్ళబోయిన రాజయ్య, బండారి లక్ష్మమ్మ, సహకార సంఘ అధ్యక్షులు పులి సంపత్, సహకార సంఘ డైరెక్టర్ యానాల సిద్దిరెడ్డి, సీతక్క యువసేన జిల్లా నాయకులు చర్ప రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గురించి మాట్లాడే అర్హత సతీష్‌రెడ్డికి లేదు

మండల అధ్యక్షులు చాంద్ పాషా

నవతెలంగాణ -ములుగు

కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడే అర్హత కానీ, స్థాయి కానీ పోచంపల్లికి, సతీష్ రెడ్డికి లేదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండి చాంద్ పాషా అన్నారు. ములుగు మండల కేంద్రంలో ములుగు వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల ముఖ్య నాయకుల సమావేశాన్ని ఏర్పాటు చేయగా ఎండి చాంద్ పాషా విచ్చేసి మాట్లాడారు. బీఆర్ఎస్ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే, ప్రజలకు లబ్ధి చేయాలని ఆశిస్తే ఎన్నికల కోడ్ కంటే ముందే ఎందుకు లబ్ధిదారులకు లబ్ధి చేకూర్చే ప్రయత్నం చేయలేదని అన్నారు. ఇంకోసారి కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కాంగ్రెస్ హయాంలో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. గత సంవత్సరం నవంబర్ నుండి ఇప్పటివరకు 11నెలల నుండి దళిత బంధు రెండో విడత ఇస్తానని చెప్పి నమ్మించి మోసం చేశారన్నారు. ఇప్పటికైనా కొందరు అధికార పార్టీ నాయకులు కాంగ్రెస్ చరిత్ర తెలుసుకొని మాట్లాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి కూచన రవళి రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్, మత్స్యశాఖ జిల్లా అధ్యక్షులు కంబాల రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, వెంకటపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బండి శ్రీను, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రచార కార్యదర్శి నూనేటి శ్యామ్, సహకార సంఘ అధ్యక్షులు బొక్క సత్తిరెడ్డితోపాటు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని గద్దె దింపాలి : కాంగ్రెస్


నవతెలంగాణ-మంగపేట

ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలి పథకాల పేరుతో ప్రజలను లూటీ చేస్తున్న ప్రజా వ్యతిరేకి బీఆర్ఎస్ అని ప్రజలు గద్దె దింపుతారాని కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు మైల జయరామ్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ముఖ్య అతిధిగా హాజరైన జయరాంరెడ్డి మాట్లాడుతూ తమది రైతు ప్రభుత్వమని గొప్పలు చెప్పుకుంటూ కాంగ్రెస్‌ను దూషిస్తున్న బీఆర్ఎస్ ఇప్పటి వరకు రైతుల కోసం ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ ఇచ్చిన హామీలను , పథకాలను ఎలక్షన్ కోడ్ కు సంబంధం లేకుండా నవంబర్ రెండవ తేదీ వరకు అందించుకోవచ్చని అన్నారు. రుణ మాఫీ, రైతు బంధు పథకాలు రైతులకు అందకుండా కాంగ్రెస్ అడ్డు పడుతుందనడం సిగ్గు చేటన్నారు. కాంగ్రెస్ పాలనలో ఏకకాలంలో లక్ష రూపాయల పంట రుణం మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్‌దే అన్నారు. బీఆర్ఎస్ పాలనలో రైతులకు భూములకు పట్టాలు లేవని, పండిన పంటలకు గిట్టుబాటు ధరలు లేవని, సబ్సిడీ ఎరువులు లేవని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య, జిల్లా ప్రచార కమిటీ ఛైర్మన్ పూజారి సురేందర్ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్దాంశెట్టి శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి అయోరి యణయ్య , జిల్లా సెక్రటరీ తూడి భగవాన్ రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కోడెల నరేష్, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నాగజ్యోతి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి : బీఆర్ఎస్

నవతెలంగాణ-గోవిందరావుపేట

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని బీఆర్ఎస్ మండల కమిటీ అధ్యక్షుడు సురపనేని సాయికుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని మచ్చాపురం గ్రామంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు వంగరి ప్రభాకర్ అధ్యక్షతన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా సాయికుమార్ హాజరై



మాట్లాడారు. పది సంవత్సరాల కాలంలో అభివృద్ధి కార్యక్రమాలను సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకువెళ్లి ప్రతి ఒక్కరికి వివరించాలన్నారు. ఎంపీపీ సూడి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ భారీ మెజారిటీతో నాగజ్యోతి గెలుపు ఖాయమని అన్నారు. ములుగు చరిత్రలో బడే నాగజ్యోతికి ఓటమి అంటూ ఉండదని అన్నారు. రైతుబంధు మండల కమిటీ అధ్యక్షులు పిన్నింటి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ నాగజ్యోతి గెలుపే ప్రధాన కర్తవ్యంగా కార్యకర్తలు అభిమానులు కృషి చేయాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీలోకి చాగంటి సాగర్‌ను పార్టీ జెండా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మచ్చాపూర్ సర్పంచ్ రేగూరి రవీందర్ రెడ్డి, లకావత్ నరసింహ నాయక్ గోవిందరావుపేట ప్రధాన కార్యదర్శి, పృథ్వీరాజ్ ఉట్ల గోవిందరావుపేట మీడియా అండ్ సోషల్ మీడియా కోఆర్డినేటర్, తలసిల ప్రసాద్ సమన్యాయ సమితి సభ్యులు, గోవిందరావుపేట మాజీ సర్పంచ్ భూక్య దేవా నాయక్, బుర్ర సురేందర్ సమన్వయ సమితి సభ్యులు, డాక్టర్ హేమాద్రి సీనియర్ నాయకులు, చల్వాయి సర్పంచ్ ఈసం సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
శనివారం అక్టోబర్ 28 2023

ఓటరు నమోదుకు మరో నాలుగు రోజులు అవకాశం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

త్వరలో ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. వాటిలో తెలంగాణ రాష్ట్రం కూడా ఉంది. నవంబరు 30న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో అన్ని అర్హతలు ఉండి ఓటరు జాబితాలో పేరు లేని వారికి ఇప్పటికీ ఓటరుగా నమోదు చేసుకునే అవకాశం ఉంది. ఈనెల 31 వరకు ఓటరుగా పేరు నమోదుకు దరఖాస్తు చేసుకోవచ్చు. అందుకు తమ ఏరియాకు చెందిన బూత్ లెవల్ ఆఫీసర్ (బీఎల్ ఓ) వద్ద మాన్యువల్ గా లేదా ఆన్లైన్లో %ఞఞ.వఞఱ.స్త్రశీఙ.ఱఅ% వెబ్సైట్ ద్వారా లేదా ఓటర్ హెల్ప్ లైన్ యాప్ ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవాలి. ఈ మేరకు దరఖా స్తుదారుడి వ్యక్తిగత సమాచారం, మొబైల్ నెంబరు, ఫొటో, వయసు నిర్ధారణకు సంబంధించి ఆధార్/పాన్ కార్డు తదితర పత్రాలు, చిరు నామా కోసం విద్యుత్/గ్యాస్/ఆధార్ కార్డు తదితర పత్రాలను దరఖాస్తుతో పాటు జత/అప్లోడ్ చేయాల్సి ఉంటుంది.

ఆ పత్రాలు, క్షేత్రస్థాయి పరిశీలన ఆధారంగా వారం నుంచి పది రోజుల్లో దరఖాస్తును ఆమోదిస్తారు లేదా తిరస్కరిస్తారు. ఆమోదం పొందిన దరఖాస్తుదారుల పేర్లు అనుబంధ ఓటర్ జాబితాలో చేరుతాయి.

పూటకో కండువా... రోజుకో పార్టీతో నేతల్లో గుబులు

నవతెలంగాణ-చెన్నారావుపేట

ఎన్నికల సమయంలో గోడమీద పిల్లిలా వ్యవహారం ప్రధాన పార్టీలకు తలనొప్పిగా మారింది. పూటకో కండు వా కప్పడంతో ఎవరు ఏ పార్టీయో తెలియని గందరగోళ పరిస్థితి నెలకొంది. ఓ పదిమంది ఓ పార్టీ నుంచి మరో పార్టీలో చేరా లంటే క్యాడర్ను కోల్పోయిన పార్టీ శిబిరంలో ఆత్మవిశ్వాసం స న్నగిల్లుతుంది కాబట్టి ఈ చేరికలను ఓరాజకీయ వ్యూ హంగా ప్రధాన పార్టీల అభ్యర్థులు భావిస్తున్నారు.ఇదేఆదనుగా స్థానిక సంస్థల ప్రజాపతినిధులు వార్డుమెంబర్లు, సర్పం చ్లు, ఎంపీ టీసీలు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, కాస్త పేరున్న నేతలు బంతి ఆడుతున్నారు. ఈచేర్పులు మార్పులు తతంగంలో చేర్పించి న వారికి చేరినవారికి లబ్ధి చేకూర్తున్నట్లు తెలుస్తుంది. ఓ స్థాయి కలిగిన లీడర్లను ఓ ఐదారుగురిని చేర్పిస్తే పెద్దమొ త్తంలో లబ్ధి చేకూరుతున్నట్లు చర్చ సాగుతుంది.



కాంగ్రెస్కు, బీఆర్ఎస్లకు షాక్..

నిన్న ఓపార్టీ కండువా కప్పుకుంటే తెల్లవారి అదే వ్యక్తులు మరో పార్టీలో చేరుతున్నారు. అలా వారు చేరింది మొదలు కాంగ్రెస్లో చేరితే బీఆర్ఎస్కు షాక్... టీఆర్ఎస్లో చేరితే కాంగ్రెస్కు షాక్ అంతా సోషల్ మీడియా టీంలు విచ్చల విడిగా ట్రోల్ చేస్తున్నాయి. ఇందుకోసం ప్రధానపార్టీల అభ్య ర్థులు రూ.లక్షలు వెచ్చించి సోషల్ మీడియా టీంలను సైతం నియమించుకున్నాయి, కొందరైతే రెండు మూడు బృందాలను సైతం దుష్ప్రచారం కోసం ఏర్పాటు చేసుకోవడం గమనార్హం.

జంపింగ్ జిలానీలతో పార్టీలకు తలనొప్పి

ప్రజా ప్రతినిధుల తీరుతో తంటాలు

ఎవరు ఏ పార్టీయో తెలియని గందరగోళం

నిన్న బీఆర్ఎస్.... నేడు కాంగ్రెస్..

మండల కేంద్రంలోని నాయకులు, మహిళ కార్యకర్తలు బీఆర్ఎస్ను వీడి కాంగ్రెస్లో చేరారు. వీరికి మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కండువాలుకప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వా నించారు. తెల్లవారేసరికి ఏం జరిగిందో తెలియదు గాని టీ ఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో మళ్లీ టీఆర్ఎస్ తీర్థం పుచ్చు కున్నారు. ఇది ఒకమండల కేంద్రంలోనేకాదు దాదాపు ని యో జకవర్గంలో, జిల్లా కేంద్రంలో ఇదే తంతు కొనసాగుతుంది.

బలవంతం పెట్టారని కొందరు... మభ్య పెట్టారని మరికొందరు ..

ఈ మార్పులు చేర్పుల వ్యవహారంపై ఒకరు ఒక్కో రీతిలో స్పందిస్తున్నారు. బలవంతం పెట్టారని కొందరు చెప్పుతుంటే, మరికొందరు మభ్యపెట్టి కండువా కప్పారని అంటున్నారు. మండల పరిధిలో ఇటీవల కొందరు కాంగ్రెస్ కండువాలు క ప్పుకున్నారు. కొందరు నాయకులు బలవంతంగా ఇంట్లోకి వ చ్చి కండువాలు కప్పి సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారని ఆరోపిస్తూ, మరసటి రోజు మాజీ ఎమ్మెల్యే దొంతి సమక్షంలో కాంగ్రెస్లో చేరారు. మొన్న కొందరు నాయకులు ఇలాంటి వ్యాఖ్యలు చేశారు. కారణాలేమిటో గాని తెల్లవారిసరికి ఎవరు ఏ పార్టీలో ఉంటున్నారో తెలియని పరిస్థితి నెలకొంది.

ప్రజా ఆశీర్వాద సభకు తరలివచ్చిన జనం

నవతెలంగాణ-వరంగల్



ఎండ ను సైతం లెక్క చేయకుండా హన్మకొండ భ ట్టుపల్లి శివారులో వర్ధన్న పేట నియోజకవర్గం ప్రజా ఆశీర్వాద సభకు జనం మ ధ్యాహ్నం 2 గంటల నుండి సభా ప్రాంగణానికి తరలి వచ్చారు. శుక్రవారం సాయంత్రం 4 గంటలకు రావాల్సిన సీఎం కేసీఅర్ 5: 7 నిమిషాలకు చేరుకున్నారు. సుమారు గంట ఆలస్యంగా కేసీఅర్ వచ్చిన ఓపికతో ప్రజలు కూర్చున్నారు. కేసీఆర్కు స్వాగతం తెలిపిన అనంతరం వర్ధ న్నపేట ఎమ్మెల్యే ఆరురి రమేష్ మాట్లాడుతూ రెండు దఫాలుగా ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీతో గెలిపించినందుకు ఎన్ని జన్మలెత్తినా మీ రుణం తీసు కోలేనన్నారు. నియోజకవర్గానికి అనేకమైన సంక్షేమ పథకాలు తీసుకువచ్చి నియోజకవర్గ అభివృద్ధి తీసుకువచ్చానని, తండాలను గ్రామపంచాయతీ లుగాచేసి అనేకమైన సీసీరోడ్లు వేయించామని, మహిళలకు స్కిల్ అభివృద్ధి కార్యక్రమాలు ఏర్పాటుచేసి ఉపాధి కల్పన కోసం పాటుపడిన మన్నారు. అ త్యధిక మెజారిటీతో గెలిపించి అందుకు పదేళ్ల మీ మధ్యలో ఉండి అనేక సం క్షేమ కార్యక్రమాలు తెచ్చానని అన్నారు. మళ్లీ ఆశీర్వదించి మరొకసారి వర్ధన్న పేట ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని కోరారు.

పసలేని సీఎం కేసీఆర్ ప్రసంగం ...

హనుమకొండ కాజీపేట మండలం బట్టుపల్లి శివారులో వర్ధన్నపేట నియోజకవర్గం సంబంధించిన ప్రజా ఆశీర్వాద సభకు కేసిఆర్ ఆలస్యంగా వచ్చేవరకు ప్రజలు ఓపికతో ఉన్నప్పటికీ వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ మాట్లాడిన అనంతరం కెసిఆర్ ప్రసంగిస్తున్న ప్రారంభంలోనే ప్రజలు ఇంటికి పయనమయ్యారు. కెసిఆర్ ప్రసంగంలో ఎలాంటి పసలేదని పలువురు అనాసక్తి వ్యక్తం చేశారు.

ప్రలోభాలకు గురిచేస్తున్న బీఆర్ఎస్ నేతలు

నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం దౌలత్ నగర్ లో ఓటర్లను ఆకర్షించేందుకు సోషల్ మీడియాలో ప్రలోభాలకు గురి చేస్తున్నారు. గ్రామ బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి పేరుతో సోషల్ మీడియాలో శుక్రవారం జరిగే కేసీఆర్ మీటింగ్కి హాజరైన వారికి ఒక్కరికి రూ.250లు ఇస్తామని గురువారం పోస్ట్ చేశాడు. దీంతో దౌలత్ నగర్ కు చెందిన ఇతర పార్టీ నాయకులు సోషల్ మీడియాపోస్ట్ కు సంబంధించి స్క్రీన్ షాట్, గ్రూప్ అడ్మిని స్క్రీన్ షాట్, ఇన్చార్జి ఫోటోతో కూడిన పోస్టింగ్ ను వర్ధన్నపేట ఎలక్షన్ స్పెషల్ స్క్వాడ్ ఆఫీసర్లకు కంప్లైంట్ ఇచ్చారు. దీంతో రంగంలోకి దిగిన ఎలక్షన్ స్పెషల్ స్క్వాడ్ ఆఫీసర్లు ఎంక్వయిరీ నిర్వహించి పర్వతగిరి పోలీసులకు కేసు నమోదు నిమిత్తం ఆధారాలతో సహా ఇచ్చినట్లు స్పెషల్ స్క్వాడ్ ఆఫీసర్ సురేష్ తెలిపారు.

యువతకు ఉపాధి కల్పించని పాలకులను చిత్తుగా ఓడించాలి

ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వలీఉల్లాఖాద్రీ



నవతెలంగాణ-మట్టెవాడ

యువత ఉద్యోగ, ఉపాధి అవకా శాల కోసం సమిష్టిగా ఉద్యమించాలని ఏవైఎఫ్ ఎస్ఐ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సయ్యద్ వలీ ఉల్లాఖాద్రి పిలుపునిచ్చారు. ఏఐవైఎస్ మొద టి వరంగల్ జిల్లా మహాసభలు జిల్లా కేంద్రం లోని శివనగర్ తమ్మరభవన్లో శుక్రవారం నిర్వహించగా ముఖ్య అతిథిగా డాక్టర్ సయ్య ద్ వలీఉల్లాఖాద్రి హాజరై ప్రసంగించారు. ని రుద్యోగ యువతకు ఉపాధి కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర పాలకులు పూర్తిగా విఫలం చెందారని విమర్శిం చారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఏటా రెండు కోట్ల ఉద్యో గాలు ఇస్తామని చెప్పి, మాట తప్పారని విమర్శించారు. రాష్ట్రంలో కూడ బీఆర్ఎస్ ప్రభుత్వం యువత ఉపాధి కల్పనపై దష్టి సారించలేదని, వచ్చే ఎన్నిక ల్లో బీజేపీ, బీఆర్ఎస్ను ఓడించాలని పిలుపునిచ్చారు. హైదరాబా ద్లో అక్టోబరు 29, 30 తేదీల్లో జరిగే ఏ ఐవైఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా నూతన కమిటీని ఎన్ను కున్నారు. ఈ కమిటీలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్య దర్శులుగా అయితే అక్కయ్య, మస్కా సుధీర్తో పాటు 21మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటిం చారు. ఈ మహాసభల కార్యక్రమంలో నిర్మాణ బాధ్యత లు దండు లక్ష్మణ్ , ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ల్యాద ల్ల శరత్, ఫయాజ్, జగదీష్, భరత్, బత్తుల సుప్రియ, చంద్రశేఖర్, రాజు, భాస్కర్, అశోక్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

కబ్జా చేసినట్లు నిరూపిస్తే రాజకీయాలు వదిలేస్తా : నాయిని



నేడు ఉదయం 8 గంటలకు భద్రకాళికి వస్తా...

వినయ్ భాస్కర్ వచ్చి ప్రమాణం చేయాలి ...

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

నేను కబ్జాలకు పాల్పడుతున్నట్లు, అమ్ముడు పోయి నట్లు అధికార పార్టీ నాయకులు దిగజారుడు ఆరోపణ లు చేయడం సరికాదని ఆ ఆరోపణలు నిరూపిస్తే రాజ కీయాలు వదిలేస్తానని కాంగ్రెస్పార్టీ జిల్లా అధ్యక్షుడు నాయిని రాజేందర్రెడ్డి ఘాటుగా స్పందించారు. శుక్ర వారం హన్మకొండ సర్క్యూజ్ గెస్ట్హౌస్ వద్దగల విశా ల్ భవన్లో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ 37 ఏళ్ల తన రాజకీయ జీవితంలో మొదటిసారి అవకా శం రాబోతుందని ఏనాడు ఒక్క తప్పు కూడా చేయలే దని ఈసారి తనకి జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో అవ కాశం వస్తుందంటే ఒక్కొక్కరి నిజస్వరూపాలు బయట పడుతున్నాయని ఆవేదనను వ్యక్తంచేశారు. తన పైన వినయ్భాస్కర్ అధికారబలంతో ఎన్ని కేసులు మో పిన ప్రజల ఆశీస్సులతో ధైర్యంతోనే అక్రమ కేసులను ఎ దుర్కొని ధైర్యంగా నిలదొక్కుకున్నానన్నారు. రాజేందర్ రెడ్డి అమ్ముడు పోతాడు అని కబ్జాలు చేస్తాడని తప్పుడు ప్రచారం చేస్తున్నారు అన్నారు తాను అమ్ముడుపోయా నని, కబ్జా చేశానని నిరూపిస్తే రాజకీయా లు వదిలేస్తా నని శనివారం ఉదయం 8 గంటలకు భద్రకాళి దేవాల యం వద్దకు కుటుంబ సభ్యులతో వస్తానని దమ్ము, ధై ర్యం ఉంటే వినయ్ భాస్కర్ కూడా కుటుంబ సభ్యులతో వచ్చి ప్రమాణం చేయాలి తన నిజాయితీని నిరూపించు కోవాలి అని సవాల్ విసిరారు. తన సవాల్ను స్వీకరిం చి చేసిన ఆరోపణలు రుజువు చేయాలన్నారు.

ఆరూరి హ్యాట్రిక్ సాధించడం ఖాయం



నవతెలంగాణ-వర్ధన్నపేట

టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరు రమేష్ మరోసారి అధిక మెజారిటీతో గెలుపొంది హ్యాట్రిక్ సాధించడం ఖాయమని వర్ధన్నపేట మాజీ జెడ్పిటిసి పాల కుర్తి సారంగపాణి అన్నారు. శుక్రవారం వర్ధన్నపేట మున్సి పల్ పట్టణం 7వ డివిజన్లోని ఫిరంగిగడ్డ, వడ్డెర కాలనీ ల్లో మాజీ జెడ్పిటీసీ పాలకుర్తి సారంగపాణి అధ్వర్యం లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి అందుతు న్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు, నూతన మేనిఫెస్టో ద్వారా భవిష్యత్తులో ప్రవేశ పెట్టబోయే పథకాల గురించి కాలనీ ఓ టర్లకు వివరించి, కారు గుర్తు పై వారి అమూల్యమైన ఓటు వేసి వర్ధన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థిఆరూరి రమేష్ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 7వ డివిజన్ ఇంచార్జ్ పిన్నింటి వెంకటేశ్వర్ రావు, అధ్యక్షు లు ఎలికట్టే యాకయ్య, అలకుంట సుధాకర్, బొంత కాం తం, బొంత సోమయ్య, పెసరు సదానందం, బొంత యా కాంబ్రం, ఓర్సు ముత్యాలు, వల్లెపు బాలయ్య, శివరాత్రి కొ మురయ్య, ఓర్సు ఎల్లాస్వామి, బొంత సారయ్య, అలకుంట గుంగయ్య, బొంత ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఆర్ఎస్పీలో మృతదేహం లభ్యం

నవతెలంగాణ-నెక్కొండ



నెక్కొండ మండ లం రెడ్లవాడ గ్రామ సమీపంలో ఎస్ఆర్ ఎస్పీ కాల్వలో ఓ వ్యక్తి మృతదేహం కొట్టు కు వచ్చింది. స్థానికులు మృతదేహన్ని బయ టకి తీసి పోలీసులకు సమాచారం అందించారు. వరంగల్ జిల్లా సంగెం మండలం కాట్రపల్లి కి చెందిన ఫీల్డ్ అసిస్టెం ట్ చింతిరెడ్డి తిరుపతిరెడ్డిగా గుర్తించారు. తిరుపతి రెడ్డి కుంటపల్లి సమీపంలో ప్రమాదవశాత్తూ జారి కాలువలో ప డిపోయినట్లు సమాచారం.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
శనివారం అక్టోబర్ 28 2023

పని చేసే కార్యకర్తలను ఆదుకుంటా : ఎమ్మెల్యే చల్లా



నవతెలంగాణ-ఆత్మకూర్

టీఆర్ఎస్ కోసం పనిచేసే కార్యకర్తల నాయకుల కుటుంబాలను ఆర్థికంగా ఆదుకొని అండగా నిలుస్తానని పరకాల సిట్టింగ్ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శుక్రవారం ఆత్మకూరు మండలం అక్కంపేటకుచెందిన కార్యకర్త నూనె మొండయ్య ప్రమాదవశాత్తు గాయపడ్డ విషయాన్ని తెలుసుకొని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించి మీకుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటానని భరోసానిచ్చారు. చౌళ్లపల్లిలో అనారోగ్యాలతో మృతి కుటుంబాలను పరామర్శించి ఆర్థికసహాయం అందించి కుటుంబాలకు అండగా ఉంటానని భరోసానిచ్చారు. ఎమ్మెల్యేతో పాటు మండల రైతు కోఆర్డినేటర్ ఎన్కతాళ్ల రవీందర్, సర్పంచ్‌లు ఎన్కతాళ్ళ విజయ అంశాల్ రెడ్డి, బొమ్మగాని భాగ్య రవిగౌడ్, మచ్చిక యాదగిరి గౌడ్, అర్షం బలరాం, కూస కుమారస్వామి, ఏఎంసీ చైర్మన్ బొల్లబోయిన రాధా రవి యాదవ్, బుల్లోజు కుమారస్వామి, నాగనబోయిన దేవరాజు తదితరులు ఉన్నారు.

పిల్లలు కలగడం లేదని మహిళ ఆత్మహత్య



నవతెలంగాణ-ఎల్కతుర్తి

మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రంలోని గ్రానైట్‌క్వారీ వద్ద చోటుచేసుకుంది. ఎస్సై గోదారి రాజకుమార్ తెలిపిన వివరాల మేరకు, ఒడిస్సా రాష్ట్రానికి చెందిన తిలోత్తమబేహార్ (25) కిరాణషాపు నడుపుకుంటూ జీవిస్తుంది. గత నాలుగేళ్లుగా పిల్లలు కలగకపోవడంతో మనస్థాపం చెందిన ఆమె ఉరివేసుకొని మరణించినట్లు భర్త బేహర్ ఫిర్యాదు మేరకు ఎస్సై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పేర్కొన్నారు.

మల్లికార్జున స్వామి ఆలయం మూసివేత

నవతెలంగాణ-ఐనవోలు

అశ్విని నక్షత్రంలో మేషరాశిలో రాహుగ్రస్త పాక్షిక చంద్రగ్రహణం ఆశ్వయుజ శుక్ల పూర్ణిమ శనివారం ఏర్పడుచున్నందున ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం శనివారం మధ్యాహ్నం నుండి దేవాలయం మూసివేయడం జరుగును మళ్ళీ తిరిగి ఆదివారం ఉదయం 6:00గం లకు సంప్రోక్షణ అనంతరం శ్రీస్వామివారి దర్శనం భక్తులకు కల్పించడం జరుగునని ఇట్టి విషయాన్ని భక్తులు గమనించగలరని దేవాలయ ఉప ప్రధాన అర్చకుడు పాతర్లపాటి రవీందర్, ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు తెలిపారు.

మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ

అదనపు డీఆర్డీఓ శ్రీనివాసరావు



నవతెలంగాణ-శాయంపేట

మొక్కలతోనే పర్యా వరణాన్ని పరిరక్షించు కో వచ్చని అడిషనల్ డీఆర్డీఓ శ్రీనివాసరావు అన్నారు. మం డ లంలోని కొత్తగట్టు సింగారం, తహారాపూర్, శాయంపేట గ్రామాల్లోని నర్సరీలను శుక్రవారం ఆ యన సందర్శించి పరిశీలించారు. నర్సరీలలో పూల, పండ్ల మొక్కలను పెంచాలన్నారు. మొక్కలు వాడిపోకుండా వాచర్‌తో నీరుపట్టించాలని అధికా రులకు సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హరితహారం కార్యక్రమం ద్వారా కోట్లాది మొక్కలను పెంచుతున్నట్లు తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీడీవో ఆమంచ కష్ణమూర్తి అధ్యక్షతన జరిగిన పంచాయతీ కా ర్యదర్శులతో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ హరిప్రసాద్, ఏపీవో కీర్తి అనిత, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి

నవతెలంగాణ-దామెర

ఎమ్మెల్యే చల్లాను భారీ మెజారిటీతో గెలిపిం చుకోవాలని ఎంపీపీ కాగితాల శంకర్ అన్నారు. శుక్రవారం దామెర మండ లం కోగీలవాయి గ్రామంలో టిఆర్ఎస్ ముఖ్య కార్య కర్తల సమావేశంలో ము ఖ్యఅతిథిగా హాజరై మాట్లా డుతూ పరకాల నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా చల్లా ధర్మారెడ్డిని ముచ్చటగా మూడోసారి భారీమెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపుని చ్చారు. బీఆర్ఎస్ కార్యకర్తలు సైనికుల వలె పనిచేసి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని ప్ర జలు మరోసారి ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన అన్నా రు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గండు రామకష్ణ, సర్పంచ్ గట్ల విష్ణువర్ధన్ రెడ్డి, ముదిగొండ కృష్ణమూర్తి, పున్నం సంపత్, అనిల్, సయ్యద్ అత్తర్ ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కామ్రేడ్లపై బీఆర్ఎస్ నేతలనజర్ - కార్యకర్తలపై ఫోకస్



నవతెలంగాణ-హన్మకొండ

గత సార్వత్రిక ఎన్నికల అనంతరం రాష్ట్రంలో కామ్రేడ్లపై కత్తి పట్టిన ముఖ్యమంత్రి కేసీఆర్ గత మునుగోడు ఎన్నికల్లో మళ్ళీ కామ్రేడ్లను అక్కున చేర్చుకున్నారు. మునుగోడు ఎన్నికల్లో కామ్రేడ్ల సహాయంతో గెలిచామని పలు వేదికలపై గొప్పలు చెప్పుకున్నారు. దీంతో కామ్రేడ్లు కూడా జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బిజెపి లను వదిలి బీఆర్ఎస్‌తో చెలిమికి సిద్ధమయ్యారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ముందు కూడా సీపీఐ, సీపీఎంలకు కేసీఆర్ అపాయింట్‌మెంట్ ఇస్తున్నాడని ఇరువురి మధ్యన పొత్తు కుడురినట్లేనని అంతా భావించారు. సీపీఎం, సీపీఐ నాయకులు కూడా ఎట్టి పరిస్థితుల్లో అటు బీజేపీగాని ఇటు కాంగ్రెస్ కానీ రాష్ట్రంలో అధికారంలోకి రావద్దని తమ కార్యకర్తలను సిద్ధం చేయించే ప్రయత్నం చేస్తున్నారు కానీ అనుకున్నట్లు జరిగితే ఆయన కేసీఆర్ ఎందుకు అవుతారు? నమ్మినిదానంగా ఉన్న కామ్రేడ్‌లను కెసిఆర్ కనీ సంసంప్రదించకుండానే ఏకపక్షంగా 115 సీట్లను ప్రకటించారు. దీంతో చేసేదేమీలేక సీపీఎం, సీపీఐపార్టీల నాయకులు కాంగ్రెస్ నాయకత్వంతో చర్చలు జరుగుతున్న దశలోనే వరంగల్‌లో బీఆర్ఎస్ తన రాజకీయ లబ్ధికోసం కామ్రేడ్ నాయకులను కాదని కార్యకర్తలపై జులుం ప్రదర్శించి తమ పార్టీలో బలవంతంగా చేర్చుకుంటున్నారు.

గురువారం రాత్రి వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ పలు ప్రాంతాల్లో గుడిసెలు వేసుకున్న ప్రాంతాల్లో నివసిస్తున్న నాయకులను అక్రమంగా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించి అక్కడ గుడిసెల్లో ఉన్న కార్యకర్తలపై తన మంది మార్బలంతో దాడి చేసి వారిని బలవంతంగా టిఆర్ఎస్ పార్టీలో చేర్చుకొని కామ్రేడ్లను బలహీనపరిచే కుట్ర చేస్తున్నారు. అయితే ఈసారి మూడోసారి విజయం సాధించి హ్యాట్రిక్ కొడతామన్న బిఆర్ఎస్ పార్టీకి కాంగ్రెస్ గట్టి పోటీ ఇస్తున్న నేపథ్యంలో ఏకపక్షంగా గెలుస్తామని భావించిన టిఆర్ఎస్ పార్టీ ఎర్రదండు బలమెంతో ఇప్పుడిప్పుడే అర్థమవుతుంది.

నగరంలో సీపీఎం, సీపీఐ పార్టీల మద్దతుతో గుడిసెలు వేసుకున్న ప్రాంతాల్లో అధికార పార్టీ నాయకులు ఒకవైపు పోలీసులతో మరోవైపు తమ కార్యకర్తలతో చర్చలు జరుపుతున్నారని సమాచారం... అయితే నాయకులతో చర్చలు జరిపితే వారు ఎలాగైనా అధికార పార్టీ ఒత్తిళ్లకు లొంగరని భావించిన నాయకులు పోలీసులతో బలవంతంగా అక్రమ కేసులు బనాయించి వారిని పోలీస్‌స్టేషన్లో నిర్బంధించి అమాయకులైన గుడిసెవాసులకు మీకుఇండ్లు కట్టిస్తామని నమ్మబలికి బలవంతంగా తమ పార్టీలో చేర్చుకుంటున్నారని స్థానిక నాయకులు చెప్తున్నారు.

అధికార పార్టీ ఇప్పటికైనా కళ్ళు తెరిచి కామ్రేడ్లతో చర్చలు జరిపి అధికారికంగా పొత్తు ఏర్పరచుకొని ఎన్నికలకు వెళ్లాలని ఇలాదొడ్డి దారిన అమాయకులను బలవంతంగా తమ పార్టీలో చేర్చుకొని గెలవాలని ప్రయత్నిస్తే తగిన గుణపాఠం తప్పదు.

వరంగల్ పశ్చిమలో గులాబీ జెండా ఎగురవేస్తా : దాస్యం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో గులాబీ జెండాను మరోసారి ఎగురవేస్తామని ప్రభుత్వ చీఫ్‌విప్, బీఆర్ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్ ధీమా వ్యక్తం చేశారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని 9, 10 డివిజన్లలోని పలు కాలనీల్లో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ తో కలిసి వినయ్ణ్భాస్కర్ కలిసి ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడపగడపకు కేసీఆర్ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని, లబ్ధిదారులే లక్ష మెజారిటీతో గెలిపిస్తారనే ధీమాను వ్యక్తం చేశారు. సబ్బండ వర్గాలసంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టినటువంటి ఘనత సీఎం కేసీఆర్ కు దక్కుతుందన్నారు. ప్రతిఇంటికి సంక్షేమం అదే మా ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో సుమారు రూ.5వేల కోట్లతో పలు అభివృద్ధి పనులను చేయడం జరిగిందని తెలిపారు. ఈ చారిత్రాత్మక ఓరుగల్లు నగరంలో సంక్షేమం, అభివృద్దే ధ్యేయంగా నిరంతరం ప్రజల మధ్యలో ఉండి ప్రజల సమస్యలు తెలుసుకొని ప్రజల కోసం పాటుపడుతున్నానన్నారు. ఆ ప్రజలే మరొకసారి భారీ మెజారిటీ దిశగా గెలిపించేందుకు వారి దీవెనలు ఇస్తున్నారని ఈ ప్రజా ఆశీర్వాద దీవెన కార్యక్రమంలో తెలిపారు.ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ సుందర్‌రాజుయాదవ్, జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్ అజీజ్‌ఖాన్, జనార్ధన్‌గౌడ్, మైనారిటీ కమిషన్ మెంబర్ దర్శన్ సింగ్, కార్పొరేటర్ చీకటి శారద ఆనంద్, డివిజన్ ఇంచార్జ్ నజీర్, సీనియర్ నాయకులు పులి రజనీకాంత్, ఖలీల్‌తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్‌లో బీరుసీసాల గలగల - పట్టించుకోని పాలకులు



నవతెలంగాణ-ఆత్మకూర్

రైతులకు అందుబాటులో ఉండే ఏఎంసీ మార్కెట్ పాలకులు పట్టించుకోకపోవడంతో మందుబాబులు మద్యం సేవించి చిందులు వేస్తున్నారు. శుక్రవారం ఆత్మకూర్ మండలం గూడెప్పాడ్ గ్రామంలోని వ్యవసాయ మార్కెట్‌లో అధికారుల నిర్లక్ష్యం.. పాలకుల పట్టింపు లేని తనంతో మందుబాబులకు అడ్డాగామారింది. సాయంత్రం అయిందంటే చాలు యువకులు మద్యం తీసుకొని వచ్చి సేవించడంతోపాటు అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారిందంటూ గ్రామస్తులు అంటున్నారు. నిత్యం బీరుబాటిళ్లతో గలగల శబ్దాలతో పాటు ధూమపానం సేవించి సిగరెట్లను అటువైపు వేయడంతో అక్కడేనిల్వగా ఉన్న వరి ధాన్యానికి ప్రమాదం పొంచి ఉందని గ్రామస్తులు అంటున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు చొర వచూపి ఏఎంసి మార్కెట్లో రైతులకుసేవలు తప్ప మందుబాబుల అడ్డాగా లేకుండాచేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

అక్రమ గంజాయి స్వాధీనం



నవతెలంగాణ-కాజీపేట

ఎక్సైజ్ పోలీసుల తనిఖీలలో ఐదు కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్న సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. ఈ సందర్భంగా కాజీపేట ఎక్సైజ్ సీఐ చంద్రమోహన్ మాట్లాడుతూ వరంగల్ డిప్యూటీ కమిషనర్ అంజన్ రావు, ఎక్సైజ్ సూపర్డెంట్ చంద్రశేఖర రావు ఆదేశాల మేరకు శుక్రవారం కాజీపేట రైల్వే స్టేషన్ పరిధిలో కాజీపేట ఎక్సైజ్ పోలీసులు విశ్వసనీయ సమాచారం మేరకు తనిఖీలు నిర్వహిస్తుండగా 5 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ దృష్ట్యాఉంచుకొని కాజీపేట ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృత దాడులు నిర్వహించడం జరిగిందన్నారు. ఎన్నికల కోడ్‌లో ప్రతి ఒక్క అంశం మీద ఖచ్చితమైన నిఘ ఏర్పాటు చేశామని మత్తు పదార్థాలు, గంజాయి, అక్రమంగా మద్యం నిల్వ చేయడం, గుడుంబా అమ్మడం, రవాణా, డంపులు చేయడం పై పూర్తిగా దృష్టి సారించినట్లు చెప్పారు. ఈ తనిఖీలలో ఎక్సైజ్ ఎస్సై తిరుపతి, సిబ్బంది వీరవంల్లి, వెంకట్ నారాయణ, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు

● పార్టీలోకి ఆహ్వానించిన జెడ్పీ చైర్మన్ కోరం

నవతెలంగాణ-బయ్యారం



మండలంలోని కాచనపల్లి గ్రామ పంచాయతీకి చెందిన 200 కుటుంబాలు శుక్రవారం మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన ప్రసంగిస్తూ ఇంత పెద్ద ఎత్తున నేడు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న ప్రతీ ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతూ, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం అహర్నిశలు శ్రమించి ఇల్లందు గడ్డ పై ముచ్చటగా మూడోసారి కాంగ్రెస్ జెండా ఎగరేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మునలయ్య, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పోలేబోయిన వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ సనప సోమేష్, నాయకులు పెద్దినేని వెంకటేశ్వర్లు, రాసమల్ల నాగేశ్వరరావు, పూసం రమేష్, భూక్యా ప్రవీణ్, తిరుమల రెడ్డి, వీరారెడ్డి, బత్తిని రామ్మూర్తి, మాజీ సర్పంచ్ ఎర్రమ్మ, పస్తం రవి, కొటెం నారాయణ, దారావత్ శ్రీను, హరీష్, సోమ్లా నాయక్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనకు చరమగీతం పాడాలి



నవతెలంగాణ-కురవి

నియంతృత్వ పాలనతో ప్రజల ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ గారడి మాటలతో కుటుంబ పాలన కొనసాగిస్తున్న రాష్ట్ర పాలకులకు ఓటుతో బుద్ధి చెప్పాలని సీపీఐ డోర్నకల్ నియోజకవర్గ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు.మండల కేంద్రంలో శుక్రవారం భూపోరాట వాసులతో జరిగిన సమావేశం లో ఆయన పాల్గొని మాట్లాడుత గత తొమ్మిది సంవత్సరాలుగా సచివాలయానికి రాకుండా ఏకపక్ష విధానాలతో కుటుంబమే అధికార కేంద్రంగా ఫామ్ హౌస్ సీఎం పాలన సాగిస్తూ ప్రజాస్వామిక హక్కులను కాలరాస్తూ , ప్రతిపక్ష పార్టీలను నిర్వీర్యం చేస్తూన్నారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీకి చరమగీతం పాడే సమయం ఆసన్నమైనదని, శాశ్వతంగా ఫామ్ హౌస్ లో ఉండేటట్లు అన్ని వర్గాల ప్రజలు ఓటుతో తీర్పునివ్వడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న , జిల్లా కార్యవర్గ సభ్యులు పోగుల శ్రీనివాస్ గౌడ్, కన్నె వెంకన్న, గుట్టయ్య, దైద నితిన్, కురాల వీరన్న, నక్క ఉమా, హేమలత, అచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

రైతుబంధును నిలిపివేయాలని కాంగ్రెస్ పార్టీ అనడం సిగ్గుచేటు



నవతెలంగాణ-నరసింహుల పేట

నర్సింహులపేట మండల కేంద్రంలో రహదారిపై మండల రైతులు కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులకు ప్రతి ఏటా ఇచ్చే రైతుబంధు ఇవ్వద్దని పిసిసి మాజీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఎన్నికల కమిషనర్ కు ఫిర్యాదు చేయడం పట్ల కాంగ్రెస్ పార్టీకి రైతులపై ఎంత అశ్రద్ధ ఉందో తెలుస్తుందని డోర్నకల్ బీఆర్ఎస్ యువనేత డిఎస్ రవిచంద్ర అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులకురైతు బీమా.రైతు బంధు.24 గంటల కరెంటు లాంటి.ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశ పెట్టిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఇవన్నీ నిలిపివేస్తారని రైతులు ధర్నా చేశారని, మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారన్నారు, డోర్నకల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే రెడ్యా నాయక్ గెలువు ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు,ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మైదం దేవేందర్ వైస్ ఎంపిపి జాటోత్ దేవే ందర్ ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు రవి మండల పార్టీ ఉపాధ్యక్షులు రవికు మార్ కొమ్ములవంచ సర్పంచ్ దాస రోజు వెం కటేశ్వర్లు పీర్లాకి వెంకన్న డోనికెన రామన్న రాం బాబు పస్థ్య రాజ్ రవి,రైతులు తదితరులు పాల్గొన్నారు.

మానుకోటలో విద్యా వైద్య కేంద్రాలు.. మానుకోట పారిశ్రామిక అభివృద్ధికి కృషి: సీఎం కేసీఆర్

నవతెలంగాణ-మహబూబాబాద్





మానుకోట రూపురేఖలే మార్చి వేశాను. మానుకోటలో పారిశ్రామిక అభివృద్ధి గ్రానైట్ పరిశ్రమ ఉక్కు పరిశ్రమ ఏర్పాటు ఆవశ్యకత ఎంతో ఉందని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ లో తొర్రూరు రహదారిలో నిర్వహించిన బీఆర్ఎస్ ఆశీర్వాద సభ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అధ్యక్షతన నిర్వహించగా కేసీఆర్ మాట్లాడారు. గతంలో మానుకోటకు తెలంగాణ ఉద్యమంలో చాలా సార్లు వచ్చానని, ఎక్కడ చూసినా బీడు భూములు కరువు కాలువలో తుమ్మ చెట్లు మొలిచి కనిపించాయన్నారు. తెలంగాణ ఉద్యమంలో కాంగ్రెస్ మోసం చేసిందని, తెలంగాణ వచ్చినందునే మానుకోట జిల్లా ఏర్పాటు అయిందన్నారు. మానుకోట రూపురేఖలే మారిపో యాయన్నారు ఇంజనీరింగ్ కళాశాలలో మెడికల్ కళాశాలలో ఏర్పాటు చేసే అభివృద్ధి చేశానన్నారు. మానుకోట అన్ని రంగాల్లో వెనుకబడిన ప్రాంతం పట్టుబట్టి జిల్లాను అభివృద్ధి చేశాం శ్రీరాంసాగర్ నీళ్ళ తీసుకొచ్చామని, చెరువులు నింపాం ఆకేరు మున్నేరు వాగులకు అడ్డంగా చెక్ డాం నిర్మించి నీటి నిలువ చేశామన్నారు. నేను హెలికాప్టర్ నుండి చూస్తుంటే పచ్చని పొలాలు నీటితో జలాశయాలు జలాలు కళకళలాడుతున్నాయని గిరిజన తండాలో ధనలక్ష్మీ , ధాన్యలక్ష్మి తాండవిస్తుందన్నారు. మానుకోట నుండి శంకర్ నాయక్ ను రెండుసార్లు గెలిపించారని, మళ్లీ మూడోసారి గెలిపించండి ఫలితం మీరే చూస్తారన్నారు. మున్సిపల్ అభివృద్ధికి రూ.50 కోట్లు ఇచ్చాను ఆ పనులు జరుగుతున్నాయి. అభివృద్ధి కొనసాగుతుందన్నారు మానుకోటలో పారిశ్రామిక అభివద్ధి కావాలని ఉక్కు పరిశ్రమ కావాలని గ్రానైట్ పరిశ్రమ కావాలని బానోత్ శంకర్‌నాయక్ అడిగారని ఏర్పాటు ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. మానుకో ట లో 20వేల మంది పోడు రైతుల భూములకు పట్టాలు ఇచ్చామని, త్రి ఫేస్ విద్యుత్ ఇచ్చామని రైతుబంధు ఇచ్చామని రైతు బీమా ఇచ్చామన్నారు మానుకోటలో మెడికల్ కళాశాల ఇచ్చారని ఇంజనీరింగ్ కళాశాల ఇచ్చారని విద్యా కేంద్రంగా వైద్య కళాశాల కేంద్రంగా ఏర్పాటు చేశారన్నారు గిరిజనుల కోసం గురుకుల పాఠశాలలో తెచ్చామన్నారు. చివరిగా ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఎమ్మెల్యే భాను శంకర్ నాయక్ మాట్లాడుతూ మహబూబాద్ జిల్లా వ్యాప్తంగా గ్రానైట్ క్వారీలు విస్తరించి ఉన్నాయని పానుమానుకోటలో గ్రానైట్ కలిసిన ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు మాను కోటలో గ్రానైట్ కలిసిన ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు కెసిఆర్ కృషితో మానుకోట జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేసుకున్నామని, వైద్య కళాశాల ఇంజనీరింగ్ కళాశాల పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్‌దన్నారు కాంగ్రెస్ హయాంలో మానుకోట పూర్తిగా వెనుకబడిందని, తెలంగాణలో అభివృద్ధి కిరణాలు వెల్లివిరుస్తున్నాయన్నారు. అభివృద్ధి ప్రధాత కేసీఆర్ రుణం తీర్చుకుంటామన్నారు తనకు కేసీఆర్ రాజకీయంగా జన్మనిచ్చాడన్నారు. ఇను గుర్తి మండలం అయిందని 20 వేల పోడు భూములకు హక్కు పత్రాలు ఇచ్చామని తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసే అభివృద్ధి చేస్తున్నామన్నారు ఉచిత విద్యుత్తు సాగునీరు, తాగునీరు, రైతుబంధు ఇచ్చిన ఘనత బీఆర్ఎస్‌దేనన్నారు. ఈ ఆశీర్వాద సభలో మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు సత్యవతి రాథోడ్ ఎంపీ మాలోత్ కవిత ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ జడ్పీ చైర్మన్ ఆంగోతి బిందు మాజీ ఎంపీ సీతారాం నాయక్ ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి కడియం శ్రీహరి, తక్కెళ్ళపల్లి రవీందర్‌రావు, నూకల నరేష్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, యాలమురళీధర్ రెడ్డి, మారినేని వెంకన్న, మారినేని రఘు వద్దిరాజు కిషన్‌లు పాల్గొన్నారు.

ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోవద్దు: మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్



ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోవద్దని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు .మండలంలోని భోజ్యా తండాకు చెందిన కాంగ్రెస్ వార్డు సభ్యుడు మాలోతు రమేష్, యూత్ నాయకులు సందీప్, ప్రతాప్, భాస్కర్, అశోక్, రవి, సాయి, మురళి, నవీన్ లు బీఆర్ఎస్ లో చేరారు. హరిపిరాల గ్రామ శివారు కాశె గూడెంకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు షేక్ హుస్సేన్, షేక్ మదార్ , ఎండీ ఖాదర్, షేక్ ఇమామ్, షేక్ అక్బర్ , ఎండీ ముజీద్ తదితరులు బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈసందర్భంగా మంత్రి దయాకర్ రావు వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఎన్నికల ముందు అందరు మీ ఇండ్ల ముందుకు వస్తారని.. 60 ఏండ్లలో చేయని అభివద్ధి ఇప్పుడు చేసి చూపెడుతామని ఎన్నో మాయ మాటలు చెబుతారన్నారు. ప్రతిపక్షాల మాయ మాటలు నమ్మి గోసపడొద్దన్నారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివద్ధి చేస్తున్నట్లు తెలిపారు.రాష్ట్రం ఏర్పాటుకు ముందు, ఆ తర్వాత పరిస్థితుల్లో మార్పును గ్రహించుకోవాలన్నారు. బీఆర్ఎస్ పటిష్టతకు పాటుపడే వారికి పార్టీలో సముచిత స్థానం ఉంటుందన్నారు. గ్రామాల్లోని నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేసి రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ దశాబ్దాల పాలనలో అన్యాయానికి గురైన తెలంగాణ.. తొమ్మిదేండ్ల కేసీఆర్ పాలనలో దేశంలోనే నంబర్‌వన్‌గా నిలిచిందన్నారు. అభివద్ధి కొనసాగాలంటే అక్కడ కేసీఆర్ ఉండాలని.. ఇక్కడ (పాలకుర్తిలో) దయన్న ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, సర్పంచ్ మాలోతు కాలు నాయక్, నాయకులు కోటి రామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభను విజయవంతం చేయాలి

● జడ్పీ చైర్మన్ బిందు నాయక్

నవతెలంగాణ-బయ్యారం



ఇల్లందు నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియ నాయక్ ఆశీర్వాద సభకు నవంబరు 1 వ తేదీన ఇల్లందులో జరిగే సీఎం సభను విజయవంతం చేయాలని మహబూబాబాద్ జిల్లా జడ్పీ చైర్మన్ బిందునాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఇల్లందులో జరిగే ప్రజా ఆశీర్వాద సభలో హాజరుకానున్న ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు సభను విజయవంతం చేయాలని, మండలం తరపున పదివేల జనాభాని తరలించాలని 12 ఎంపీటీసీ పరిధిలో ఇన్చార్జిలని వేయడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు హరిసింగ్ నాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు, వైస్ ఎంపీపీ తతా గణేష్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ చైర్మన్ దిండిగల రాజేందర్, సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, అంగోతు శ్రీకాంత్ నాయక్, వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ , జిల్లా ఆత్మ కమిటీ మెంబర్ కొండ్రెడ్డి సోమిరెడ్డి, ఏనుగుల ఐలయ్య, బానోతు శ్రీను నాయక్, అధికార ప్రతినిధి సంకు సత్తిరెడ్డి, ఎంపీటీసీ తమ్మిశెట్టి కుమారి, యూత్ అధ్యక్షులు బానోతు లక్ష్మణ్ నాయక్, ప్రచార కార్యదర్శి రేపాకుల వెంకన్న, రామచంద్రపురం గ్రామ శాఖ అధ్యక్షులు తోట్టి కష్ణ, టిఆర్ఎస్ మండల నాయకులు తమ్మిశెట్టి వెంకటపతి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
శనివారం అక్టోబర్ 28, 2023

రైతులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలి

● ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అదనపు కలెక్టర్

నవతెలంగాణ-జనగామ



ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా చర్యలు తీసుకోవాలని ఇన్‌ఛార్జ్ అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సుహాసిని సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జనగామ మండలం షామీర్ పేట్ గ్రామంలో వానాకాలం 2023 -24, సంవత్స రానికి సంబంధించి ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంబంధిత శాఖల సిబ్బంది అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వరి ధాన్యాన్ని తేమశాతం 17% ఉండే విధంగా రైతులు చూసుకోవాలన్నారు. టోకెన్లు జారీ చేసి వాటి ప్రకారం రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేయాలని అన్నారు. ఎప్పటికప్పుడు కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం మిల్లులకు తరలించేందుకు నిర్వాహకులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో డిఆర్డిఓ మొగులప్ప, డిపిఎం రాజేంద్రప్రసాద్, తదితరులు ఉన్నారు.

రైతు బంధును అడ్డుకోవడం కాంగ్రెస్ పార్టీకి పరాకాష్ట



నవతెలంగాణ-లింగాలఘనపురం

రైతు బంధును అడ్డుకోవడం కాంగ్రెస్ పార్టీ కి పరాకాష్ట చేరిందని రైతులు బుద్ధి రోజులు వచ్చాయని జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలం వడ్డీచర్ల గ్రామం, పటేల్ గూడెం గ్రామం, చిటూర్ గ్రామాల్లో పర్యటించిన భారాస రాష్ట్ర యువ నాయకులు జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి గడప గడప ప్రచారంలో భాగంగా పార్టీ అభ్యర్థి కడియం శ్రీహరి ని బలపరచి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ రైతు బాంధవుడు కెసిఆర్ అయితే రైతు బంధు ఆపి రాక్షసులు గా కాంగ్రెస్ పార్టీ నాయకులు మిగిలిపోవడం ఖాయం రైతులకు ఉచిత కరెంట్, సబ్సిడీ ఎరువులు, రైతు బంధు, రైతు భీమా, ఐకెపీ వడ్లు కొనుగోలు కేంద్రాలు ఇలా... కెసిఆర్ నేతృత్వంలో దేశానికి అన్నపూర్ణ గా తెలంగాణ అవతరించింది. మళ్ళీ అధికారంలోకి వచ్చిన విడుదల వారీగా రైతు బంధు 16000 వరకు చేరుకుంటుంది. వ్యవసాయానికి పెద్ద పీట వేసిన ఘనత మన కెసిఆర్ నియోజక వర్గంలో ఒక మంచి నాయకుడు కడియం శ్రీహరి దొరికారు... అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని కొరుతా ఉన్నాము. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బొల్లంపల్లి నాగేందర్, సర్పంచ్ లు కడారి కష్ణ, దేవేంద్ర మోహన్, ఎంపీటీసీలు తీగల సిద్ధు గౌడ్, ఎర్ర సోమలక్ష్మి, బోయిని రాజు, దుసరి సోమ నర్సయ్య, రంగా రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఉప్పుల మధు, మాజీ సర్పంచ్ లు శ్రీ పొన్నాల శేకర్ రెడ్డి, కద్దురి సోమి రెడ్డి తదితరులు ఉన్నారు..

బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరికలు

నవతెలంగాణ-కొడకండ్ల



మండలంలోని గుమ్ముల బండ తండ గ్రామపంచాయతీలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన 50 కుటుంబాలు ఆ గ్రామ ఇన్‌ఛార్జ్‌నాగవరం సోమేశ్వర ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నుండి పాలకుర్తి నియోజకవర్గం అభ్యర్థి ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి పార్టీ కండువా కాప్పి పార్టీలోకి ఆహ్వా నించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గుమ్ములకొండ తండాలో ఉన్న సమస్యలన్నింటిని పరిష్కరిస్తానని గిరిజనులకు హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్ మండల స్థాయి నాయకులు నెమరు గమ్ముల వెంగళరావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు భిక్షపతి, కొడకండ్ల పట్టణ అధ్యక్షుడు రవీందర్, గుమ్ముల బండ తండ గ్రామ పార్టీ అధ్యక్షుడు హరిచంద్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన ప్రతి కార్యకర్తను కాపాడుకుంటా: మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-పాలకుర్తి

ఇతర పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్న కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శుక్రవారం జనగామ జిల్లా పాలకుర్తి మండలం, ముత్తారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు గ్యార పెద్ద యాకయ్య, గ్యార చిన్న యాకయ్య, గ్యార శోభన్ బాబు లు బిఆర్ఎస్ పార్టీలో చేరగా, వారికి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ బిజెపి పార్టీల నుండి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో టిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. పాలకుర్తి నియోజకవర్గం అన్ని రంగాలలో అభివద్ధి చేశానని రాబోయే రోజుల్లో ఈ నియోజకవర్గాన్ని అభివద్ధి చేసి రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలుపుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో చింతకింది ఉపేందర్ ఆ గ్రామ బి ఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఆశీర్వదించండి అందుబాటులో ఉంటా.. కాంగ్రెస్ తోనే రాష్ట్రాభివృద్ధి..



● ఎన్‌కౌంటర్ల సృష్టికర్త కడియం: కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిర

నవతెలంగాణ-రఘునాథపల్లి

నేను స్థానిక నాయకురాలిని, ఒకసారి అవకాశం ఇవ్వండి, అభివద్ధి చేసి చూపిస్తాను, ఎవరో వస్తారు- పోతారు అని చూడకుండా తనకు ఓటేసి గెలిపిస్తే నిరంతరం అందుబాటులో ఉంటానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సింగపురం ఇందిరా అన్నారు. శుక్రవారం రఘునాథపల్లి మండలం మండల గూడెం, మేకల గట్టు గ్రామాలలో విస్తతంగా ప్రచారం నిర్వహించారు. ప్రజలు కార్యకర్తలుబ్రహ్మరథం పట్టారు. ఆమె మాట్లాడుతూ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం అభివద్ధి మరింత చెందాలంటే స్థానికురాలైన తనకు ఒకసారి అవకాశం ఇస్తే దేశంలోనే స్టేషన్ ఘన్పూర్ కు పదవ స్థానంలో ఉండే విధంగా కష్టి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. కడియం శ్రీహరి ఎన్కౌంటర్ల సష్టికర్త అని, ఆయన మండలం పర్వతగిరి అని అన్నారు. దళితులు అందరూ ఏకమై ఈసారైనా స్థానికులైన తనకు అవకాశం కల్పించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. బడుగు బలహీన అట్టడుగు వర్గాల అభ్యున్నతి ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని, ఆరు గ్యారెంటీ పథకాలతో ముందుకు వెళ్తున్నామని ఆమె వివరించారు. త్వరలోనే రాష్ట్ర నేతలతో ప్రచార నిర్వహిస్తానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జెడ్పీటీసీ మాజీ సభ్యులు లింగాల జగదీష్ చంద్ర రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, లింగాజి, కోల రవి, గాదె రమేష్ పటేల్, మేకల వరలక్ష్మి నరేందర్, తోటకూర రమేష్, క్రాంతి కుమార్, బిక్షపతి నాయక్, మండలంలోని తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు : కలెక్టర్

నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్

వచ్చే నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో ఎన్నికల నోడల్ అధికారులు, రిస్క్ మేనేజ్‌మెంట్ టీం సభ్యులతో అసెంబ్లీ ఎన్నికలు 2023 నిర్వహణకు తీసుకోవల్సిన చర్యలపై అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్‌తో కలిసి సమీక్ష చేశారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్‌కు ఒక రోజు ముందు ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాల్లో సమాగ్రి సిద్ధంగా ఉంచాలని, సిబ్బందికి అవసరమైన అన్ని వసతులను కల్పించాలని రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలకు సిబ్బందిని తరలించేందుకు బస్సులను సిద్ధంగా ఉంచుకోవాలని, రూట్ల వారీగా ప్రణాళికను సిద్దం చేసుకోవాలని సూచించారు. ఎన్నికలు నిర్వహించేబోయే రోజు పోలింగ్ బూతుల్లో సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఎపిక్ కార్డుతో పాటు 12 రకాల గుర్తింపు పొందిన కార్డుల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రచారం చేయాలన్నారు. గుడ్డి వారికి, 80 ఏళ్ళు పై బడ్డ వారికి, పోస్టల్ బ్యాలెట్ వారికి ఓటు హక్కు వినియోగించుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని చెప్పారు. ప్రత్యేక కంట్రోల్ రూం ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు సమాచారం నివేదికలు సమర్పించాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి జాగ్రత్తగా, పకడ్బందీగా నిర్వహించాలని, ఎలాంటి జాప్యం లేకుండా వెంట వెంటనే నివేదికలను అందించి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో జిల్లా సహాయ ఎన్నికల అధికారి సుహాసిని, రిటర్నింగ్ అధికారులు మురళీకృష్ణ, రామ్మూర్తి, ఎన్నికల నోడల్ అధికారులు పాల్గొన్నారు.



ఎన్నికల నిర్వహణకు పగడ్బందీ చర్యలు

ఓట్ల కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-జనగామ

నవంబర్ లో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శివలింగయ్య తెలిపారు. గురువారం జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య జన గామ జిల్లా పెంబర్తి గ్రామంలోని (పాత విబిఐటి) ప్రస్తుత మహాత్మ జ్యోతీరావు పూలే కాలేజీలో



నిర్వహించబోయే అసెంబ్లీ ఎన్నికలు 2023, కౌంటింగ్ కేంద్రాన్ని డిసిపి సీతారాం, రిటర్నింగ్ అధికారులు (అదనపు కలెక్టర్) రోహిత్ సింగ్, మురళీకష్ణ, రామ్మూర్తి లతో కలిసి పరిశీలించారు. కౌంటింగ్ కావలసిన రూముల వివరాలు, భద్రతా చర్యలు పార్కింగ్, తదితర ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణతో పాటు కౌంటింగ్ సమయంలో ఎలాంటి అవంతరాలు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కలెక్టర్ వెంట కలెక్టరేట్ ఏవో రవీందర్, ఎన్నికల నోడల్ ఆఫీసర్స్ వినోద్ కుమార్, తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
శనివారం
అక్టోబర్, 28 2023

'బీఆర్ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం'



నవతెలంగాణ -మహాముత్తారం

జనం మెచ్చిన నాయకుడు, మారుమూల అటవీ గ్రామాల అభివృద్ధి ప్రదాత పుట్ట మధు, కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని, గ్రామాల అభివృద్ధే బీఆర్ఎస్‌తోనే సాధ్యం అని నాయకులు అన్నారు. శుక్రవారం మండలంలోని పెగడపల్లి గ్రామంలో బీఆర్ఎస్ మేనిఫెస్టో, పుట్ట మదన్న మేనిఫెస్టోను గడప గడపకి వెళ్లి వివరించారు. మధన్న మళ్లీ అసెంబ్లీకి పంపిస్తే నియోజకవర్గంతోపాటు మహాముత్తార మండలంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు అధిక సంఖ్యలో న్యాయం జరుగుతుందని అన్నారు. హైదరాబాదులో ఉచిత హాస్టల్ వసతి, మదన్న చేసిన అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జాటోత్ వసంత రూపానాయక్, మండల యూత్ అధ్యక్షులు జాటోత్ జైపాల్‌నాయక్, మండల అధికార ప్రతినిధి బోడ బాలాజీనాయక్, మాజీ సర్పంచ్ శ్రీరామ్‌నాయక్, జాటోత్ పర్తి నాయక్, జాటోత్ ధన్రాం నాయక్, ఉప సర్పంచ్ వావిళ్ళ లక్ష్మి, శ్రీనివాస్, వావిలా వెంకటి పుల్యాల పోచయ్య పాల్గొన్నారు.



ఓటు హక్కును వినియోగించుకోండి

ములుగు జిల్లా ఎస్పీ గౌస్ ఆలం

నవతెలంగాణ- ములుగు

నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎస్పి గౌస్ ఆలం అన్నారు. రాబోయే తెలంగాణ అసెంబ్లీ -2023 ఎన్నికల కోసం ప్రజలలో ఎన్నికలపట్ల విశ్వాసాన్ని పెంపొం దించే చర్యల్లో భాగంగా శుక్రవారం మావోయిస్టు ప్రభావిత ప్రాంతలైన బందాల, లింగాల, బోల్లేపల్లి, పోచాపూర్, కోడిశాల తదితర మారుమూల గ్రామాల్లోని పోలింగ్ స్టేషన్‌లను దట్టమైన అడవి మార్గం గుండా ప్రయాణించి ప్రతి పోలింగ్ స్టేషన్ ని సందర్శించారు. తగు భద్రత చర్యలపై స్థానిక ములుగు డీఎస్పీ, పస్రా సీఐ, తాడ్వాయి ఎస్ఐకు సూచనలు చేశారు. పోలింగ్ స్టేషన్స్‌లో ప్రహరీ, ర్యాంప్, బాత్రూమ్స్ వంటి సౌకర్యాలపై తక్షణమే నివేదిక అందించాలని, పోలిస్ శాఖ తరపున తీసుకోవాల్సిన ప్రతి అంశం పై జాగ్రత్తలు వహించాలని హెచ్చరించారు. ఓటర్లను ఎవరైనా బెదిరింపులకు గాని ఇతర ప్రలోభాలకు గాని గురి చేస్తే సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని అన్నారు. సి విజిల్ అప్లికేషన్ ద్వారా ఫిర్యాదు నమోదు చేసుకో వచ్చుని, నెట్వర్క్ టవర్స్ త్వరలో ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఎన్నికల విధులలో భాగంగా ఎస్పి సీఆర్‌పీఎఫ్ సిబ్బందితో పాటు పెట్రోలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ములుగు డీఎస్పి రవీందర్, సిఆర్పిఆఫ్ అసిస్టెంట్ కమాండంట్ రూడీ వారిఫీసే, పస్రా సీఐ శంకర్, తాడ్వాయి ఎస్ఐ ఓంకార్ యాదవ్, పస్రా ఎస్ఐ షైక్ మస్తాన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, సీఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

అవకాశమివ్వండి.. అందుబాటులో ఉండి అభివృద్ధి చేస్తా..

- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారమే పరమావధిగా భావించే తనకు అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క అవకాశం ఇచ్చి చూడండి, అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తానని భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గండ్ర సత్యనారాయణ రావు చేపట్టిన ప్రజా దీవెన యాత్ర 7వ రోజుకు చేరుకుంది. శుక్రవారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 24, 25, 4, 9, 10, 18 వార్డు కారల్ మార్క్స్ కాలనీ, కుందూరుపల్లి, బీసీ కాలనీ, మహబూబ్‌పల్లి, పుల్లూరి రామయ్యపల్లి, నరసింహారెడ్డిపల్లి, గండ్రపల్లి, పిల్లోనిపల్లి, గాంధీనగర్‌లో ప్రజా దీవెన యాత్ర కొనసాగింది. ఈ యాత్రలో



డీసీసీ ప్రెసిడెంట్ అయిత ప్రకాష్ రెడ్డితో కలిసి గండ్ర సత్యనారాయణరావు పాల్గొన్నారు. ఈ యాత్రలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని వారికి మంగళ హారతులు ఇచ్చి, పూలతో స్వాగతం పలికారు. యాత్రలో భాగంగా పలు కాలనీలల్లో ఇంటింటికి తిరుగుతూ 6 గ్యారంటీలతో కూడిన కరపత్రాన్ని ప్రజలకు అందజేశారు. అనంతరం పలు కాలనీలల్లో ఏర్పాటు చేసిన రోడ్ షోలో గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ.. గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి తక్కువ ఓట్లతో ఓడిపోయి, నిత్యం భూపాలపల్లి నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారమే పరమావధిగా భావించే నాకు ఒక అవకాశం ఇచ్చి గెలిపిస్తే, నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసి చూపిస్తాని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఇచ్చిన హామీలను అమలు చేస్తామని అన్నారు. ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గ ప్రజలకు పాలేరు కన్నా మిన్నగా పనిచేస్తానని అన్నారు. ఈ యాత్రలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, టీపీసీసీ సభ్యుడు చల్లూరి మధు, పట్టణ కౌన్సిలర్లు దాట్ల శ్రీనివాస్, ముంజాల రవి గౌడ్, సీనియర్ నాయకులు బుర్ర కొమురయ్య, బుర్ర చంద్రయ్య, కడారి మాలతి, 24, 25, 9, 10, 18 వార్డుల ఇంచార్జీలు ఉప్పగళ్ల కిషోర్ రెడ్డి, పొనకంటి శ్రీనివాస్, దానవేన రమేష్, అమ్మనవేణి మలహర్ రావు, మోతె సహదేవ్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు షాక్...

- రాజీనామా చేసిన సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కామిడీ రత్నాకర్ రెడ్డి

నవతెలంగాణ-చిట్యాల

ఎన్నికలు దగ్గర పడుతున్న వేల బీఆర్ఎస్‌కు సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కామెడీ రత్నాకర్‌రెడ్డి భారీ షాక్ ఇచ్చారు. మండలంలోని జడలు పేట గ్రామానికి చెందిన సర్పంచ్ రాజీనామా చేయడం పట్ల బీఆర్ఎస్ పార్టీకి షాక్ తగిలింది. ఈ క్రమంలోనే మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు, ముఖ్య కార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరాలని ఉత్సాహం చూపుతున్నట్లు తెలిసింది. పది రోజుల నుండి రాజీనామాల పరంపరతో అధికార పార్టీ చెందిన నాయకులు బుజ్జ గింపులు జరుగుతున్నప్పటికీ వారి శ్రమ వృథా అవుతూ రాజీనామాలు కొనసాగుతున్నాయి. ఈ విషయమై మండలవ్యాప్తంగా రాజకీయ చర్చణీయాంశమైంది. ఈ క్రమంలో బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌కు, కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్ వలసలు కొనసాగుతున్నాయి. ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ తమ స్థానాన్ని భర్తీ చేసుకోవాలనే నెపంతో అనుభవం ఉన్న నాయకులు సైతం పార్టీ మారడం. ఎలాంటి ప్రజాభిప్రాయం అవసరం లేకుండా సొంత అవసరాల కోసం పార్టీ మారడం నాయకులకు పరిపాటిగా మారింది. ఇదే క్రమంలో మండలంలోని జడలుపేట గ్రామ సర్పంచ్ కామెడీ రత్నాకర్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు కి



జిల్లా అధ్యక్షులకు శుక్రవారం రాజీనామా లేఖను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కామెడీ రత్నాకర్ రెడ్డి మాట్లాడుతూ 30 ఏళ్ల రాజకీయ జీవితంలో కొనసాగుతూ ఎన్నో గెలుపోటములు చూశానని తెలిపారు. బీఆర్ఎస్‌లో తీవ్ర ఇబ్బంది పడలేక తాను రాజీనామా చేసినట్లు పేర్కొన్నారు. మూడు రోజుల్లో తను ఏ పార్టీలో చేరేది తెలపనున్నట్లు చెప్పారు. ఇదే క్రమంలో మరికొంత మంది సర్పంచులు వలసల బాటలో ఉన్నట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇలా వలసలు కొనసాగితే బీఆర్ఎస్ పార్టీకి భారీ నష్టం జరగబోతున్నట్లు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.



కేటీకే-5 ఇంక్లైన్‌లో భద్రతా పక్షోత్సవాలు

నవతెలంగాణ -కోల్ బెల్ట్

భూపాలపల్లి ఏరియా కే టికె-5 ఇంక్లైన్లో శుక్రవారం 54వ వార్షిక భద్రతాపక్షోత్సవాలు -2022 నిర్వహించారు. ఏరియా జీఎం బళ్లారి శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా తనిఖీ బృందం కన్వీనర్ కేజీ తివారి(ఏజీఎం(ఎక్స్ప్లోజివ్స్) హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గనుల్లో ప్రమాదాల నివారణకు రక్షణ సూత్రాలు కవచంలా పని చేస్తాయన్నారు. ప్రమాదాలకు హెల్మెట్ ధరించకపోవడమే కారణమని, ప్రతి ఒక్కరు పని స్థలాల్లో హెల్మెట్ ధరించాలని ఆదేశించారు. అనంతరం తనిఖీ బృందం అండర్ గ్రౌండ్ లో రక్షణ ప్రమాణాలు ఎలా ఉన్నాయో తనిఖీ చేసి, సంబంధిత రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్జేడీ రిజియన్ జీఎం(సేఫ్టీ) ఎస్ సాంబయ్య, కేటికే- 1గ్రూప్ ఏజెంట్ జింగిలి రాజశేఖర్, గని మేనేజర్ జాకీర్ హుస్సేన్, సేఫ్టీ ఆఫీసర్ రావూరి చంద్రశేఖర్, వెల్ఫేర్ ఆఫీసర్ ఎలిగేటి సందీప్ కుమార్, పిట్ ఇంజినీర్ కల్తీ రమేష్, అధికారులు పాల్గొన్నారు.



యువజన కాంగ్రెస్ జిల్లా నాయకుడు బీఆర్ఎస్‌లో చేరిక

నవతెలంగాణ-టేకుమట్ల

మండలంలోని ఎంపెడు గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ జిల్లా నాయకుడు రెడ్డి రాజుల రాజు శుక్రవారం వరంగల్ జిల్లా జడ్పీ చైర్పర్సన్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా గండ్ర జ్యోతి రాజుకు బిఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ బిఆర్ఎస్ చేస్తున్న అభివద్ధిని చూసి ఆకర్షితునై పార్టీలోకి చేరడం జరిగిందని, భూపాలపల్లి లో గండ్ర వెంకట రమణారెడ్డి గెలుపు కొరకు అహర్నిశలు కషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సట్ల రవి, ఎంపీటీసీ సంగి రవి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బిఆర్ఎస్ పార్టీ మండల, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని కాళేశ్వరం ఎంపీటీసీ మమ తానాగరాజుతో పాటు ఇద్దరు వార్డ్ మెంబర్లు అనిత ప్రదీప్, వెంకటస్వామి, కాటారంమార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గట్టయ్య, మండల యూత్ నాయకులు సునీల్, రైతు మిత్ర రాజేందర్ బ్రాహ్మణపల్లి నుండి మరికొంతమంది అన్నారం గ్రామ పంచాయితీ బీఆర్ఎస్‌కు చెందిన 30 మందితోపాటు మరో 100మంది కాంగ్రెస్ పార్టీ లో శుక్రవారం చేరారు. అలాగే అన్నారం గ్రామ పంచాయతీ బీఆర్ఎస్ మైనారిటీ నాయకులు, గ్రామ యువకులు 30 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కండువా కప్పి పార్టీలోకి



ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజాబాబు, పార్టీ మండల అధ్యక్షులు ఎండి అక్బర్ ఖాన్, ఎంపీపీ రాణిబాయ్, అన్నారం ఎంపీటీసీ, జిల్లా ఉపాధ్యక్షులు మంచినీళ్ల దుర్గయ్య, ఎంపీటీసీ ఆకుతోట సుధాకర్ మం డల మహిళా అధ్యక్షురాలు బందెల సత్తెమ్మ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అశోక్ శ్రీనివా సరెడ్డి, కామెడీ శ్రీనివాస్ రెడ్డి, శేఖర్ రెడ్డి, యూత్ నాయకులు రవిచందర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ మండల ప్రచార కమిటీ చైర్మెన్‌గా రమేష్‌రెడ్డి

నవతెలంగాణ - కాటారం

కాటారం మండల కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మెన్‌గా కుంభం రమేష్ రెడ్డిఎన్నికైనారు. మంథని ఎమ్మెల్యే, ఏఐసీసీ కార్యదర్శి ఆదేశాల మేరకు కుమ్మం రమేష్ రెడ్డిని నియమించినట్లు మండల పార్టీ అధ్యక్షులు వేమనూరు ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ప్రచార కార్యదర్శి రమేష్ రెడ్డి తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కతజ్ఞతలు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో మంథని శాసన సభ నియోజవర్గం నుండి అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు పాటుపడతానని తెలిపారు.

సూరారంలో డ్రైడే ఫ్రైడే

నవతెలంగాణ మహదేవపూర్

మహాదేవపూర్ మండలం అంబట్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి హెల్త్ వెల్నెస్ సెంటర్(పల్లె దవాఖాన) సూరారం గ్రామంలో శుక్రవారం డ్రై డే కార్యక్రమం నిర్వ హించారు. ఇంటి పరసరాలతోపాటు వ్యక్తి గత పరిశుభ్రత పాటించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ మసుక్ అలీ, హెల్త్ సెంటర్ సత్యనారాయణ, సిబ్బంది కనకదుర్గ, శైలజ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
శనివారం అక్టోబర్ 28 2023

బీఆర్ఎస్‌కు నవాబుపేట సర్పంచ్ రాజీనామా...

నవతెలంగాణ-చిట్యాల



మండలంలోని నవాబుపేట గ్రామానికి చెందిన సర్పంచి కసిరెడ్డి సాయి సుధా రత్నాకర్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు లేఖ రాసి బీఆర్ఎస్ మండల అధ్యక్షులకు పంపుతున్నట్లు ఆయన ప్రకటనలో తెలిపారు. బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ లో చేరుతున్నట్లు తెలిపారు. గత కొంతకాలంగా పార్టీలో తనకు విలువ ఇవ్వడం లేదని తెలిపారు. గ్రామ అభివృద్ధిపై అనేక సందర్భాల్లో ఎమ్మెల్యేకు తెలిపినప్పటికీ పట్టించుకోలేదని తెలిపారు. ఎమ్మెల్యే కింది స్థాయి నాయకులు తమపై పెత్తనం చెలాయిస్తూ అణగదొక్కాలని చూస్తున్నారని తెలిపారు. వారి ఇబ్బందులు తట్టుకోలేక బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరబోతున్నట్లు తెలిపారు.

ఏర్పాట్లు పూర్తి చేయాలి

- జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ - ములుగు

ఎన్నికల సిబ్బంది పీఓ, ఏపీఓలకు నిర్వహించనున్న శిక్షణ తరగతులకు కావాల్సిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలలో ఎన్నికల సిబ్బంది పీఓ, ఏపీఓలకు నిర్వహించనున్న శిక్షణ తరగతుల గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇలా త్రిపాఠి మాట్లాడుతూ... రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసామని అన్నారు. ఈ నెల 28, 30 తేదీలలో శనివారం, సోమవారం రెండు రోజులు మాస్టర్ ట్రేనర్స్‌తో మొదటి రోజు 450 మందికి, రెండవ రోజు 350 మంది సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డిఎస్ వెంకన్న, కలెక్టరేట్ ఏఓ ప్రసాద్, ములుగు తహసీల్దార్ విజయ భాస్కర్, జిల్లా ఎన్నికల ట్రెయినింగ్ నోడల్ అధికారి సుదర్శన్‌రెడ్డి, ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగించుకోవాలి

ములుగు డీఎస్పీ రవీందర్

నవతెలంగాణ-గోవిందరావుపేట

శాంతియుత వాతావరణంలో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నిర్భ యంగా వినియోగించుకోవాలని ములుగు జిల్లా డీఎస్‌పీ రవీందర్ అన్నారు. శుక్రవారం మండలంలోని పస్రా గ్రామంలో సీఐ శంకర్ ఆధ్వ ర్యంలో కేంద్ర బలగాలు, సివిల్ పోలీసులతో ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా రవీందర్ హాజరై మాట్లాడారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళిని పాటించాలని అన్నారు. చట్టాన్ని చేతిలోకి తీసుకోకూడదని అన్నారు. ఎలాంటి ప్రలోభాలకు లోనుకావద్దని అన్నారు. పస్రా ఎస్ఐ షేక్ మస్తాన్ తాడ్వాయి ఎస్ ఐ ఓంకార్ మరియు సివిల్, సిఆర్పిఎఫ్ బలగాలు పాల్గొన్నారు.

కాటారంలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్

నవతెలంగాణ- కాటారం

నవంబర్ 30న జరిగే శాసనసభ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకూడదని కాటారం సిఐ రంజిత్ రావు, మహాదేవపూర్ సీఐ కిరణ్ కోరారు. కాటారం సబ్ డివిజన్లో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు ప్రజలంతా సహకరించాలని కోరారు. ముందస్తు చర్యలో భాగంగా శుక్రవారం పోలీస్ స్టేషన్ నుండి అంబేద్కర్ చౌరస్తా వద్ద మండల పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలతో పోలీసు కవాతు నిర్వహించారు. బాధ్యతగా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎవరైనా ఓటర్లను ప్రోలోబ పెడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఎస్సైలు అభినవ్, సురేష్, ప్రసాద్, నరేష్, సుధాకర్, రాజ్ కుమార్, లక్ష్మణరావు, థామస్ రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గొడవలు చేస్తే కఠిన చర్యలు : ఎస్సై

నవతెలంగాణ - కాటారం

ఎమ్మెల్యే ఎన్నికల జరగనున్న నేపథ్యంలో గత ఎన్నికలలో గొడవలకు బాదులైన వారిని శుక్రవారం ఎమ్మార్వో నాగరాజు ఎదుట ఎస్ఐ అభినవ్ బైండోవార్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ అభినవ్ మాట్లాడుతూ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించుకునేందుకు ప్రజలు పలు రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని కోరారు. బైండోవర్ చేయబడిన వ్యక్తులు మళ్లీ గొడవలకు వెళ్ళినట్లయితే పలు సెక్షన్‌లపై కేసు నమోదు చేస్తామని తెలిపారు. సుమారు రూ.2లక్షల జరిమానా విధిస్తామని అన్నారు.

మంత్రి కేటీఆర్ ఆదేశాలే శిరోధార్యం

- బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు సిరికొండ ప్రశాంత్

నవతెలంగాణ-భూపాలపల్లి



ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర ఐటీ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఆదేశాలే శిరోధార్యమని, పార్టీ కోసం కట్టుబడి ఉండి పనిచేస్తానని మాజీ స్పీకర్, ప్రస్తుత ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనచారి తనయుడు బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు సిరికొండ ప్రశాంత్ అన్నారు. శుక్ర వారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మంజూర్‌నగర్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మట్లాడారు. తను గత కొన్ని రోజుల క్రితం వ్యక్తిగతంగా ఉద్యమకారులకు ఎమ్మెల్యే ప్రాధాన్యత ఇవ్వక పోవడంతో సోషల్ మీడియాలో తాను భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా స్వతంత్రంగా పోటీ చేస్తానని తెలిపానన్నారు. జిల్లాలో నెలకొన్న రాజకీయ పరిస్థితుల దృష్ట్యా కొంతమంది మాట్లాడిన మాటలకు మనస్థాపంతో పోటీ చేస్తానని ప్రకటించినట్టు తెలిపారు. ఉద్యమంలో కీలకంగా వ్యవహ రించిన తనను కేటీఆర్ పిలిచి మాట్లాడం జరిగిందని, పార్టీకి నష్టం జరిగే విధంగా చేయరాదని తెలపడంతో భూపాలపల్లి నియోజకవర్గంలో ఇండిపెండెంట్ ఎమ్మెల్యే గా ఎన్నికల్లో పోటీచేయడం లేదని స్పష్టం చేశారు. భవిష్యత్లో తనకు అనేక అవకాశా లు కల్పిస్తామని కేటీఆర్ హామీ ఇచ్చాడని తెలిపారు. పార్టీ ఆదేశాలు తలోగ్గి నేను స్వచ్ఛందంగా బరిలో నుండి తప్పుకుంటున్నట్లు వెల్లడించారు. రాబోయే రోజుల్లో ఉద్యమకారులకు తగిన ప్రాధాన్యత లభించే విధంగా చూస్తామని అన్నారు. నియోజకవర్గంలోని నాయకులు పార్టీకి వ్యతిరేకమైన కార్యాక్రమాలు చేయరాదని తెలిపారు. అధిష్టానం ఆదేశిస్తే భూపాలపల్లి నియోజకవర్గం లేదా రాష్ట్రంలో ఎక్కడైన ఎన్నికల బాధ్యతలు ఇస్తే పనిచేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు పైడిపల్లి రమేష్, బండారి రవి, ఈర్ల సదానందం, చెరుకుపెలి శ్రీరామ్, కతి సంపత్, చింతల రమేష్, వెంకన్న, రత్నం రవి, మైసయ్య, కిరణ్, పూర్ణచందర్, అశోక్, కప్పల రాజేష్, తదితరులు ఉన్నారు.

30ఏండ్లు పైబడిన వారికి పరీక్షలు చేయాలి

- డీఎంహెచ్ఓ అల్లెం అప్పయ్య

నవతెలంగాణ- ములుగు



30 ఏండ్లు పైబడిన వారికి రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్‌కు సంబంధించిన పరీక్షలు చేయాలని డీఎంహెచ్ఓ అల్లెం అప్పయ్య తెలిపారు. శుక్రవారం ములుగు డీ ఎంహెచ్ఓ కార్యాలయంలో అసంక్రమిత వ్యాధులపై సమీక్ష, రీఓరియంటేషన్ కార్యక్రమంపై పల్లె దవాఖాన వైద్యాధికారులకు, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లకు, ఎన్సీడీ స్టాఫ్ నర్స్ సిబ్బందికి శిక్షణ నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ.. నవంబర్ 1 నుండి జిల్లాలో పరీక్షలు నిర్వహించి రోగనిర్ధారణలు జరిపి చికిత్స సదుపాయాలను కల్పించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని అన్నారు. డాక్టర్ సత్యేంద్రనాథ్ మాట్లాడుతూ సంబంధిత వివరాలు ఎన్సిడి ఆన్లైన్ పోర్టల్‌లో పొందుపరిచే పద్ధతిపై శిక్షణ ఇచ్చామన్నారు. రోగ నిర్ధారణ జరిగిన వారందరికీ మధుమేహము, రక్తపోటు, క్యాన్సర్ కు సంబంధించి వారికి చికిత్సలు వెంటనే చేయాలని ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు ఎప్పటికప్పుడు కొత్తగా గుర్తించిన వారందరికీ త్వరితగతిన మందులు పంపిణీ చేయాలని తెలిపారు. అనుమానిత క్యాన్సర్ రోగులను నిర్ధారణ కొరకు, చికిత్స కొరకు రిఫరల్ సెంటర్స్ కి ఆలస్యం చేయకుండా పంపించాలని అన్నారు. ఈ సమావేశంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పవన్ కుమార్, జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు, హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్స్ వైద్యాధికారులు, స్టాఫ్ నర్స్, వైద్య సిబ్బంది, డెమో తిరుపతయ్య, జిల్లా ఎన్సీడీ కోఆర్డినేటర్ వి వెంకటేశ్వర్లు, డీడీఎం ప్రవీణ్, ఎస్టిఎస్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా

సిద్దంశెట్టి శ్రీనివాస్

నవతెలంగాణ- మంగపేట

మండలంలోని కమలాపురం గ్రామానికి చెందిన సిద్దంశెట్టి శ్రీనివాస్ ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనట్లు ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీలో ఒక కార్యకర్తగా సీనియర్ నాయకునిగా తాను చేసిన సేవలను గుర్తించిన జిల్లా నాయకత్వం ఆదేశానుసారం ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ పటేల్ తనను జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన పార్టీ నాయకత్వానికి, కార్యకర్తలకు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

నియోజకవర్గ చేరికల కమిటీలతోపాటు పలు కమిటీల నియామకం

- కాంగ్రెస్ పార్టీ జాతీయ, నేత ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ- ములుగు



కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ చేరికల కమిటీ ని కాంగ్రెస్ పార్టీ జాతీయ, నేత ఎమ్మెల్యే సీతక్క శుక్రవారం నియమించారు. ఈ కమిటీలో కిసాన్ జిల్లా అధ్యక్షులుగొల్ల పెల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్,జెట్టి సోమయ్య,పన్నాల ఎల్లారెడ్డి,పులి సంపత్ గౌడ్,రేగ కల్యాణి, రుప్ సింగ్, జాడి రాంబాబు, గుడ్ల దేవేందర్, వెంగల బుచ్చి రెడ్డి, సోలం వెంకటేశ్వర్లు, జగ్గారావు, మిల్కురి ఐలయ్య, నునేటి శ్యామ్ లను నియమించారు.

నియోజక వర్గ మానిటరింగ్ కమిటీ

ఏటూర్‌నాగారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్స వడ్ల వెంకన్న, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, జగన్మోహన్‌రెడ్డి, పల్లె జయపాల్‌రెడ్డి, మూసినపెల్లి కుమార్ గౌడ్, వంగ రవియాదవ్, ఈసం రమ సురేష్, చింతల పున్నరావు, వీరనేనీ వెంకటేశ్వర్లు, పొలబోయిన సృజన, కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, పాక సాంబయ్యను నియమించారు. నియోజక వర్గ టూర్స్, ప్లానింగ్ కమిటీ ములుగు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బై రెడ్డి బాగ్ వాన్ రెడ్డి, గోల్కొండ రవి,కోండం రవీందర్ రెడ్డి,కణతల బుజ్జి, సుదిరెడ్డి జనార్ధన్ రెడ్డి, వావిలాల నర్సింగరావు,పూజారి సమ్మయ్య, సుంకర బోయిన మొగిలి,ఇప్ప నాగేశ్వర్ రావు, పోతరాజును నియమించారు. నియోజక వర్గ ఎలక్షన్ మెటీరి యల్ డిస్ట్ర్యూషన్ కమిటీ కంబాల రవి,వంగ రవి యాదవ్, మామిడి శెట్టి కోటి, నల్లేల భరత్ కుమార్, అయ్యోరి యనయ్య, తండాల కష్ణ,బెజ్జురి శ్రీనివాస్,ముడిగే పోచయ్య నర్సింహ స్వామి, బిట్ల శ్రీనివాస్, రియాజ్, లక్కీని ఎమ్మెల్యే సీతక్క నియమించారు.



డీఎంహెచ్ఓ తనిఖీ

నవతెలంగాణ-మహదేవపూర్

అంబట్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను శుక్రవారం జయశంకర్ భుపాల్‌పల్లి డీఎంహెచ్ఓ డాక్టర్ మధుసూధన్ ఆకస్మిక తనిఖీ చేశారు. హాస్పిటల్ రికార్డ్స్,సిబ్బంది హాజరు వివరాలు తెలుసుకున్నారు. అందరు సమయపాలన పాటించాలని, అన్ని కార్యక్రమాలను విజయవంతంగా చేపట్టాలని సూచించారు. ఆయన వెంట డిప్యూటీ డీఎంహెచ్ఓ కొమరయ్య, వైద్యులు ప్రమోద్ విజయకుమార్, రాజేష్ ఖన్నా, హెల్త్ అసిస్టెంట్ మసుకల్లి సత్యనారాయణ ఉన్నారు.

ఎన్నికల కోడ్ ఉల్లంఘన.. బిఆర్ఎస్ నాయకులపై కేసు ?

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఎన్నికల కోడ్ ఉల్లంఘించి కాంగ్రెస్ పార్టీ, టీపీసీసీ రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్దం చేసినందుకు 23మంది బీఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులపై కొయ్యూర్ పోలిస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లుగా తెలిసింది. గురువారం మండల కేంద్రమైన తాడిచెర్ల సెంటర్‌లో కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేయగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య ఆధ్వర్యంలో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లుగా సమాచారం. ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున ఎలాంటి ర్యాలీలు, సభలు కానీ నిర్వహించాలన్న ముందస్తుగా పోలీసుల పర్మిషన్ తీసుకోవాల్సి ఉండగా, ఎలాంటి పర్మిషన్ లేకుండా తాడిచెర్లలో దిష్టిబొమ్మను దగ్ధం చేసిన విషయంలో బీఆర్ఎస్ నాయకులపై కేసు నమోదు చేసినట్లుగా తెలుస్తోంది.

చంద్రగ్రహణం సందర్భంగా ఆలయాలు మూసివేత

నవతెలంగాణ-మహాదేవపూర్

చంద్ర గ్రహణాన్ని పురస్కరించుకొని ఈ నెల 28వ తేదీన కాలేశ్వరం ముక్తేశ్వర ఆలయంతో పాటు అనుబంధ ఆలయాలను మూసి వేయనున్నారు. పాక్షిక చంద్రగ్రహణం సందర్భంగా శనివారం నివేదనా పూజా కార్యక్రమాల అనంతరం మధ్యాహ్నం 2 గంటల నుంచి ఆలయాన్ని మూసివేయనున్నట్లు ఆలయ ప్రధానార్చకులు నగేష్ శర్మశుక్రవారం తెలిపారు. గ్రహణం అనంతరం 29న ఉదయం 4-30 గంటలకు తెరచి సంప్రోక్షణాది పూజా కార్యక్రమాల అనంతరం ఉదయం 8 గంటలకు భక్తులకు దర్శనా లకు అనుమతిస్తారు తెలిపారు. చంద్రగ్రహణం సందర్భంగా సాయంత్రం 6 గంటలకు గ్రహణ వేద ప్రారంభోత్సవం ఉన్నదని అన్నారు. త్రివేణి సంగమమైన కాళేశ్వరంలో పుణ్యస్నానాలు అనంతరం స్వామివారిని దర్శించుకుని పునీతులు అవ్వాలని తెలిపారు.

నరసింహస్వామి సేవలో అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్

నవతెలంగాణ-మంగపేట



శుక్రవారం మండలానికి వచ్చిన జిల్లా అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్ మల్లూరు హేమాచల లక్ష్మీ నరసింహస్వామి సేవలో తరించారు. స్థానిక తహశీల్దార్ భైరి వీరస్వామితో ఆలయానికి వచ్చిన వేణుగోపాల్ కు ఆలయ అర్చకులు రాజశేఖర శర్మ, రాఘవాచార్యులు సంప్రదాయ రీతిలో స్వాగతం పలికారు. అనంతరం వారి నామ గోత్రాలతో అర్చనలు చేసి తీర్థ ప్రసాదాలను, శేష వస్త్రాలను బహుకరించారు. ఆలయ విశిష్టతను, స్థలపురణాన్ని అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీధర్, ఆర్ఐ కుమారస్వామి, అర్చకులు ఈశ్వరచంద్ పాల్గొన్నారు.

అంకన్నగూడెం బస్సు సర్వీస్ లను పాత పద్ధతిలో నడిపించాలి

వేరే గ్రామాలకు ఈ సర్వీస్‌ను లింక్ పెట్టొద్దు
సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ధర్నా

నవతెలంగాణ- ములుగు



అంకన్నగూడెం బస్సు సర్వీస్ లను పాత పద్ధతి (పాత సమయం) లోనే వేరే గ్రామాలకు లింక్ పెట్టకుండా నడిపించాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రాయినిగూడెం బస్టాండ్ సెంటర్‌లో శుక్రవారం ధర్నా చేపట్టారు. ఏజెన్సీ ఏరియా నాయకులు గుండెబోయిన రవిగౌడ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. ఏజెన్సీ గ్రామాల పై ఆర్టీసీ అధికారులు ఇష్టం వచ్చినట్లు సమయాలు మార్చుతూ ప్రయాణికులు ప్రయివేట్ వాహనాలు ఎక్కే లాచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండు రోజుల క్రితం ములుగు మండలం ఇంచర్ల గ్రామపంచాయతీ పరిధిలో ని బరిగలోని పల్లి గ్రామం నుండి బండారు పల్లి మాడల్ స్కూల్ కు ఉదయం 8 గంటలకు ములుగు నుండి అంకన్నగూడెం వచ్చే సర్వీస్‌ను లింక్ పెట్టారన్నారు. దీంతో ఆ బస్సు కు రాయినిగూడెం ఆశ్రమ పాఠశాల, రాయినిగూడెం పిహెచ్‌సీ వైద్య సిబ్బంది, సర్వాపూర్ వాణి విద్యానికేతన్ పాఠశాల కు రాయినిగూడెం నుండి వచ్చే విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. 8 గ్రామపంచాయతీల పరిధి 20 గ్రామాల ప్రజలు ఈ బస్సు సౌకర్యం పొందుతూన్నారని అన్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు మానవతా దృక్పథంతో ఆలోచించి బరిగలోని పల్లి విద్యార్థుల కు వేరే బస్సు సమకూర్చి అంకన్నగూడెం బస్సు సర్వీస్ లను యధా విధిగా నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుట్ట మీది ముసలయ్య ఆలయ ప్రచార కార్యదర్శి గుండమీది వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు ఎర్రబెల్లి దేవేందర్ రావు,కల్తీ నవీన్ స్వామి, తవిటి సమ్మయ్య, వజ్జ పాపయ్య, తవిటి పాపయ్య, తిరుపతి తిరుపతయ్య, ఆగబోయిన పాపయ్య పత్రి సాంబయ్య,లక్ష్మి పూజారి సమ్మయ్య తదితరులు 30 మంది పాల్గొన్నారు.



రైతుబంధుకు
కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకం కాదు

మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య

నవతెలంగాణ-మల్హర్‌రావు

కాంగ్రెస్ పార్టీ రైతుబందు కు వ్యతిరేకం కాదని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య అన్నారు. ఎలక్షన్ కోడ్ అమల్లోకి వచ్చాక నియమ, నిబంధనలు ఉల్లగించి కాంగ్రెస్ దిష్టిబొమ్మను దహనం చేసిన 23మంది బీఆర్ఎస్ నాయకులపై శుక్రవారం కొయ్యుర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎన్నికలు వచ్చాయని బిఆర్ఎస్ నాయకులు రైతులపై మొసలి కన్నీరు కారుస్తున్నట్టుగా చెప్పారు. రైతుల వరిదాన్యం కల్లాల్లో నెలల తరబడి ఉన్నప్పుడు ఒక్క బిఆర్ఎస్ నాయకుడు మాట్లాలేదన్నారు. తరుగు,తాలు పేరిట రైతుల శ్రమను అడ్డగోలు దోచుకున్నది బీఆర్ఎస్ ప్రభుత్వం కాదని ప్రశ్నించారు.రైతులు సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. నిజంగా రైతుల మీదా ప్రేమ ఉంటే నవంబర్ 2లోపు రైతుల ఖాతాల్లో డబ్బులు వేసి బీఆర్ఎస్ చిత్తశుద్ధి నిరూపించుకోవలన్నారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ సంగ్గెం రమేష్,నాయకులు జంపయ్య, జంగిడి సమ్మయ్య, మహేష్ పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరిక

నవతెలంగాణ -మహాముత్తారం

మహా ముత్తారం మండలం ములుగుపల్లి, పోలారం, గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది. వారికి కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రధాన పార్టీ అభ్యర్థులకు
చుక్కలు చూపిస్తున్న ఓటర్లు

మేము పార్టీలో చేరుతామంటూ రాయబారాలు
ఉరుకులు పరుగులగా సాగుతున్న అభ్యర్థుల ప్రచారం

నవతెలంగాణ- ములుగు

అక్క...అన్నా... మేము మీ పార్టీలో చేరుతామంటూ ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు ఓటర్లు ఫోన్లు చేస్తున్నారు. ఎవరు ఏ పార్టీలో ఉన్నారో ఎవరు ఏ పార్టీలో చేరుతారో తెలియని సందిగ్ధం నేడు అన్ని పార్టీలలో నెలకొంది. కొంతమంది బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి, మరి కొంతమంది కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ లోకి మారుతూ పార్టీలో చేరామంటూ ఆ పార్టీలకు కండు వాలను కప్పుకుంటున్నారు. అయితే ప్రధాన పార్టీ అభ్యర్థులు ఒక షెడ్యూల్ ప్రకారం తమ ప్రచారాన్ని కొనసాగించాలని ప్రణాళికలు రూపొందించుకోగా వారి షెడ్యూల్ అంతా కొత్త చేరికలతో గజిబిజిగా మారుతుంది. వెళ్లకపోతే ఓటు బ్యాంకు ఎక్కడ కోల్పోతామని భయంతో అభ్యర్థులు బెంబేలెత్తి పరుగులు తీయాల్సిన దుస్థితి ఈ అసెంబ్లీ ఎన్నికల్లో కనిపిస్తుంది. ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ప్రధాన పార్టీ అభ్యర్థులు శ్రమించాల్సి వస్తుంది. దీనికి తోడు అన్ని పార్టీల ముఖ్య నాయకులు పార్టీ కార్యాలయాల వద్ద పడికాపులు కాస్తూ తమ అనుచరులను మెయింటైన్ చేయడం ఇప్పటినుండే ఇబ్బందిగా మారుతుందని ఆర్థిక వనరులు సమకూర్చాలంటూ ఒత్తిడి తీసుకొస్తున్నట్లు సమాచారం. అటు ఓటర్లు, ఇటు ముఖ్య నాయకులు ఎన్నికల హడావుడిలో ప్రధాన పార్టీల అభ్యర్థులు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నప్పటికీ అభ్యర్థులు మాత్రం తీవ్రంగా శ్రమించాల్సి వస్తుంది. ఏది ఏమైనా ఈ ఎన్నికల్లో మాత్రం ఓటర్లు అభ్యర్థులకు చుక్కలు చూపిస్తు న్నారు. అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఏదిఏమైనా ఎన్నికల సమయానికి ఎవరికి ఓటు వేస్తారు అనేది మాత్రం అంత చిక్కని ప్రశ్నగానే మిగులుతుంది.

అధైర్య పడవద్దు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు



అధైర్య పడవద్దు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫేస్టో ఛైర్మన్, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబు అన్నారు.మండలంలోని కొయ్యుర్ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన ఎడ్ల అంకమ్మ కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామార్శించి, అధైర్య పడవద్దు కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు ఐత రాజిరెడ్డి, కొయ్యుర్ ఉప సర్పంచ్ కొండురి మమత,మాజి జెడ్పిటిసి కొండ రాజమ్మ, సింగిల్ విండో డైరెక్టర్ బొమ్మ రమేష్ రెడ్డి, నాయకులు బొమ్మ మల్లారెడ్డి, శ్రీనివాస్, ఎడ్ల శ్రీనివాస్, ఎడ్ల మధుసూధన్ పాల్గొన్నారు.

రాజ్యాధికారం కోసం ఉద్యమించాలి : సట్ల అశోక్

నవతెలంగాణ - కాటారం



రాజాధికారం కోసం ఆదివాసీ నాయక్ పోడ్ ఐక్యంగా ఉద్యమించాలని ఆదివాసి నాయక్ పోడ్ రాష్ట్ర అధ్యక్షులు సట్ల అశోక్ పిలుపునిచ్చారు.. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి కాటార మండల కేంద్రంలో ఆదివాసి నాయక పోడు గర్జనను జిల్లా అధ్యక్షులు గొట్టం భూమయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అశోక్, దయానంద స్వామి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్నప్పటి నుండి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసిన తర్వాత కూడా ఆదివాసి నాయక్ పోడ్ లకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వాలు ఎన్ని మారిన నాయక్ పోడ్ బ్రతుకులు మారడం లేదన్నారు. కొమరం భీమ్ లాంటి పోరాటయోధుల స్ఫూర్తితో ఆదివాసీ నాయక్ పోడ్ అందరం కలిసి ఐక్యంగా ముందుకెళ్లితే మన హక్కులను మనం సాధించుకోవచ్చు అని అన్నారు. కాటారం సబ్ డివిజన్ కేంద్రంలో ఐటిడిఏ ఏర్పాటు చేయాలని అన్నారు. 2005 -06 లో భూ అటవీ హక్కు చట్టం కింద పాత పద్ధతిని అనుసరించి పోడు పట్టాలు ఇవ్వాలని పేర్కొన్నారు. లక్ష్మీ దేవర్లకు ప్రభుత్వమే దేవాలయం కట్టించి, లక్ష్మీ దేవర పూజారులకు, శివసత్తులు పెన్షన్, డబుల్ బెడ్ రూమ్ అందించాలని తెలిపారు. ఆదివాసీ నాయక్ పోడ్ యువకులకు డీఆర్‌డీఏ ద్వారా డ్రైవర్ శిక్షణ ఇప్పించి ప్రభుత్వ రంగ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. గిరిజన బంధు అమలు చేయాలని, మూడెకరాల భూమి ఇవ్వాలని పేర్కొన్నారు. నాయకపోడు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర నాయక్ పోడ్ జన గణంకాలను చేపట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భూపాల్ పల్లి జిల్లా అధ్యక్షులు గొట్టం భూమయ్య, గంజి రాజన్న, పొలం రాజేందర్, బచ్చాల ఎర్రయ్య, పొలం మల్లేష్, రామినేని సురేందర్, సుంకరి మల్లేష్, బిసుల లక్ష్మయ్య, గుంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలతో 'చంద్రన్న' కార్నర్ చర్చలు

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండలంలో పలు గ్రామాల్లోని ప్రజలతో మంథని ఎమ్మెల్యే అభ్యర్థి బంధారపు మల్లయ్య అలియాస్ చంద్రన్న కార్నర్ సమావేశాలు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొయ్యుర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన మాట్లాడారు. తాను మంథని నియోజకవర్గంలో కొన్ని సంవత్సరాలుగా జరుగుతున్న పరిణామలపై కలత చెంది, మీ అందరి ఆశీర్వాదంతో రాజకీయాల్లోకి రావడానికి నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఓటర్లకు మద్యం, డబ్బు, మాంసం, విందులతో గాలం వేయడానికి నాయకులు సిద్దంగా ఉన్నారని అన్నారు. నాయకుల అభివద్ధి మాత్రమే జరిగింది తప్ప, ప్రజలు మాత్రం అభివద్ధికి ఆమడ దూరంలో ఉన్నారన్నారు. ఎన్నికలప్పుడు మాత్రమే ప్రజలు గుర్తుకు వచ్చే నాయకుడు ఒకరైతే, మంథని నియోజకవర్గాన్ని తాకట్టు పెట్టి వేల కోట్లు దోచుకున్న నాయకుడు ఇంకొకరన్నారు. చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్, వళ్లేంకుంట ఎత్తిపోతల పథకాలను సంవత్సరాలనుండి ఆలస్యం చేస్తున్నారు తప్ప పూర్తి చేసింది లేదన్నారు.ఓసిపిలో స్థానిక యువతకు ఉపాధి కల్పించాలన్నారు. డేంజర్ జోన్లో ఉన్న ఇండ్లను, భూములను తీసుకోకుండా, వాటికీ నష్ట పరిహారం, ఆర్అండ్ఆర్ ప్యాకేజీ చెల్లించకుండ, నాయకులు మాత్రం తమ జేబులు నింపుకుంటున్నారన్నారు. మంథని నియోజకవర్గాన్ని మాత్రం ఒక వైపు వరద ముంపు ప్రాంతంగా, మరోవైపు నీళ్లు లేక కరువు ప్రాంతంగా చేసారని తెలిపారు. నిత్యం వందల లారీల్లో వేల కోట్ల ఇసుకను తరలిస్తూ, రోడ్లను ధ్వంసం చేస్తూ, ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుకుంటున్నారన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పంట పండిస్తే వాటిని అమ్మే దగ్గర నుండి పైసలు అకౌంట్ లో పడే వరకు నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నారని అన్నారు. జనం కోసం నాడు జంగల్ లో పోరాడిన, నేడు జనం మధ్యలో మీ కోసం పోరాడడానికి మీ ముందుకు వస్తున్న, ఆశీర్వదించి అక్కున చేర్చుకొవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత లిబరేషన్ ఫ్రంట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మర్వాడి సుదర్శన్, ఎరుకల సంఘము రాష్ట్ర అధ్యక్షులు రెవేల్లి శంకర్, రామగుండం నియోజకవర్గం ఎన్‌సీపి ఇన్‌చార్జి బుర్ర శివ,బొమ్మ బాపు రెడ్డి,యదండ్ల గట్టయ్య, అడుప శంకరయ్య, సయెందర్,బండం సత్తయ్య, ఐత సమ్మి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

గుండెపోటుతో తుడుందెబ్బ నాయకులు వీరేశం మృతి

హక్కుల యోధునికి
తుడుందెబ్బ రాష్ట్ర కమిటీ అశ్రు నివాళి

నవతెలంగాణ -తాడ్వాయి



ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందేబ్బ రాష్ట్ర కార్యదర్శి కోర్నె బెల్లి వీరశం గురువారం అర్ధరాత్రి గుండె పోటు తో మృతి చెందారు. ఈ సందర్భంగా ఆదివాసి జాతి కి, తుడుందెబ్బ కి తీరని లోటు రాష్ట్ర కమిటీ ప్రగాఢ సంతాపం తెలుపుతు అశ్రు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా తుడుందెబ్బ నాయకులు మాట్లాడుతూ 1996 లో పూర్వ వరంగల్ జిల్లా తాడ్వాయి మండలం కామరం గ్రామం లో పుట్టిన వీరేశం తుడుందెబ్బ ఆవిర్భావం నుండి గ్రామ కమిటీ మండల కమిటీ ఎన్నిక అయి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షునిగా 6 సంవత్సరాలు చేసిన సేవ మరువలేనిది అన్నారు. 27 సంవత్సరాల సుదీర్ఘ ఉద్యమం లో వీరశం ఎదుర్కొన్న ఒడి దుడుకులు ఎన్నో ఉన్నాయి, ఆకలి బాధలు, కేసులు వ్యక్తి గత జీవితం లో ఉద్యమం కోసం తన కుటుంబం కి దూరంగా గడిపిన రోజులు అనేకం, ఉద్యమం అనచడానికి ఉద్యోగాలు ఐటీడీఏ నుండి ఎర చూపిన, తుడుందెబ్బ ఉద్యమం కోసం జాతి ప్రయోజనాల కోసం త్యాగం చేసిన ఘనత పట్ల ఉద్యమ కారుకలు ఉండే కమిట్మెంట్ మనకు కనిపిస్తుంది. ఇలాంటి వ్యక్తి గత జీవితాలు కోల్పోయి జాతి కోసం త్యాగం చేసిన వారు అనేక మంది ఉద్యమ కారులు ఉన్నారు, అందుకే వివిధ జిల్లాల నుండి తుడుందేబ్బ రాష్ట్ర నాయ కత్వం జిల్లా నాయకత్వాలు అంతిమ యాత్రకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఇర్ప సునీల్ దోర రాష్ట్ర అధ్యక్షులు బుర్స పోచయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డా" మైపతి.అరుణ్ కుమార్ ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల రవి, రాష్ట్ర ప్రధాన కార్య దర్శి, కోర్నె బెల్లి.గణేష్ వివిధ ప్రజా సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మండలస్థాయి విస్తృత సమావేశం

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్లలో నేడు శనివారం మధ్యాహ్నం 1:గంటకు మండల బీఆర్ఎస్ విస్తతస్థాయి సమావేశం నిర్వహిస్తున్నారు. ముఖ్య అతిథిగా బీఆర్ఎస: మంథని నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి, పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్, భూపాల్ పల్లి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిని రాకేష్ ముఖ్యదితులుగా హాజరవుతున్నారు. కాగా మండల యూత్ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుంభం రాఘవ రెడ్డి, యూత్ అధ్యక్షుడు జహరి హరీష్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు.

సంక్షిప్త వార్తలు.....



కొమురం భీమ్ ఆశయాలను కొనసాగించాలి : ఏవైఎస్

నవతెలంగాణ-చిట్యాల

ఆదివాసీల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు కొమురం భీమ్ ఆశయాలను యువత ముందుకు తీసుకెళ్లాలని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రచార కార్యాదర్శి పుల్ల మల్లయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల కమిటీ అధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో కొమురం భీమ్ ఫోటోకు పూలమాలవేసి ఘనంగా వర్ధంతి వేడుకలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ ఆదివాసీలైన గిరిజనులను చైతన్య వంతులను చేస్తూ, వారి హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేశాడని తెలిపారు.దళితులు, ఆదివాసీల సంక్షేమం కోసం నిరంతరం కషి చేశారన్నారు.అమరుడైన కొమురం భీమ్ ఆశయాలను నేటి యువత ముందుకు తీసుకెళ్లాలని యువతను కోరారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కార్యదర్శి గుర్రపు రాజేందర్, మండల అధ్యక్షులు అల్లకొండ కుమార్ మండల నాయకులు గుర్రపు రాజ మొగిళి గురుకుంట్ల కిరణ్ గడ్డం సదానందం నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మోడీ పాలనలోనే దేశం అభివృద్ధి...

బిజెపి ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్

నవతెలంగాణ-రేగొండ

మోడీ పాలన లోనే దేశం అభివృద్ధి చెందిందని ఆంధ్ర ప్రదేశ్ మాజీ ఎమ్మెల్సీ, బిజెపి ఆంధ్ర ప్రదేశ్ ఉపాధ్యక్షులు పీవీఎన్ మాధవ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బూత్ స్థాయి కార్యకర్తల సమావేశాన్ని బిజెపి మండల అధ్యక్షులు దాసరి తిరుపతిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చందుపట్ల కీర్తి రెడ్డితో కలిసి ఆయన హాజరై మాట్లాడారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రతి ఇంటికి తీసుకువెళ్లాలని అన్నారు. తెలంగాణలో ప్రజలకు అందే ప్రతి సంక్షేమ పథకానికి కేంద్ర ప్రభుత్వం నిధులు వస్తున్నాయని అన్నారు. భూపాలపల్లి ని అతి వెనకబడ్డ జిల్లాగా కేంద్ర ప్రభుత్వం గుర్తించిందని త్వరలో నిధులను కేటాయించి అభివద్ధి చేస్తామని అన్నారు. కాంగ్రెస్ 60 ఏళ్లు పాలించి ఏం సాధించలేదని ఆరోపించారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ దోచుకోవడం దాచుకోవడం తప్ప అభివద్ధి చేసింది ఏమీ లేదని అన్నారు. తెలంగాణలో కెసిఆర్ ప్రభుత్వం ప్రతి మనిషి పైన 1లక్ష 50 వేళ రూపాయల అప్పు చేశారని అన్నారు. ప్రాజెక్టులు కట్టామని చెబుతున్న రెండు పంటలకు సరిపడా నీళ్లు రాక రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో 35 వేల కోట్ల నష్టం వాటిలిందని ఆరోపించారు. కల్లబొళ్ళు మాటలతో మళ్ళీ అధికారాన్ని దక్కించుకోవాలని కెసిఆర్ ప్రయత్నిస్తున్నాడని అన్నారు. తెలంగాణలో బిజెపి ప్రభుత్వం వస్తే విద్య వైద్యం ఉచితంగా అందిస్తామని అన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పెన్షన్, సొంత స్థలమున్న ప్రతి ఒక్క నిరుపేదలకు ఐదు లక్షల రూపాయలతో ఇల్లు నిర్మాణం చేసి ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చందుపట్ల సత్యపాల్, వెన్నంపల్లి పాపయ్య, చదువు రామచంద్రారెడ్డి, చాడ రఘునాథరెడ్డి, జిల్లా నాయకులు మోర రవీందర్ రెడ్డి, ఏడునుతుల నిషేధర్ రెడ్డి, లింగంపల్లి ప్రసాదరావు, ముడుపు అశోక్ రెడ్డి, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ , బీఆర్ఎస్‌తో ఒరిగేది ఏమీ లేదు

బిజెపి జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి

నవతెలంగాణ- ములుగు

నియోజకవర్గంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీతో నియోజకవర్గ ప్రజలకు ఒరిగేది ఏమీ లేదని బీజేపీ జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి అన్నారు. పార్టీ ములుగు జిల్లా పార్టీ కార్యాలయంలో ములుగు మండల అధ్యక్షులు ఇమ్మడి రాకేష్ యాదవ్ అధ్యక్షతన శుక్రవారం ఏర్పాటు సమావేశంలో చింతలపూడి భాస్కర్ రెడ్డి మాట్లాడారు. రానున్న రెండు రోజులలో బిజెపి ములుగు నియోజకవర్గ పోటీ చేసే అభ్యర్థులను బీజేపీ ప్రకటిస్తుందని అన్నారు. రాష్ట్రంలో రాబోయేది భారతీయ జనతా పార్టీ అన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే సీతక్క ములుగు నియోజక వర్గానికి తట్టెడు మట్టి పోయలేని పరిస్థితి ఉన్నదని అన్నారు . కర్ణాటకలో ఉచిత హామీలు ప్రకటించి నెరవేర్చడం లేదన్నారు. కాంగ్రెస్ గ్యారంటీ హామీల మీద ములుగు నియోజకవర్గ ప్రజలకు ఆశ లేదని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నిరంకుశ పాలన సాగిస్తోందని అన్నారు. ట్రైబల్ యూనివర్సిటీ కోసం 900 కోట్ల రూపాయలతో పార్లమెంటులో ఆమోదం పొంది ములుగు నియోజకవర్గానికి కేటాయించిన ఘనత బిజెపిదని అన్నారు. ములుగు అసెంబ్లీ కన్వీనర్ సిరికొండ బలరాం, జిల్లా కార్యదర్శి శిలమంతుల రవీంద్ర చారి, జిల్లా ప్రచార కార్యదర్శి దొంతి రెడ్డి రవి రెడ్డి, జిల్లా అధ్యక్షులు కొత్త సురేందర్, జిల్లా నాయకులు గట్ల శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షులు జక్కుల కుమార్, బంటి తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో సర్పంచ్ భర్త మృతి

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని ఇప్పలపల్లి గ్రామ సర్పంచ్ అక్కల రాజేశ్వరి భర్త అక్కల కత్తెరసాల (45) అనారోగ్యంతో హైదరాబాద్ ప్రయివేటు ఆసు పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మరణించినట్టు గ్రామస్తులు, మతుని కుటుంబ సభ్యులు తెలిపారు. కత్తెరసాల అకాల మరణంపై పలువురు ప్రజాప్రతినిధులు,వివిద రాజకీయ పార్టీల నాయకులు,ప్రజా సంఘాల నాయకులు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.

కాంగ్రెస్ పార్టీలోకి 50మంది

నవతెలంగాణ-మహదేవపూర్

పలిమెల మండలంలోని పంకెన గ్రామంలో బీఆర్ఎస్‌కు చెందిన 50 మంది కాంగ్రెస్ పార్టీ లో చేరాలు. వారికి మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించిచారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు దందర రాజేందర్, పంకిన సర్పంచ్ బొచ్చు శ్రీనివాస్, మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన ఎన్నికల అధికారి

నవతెలంగాణ-కొడకండ్ల



మండలంలోని మొండ్రాయి రామవరం గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను పోలింగ్ అధికారి జిల్లా కలెక్టర్ శివలింగయ్య ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం పాఠశాలల్లో ఉన్న మౌతిక మౌలిక వసతులైన బాత్రూం లాటరీ లైటింగ్ పరిసరాలను పరిశీలించి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మొండ్రాయి ఎక్స్ రోడ్ వద్ద ఏర్పాటుచేసిన పోలీస్ చెక్ పోస్ట్ ను సీసీ కెమెరాలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి రోహిత్ సింగ్ స్థానిక తహసిల్దార్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీలో చేరికలు

నవతెలంగాణ-జఫర్ గడ్



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రాష్ట్ర ప్రజలకు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల మ్యానిఫెస్టోకి ఆకర్షితులై స్టేషన్ ఘనపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ అన్నం బ్రహ్మారెడ్డి సారద్యం లో మన ప్రియతమ నాయకులు తెలంగాణ రాష్ట్ర మాజీ డిప్యూటీ సీఎం స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి సమక్షంలో బిజెపి నుండి బిఆర్ఎస్ పార్టీలోకి లోకి చేరిన ఓ బి సి మోర్చా మండల అధ్యక్షులు పందిబోయిన యాదగిరి, వార్డ్ మెంబర్ పాక రాములు,బీజేపీ సీనియర్ నాయకులు అన్నెపు రామస్వామి, బిజెపిబిజెపి గ్రామ శాఖ ఉపాధ్యక్షులు గుండెబోయిన సురేష్ బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ చేరికలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ పార్టీ అభివద్ధి కోసం అభ్యర్థి గెలుపు కోసం ఎల్లవేళలా కృషి చేస్తామన్నారు.

చౌకబార్ విమర్శలు చేస్తే ఊరుకోం: , క్లస్టర్ ఇంచార్జ్ ఇల్లందుల శ్రీనివాస్



నవతెలంగాణ-జఫర్ గడ్

బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి పై చౌకబార్ విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని మాజీ క్లస్టర్ ఇంచార్జ్ ఇల్లందుల శ్రీనివాస్ హెచ్చరించారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో క్లస్టర్ ఇంచార్జ్ ఇల్లెందుల శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర శవ రాజకీయాలు మానుకోవాలని ఇతవు పలికారు. నీతి నిజాయితీకి మారుపేరు కడియం శ్రీహరి అని తెలియజేశారు. అభివద్ధి దాత కడియం శ్రీహరిని పై విమర్శలు చేయడం మానుకోవాలని తెలియజేశారు. కడియం శ్రీహరికి వస్తున్న ప్రజా ఆదరణ చూసి ఓరో లేక విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. కడియం శ్రీహరి గారి గెలుపు ఎప్పుడూ ఖాయమైంది మెజార్టీ కోసమే ఎదురు చూస్తున్నామన్నారు. కడియం శ్రీహరి పై ఎలాంటి అనుచిత వ్యాఖ్యలు చేసిన ఊరుకునేలేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ బ్రహ్మారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కర్ణాకర్ రావు, గ్రామ శాఖ అధ్యక్షులు సింగారం శ్రీధర్, కుల్ల రాజు, టిఆర్ఎస్ నాయకులు జ్యోతి యాకయ్య, ఇల్లందుల మొగిలి, కుక్కల సారంగం, హిమ్మత్ నగర్ సర్పంచ్ తాటికాయల అశోక్, పెండ్లి స్వామి, దస్తగిరి, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

కడియంను విమర్శించే స్థాయి లేదు



నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

కడియం శ్రీహరిని విమర్శించే స్థాయి, అర్హత ఎవ్వరికీ లేదని కడియం యువసేన చిల్పూర్ మండల నాయకులు భూక్య సంజీవ నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని గార్ల గడ్డ తండాలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ప్రజల పక్షాన నిలిచి ఇచ్చిన మాట నెరవేర్చే నాయకుడు కడియం అని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీలేని హామీలతో ప్రజల మధ్యకొచ్చిన నమ్మే పరిస్థితి లేకనే తమ నాయకుడుపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. తప్పకుండా జరగబోయే ఎన్నికల్లో కడియం శ్రీహరి మెజారిటీతో గెలుపు ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. ఈకార్యక్రమంలో భూక్య రవి, మోహన్, వెంకన్న, లాలూ, మాలోత్ రవి, రాజు, నర్సింహ, జూకమ్మ, శారద పాల్గొన్నారు

కాంగ్రెస్ గెలుపు ప్రతి ఒక్కరు కృషి చేయాలి




నవతెలంగాణ-జఫర్ గడ్

పార్టీ నాయకులు కార్యకర్తలు సైనికులుగా పనిచేసే పార్టీ అభ్యర్థి సింగపురం ఇందిర గెలుపు కోసం అహర్నిశలు కషి చేసి కాంగ్రెస్ అభ్యర్థి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఉపసర్పంచ్ కలకోట అనిల్ పేర్కొన్నారు. మండలంలోని తీగారం గ్రామంలో ఎమ్మెల్యే అభ్యర్థి సింగపూర్ ఇంద్ర ఆదేశాల మేరకు శుక్రవారం గ్రామంలో ఇంటింటి ప్రచారంలో 6 గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించడం జరిగింది. మాట్లాడుతూ రైతులకు రుణమాఫీ, ఉచిత విద్యుత్, పెన్షన్లు, పథకాలను ప్రజలకు వివరించి కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని తెలపడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను గడపగడపకు చేరవేస్తూ గ్రామ ప్రజలకు మరియు మహిళలకు రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని పిలుపునివ్వడం జరిగినది .ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు జట్టబోయిన గోపాల్ ఉప సర్పంచ్ కలకోట అనీల్ కుమార్ , మండల నాయకులు సింగపూరం అశోక్, కలకోట స్వామి, చల్ల మల్లేష్, పెండ్లి శ్రీనివాస్, పెండ్లి మనోహర్, నర్సింగోజు రాఘవులు, నెంబర్ వెంకటయ్య, కలకోట వెంకటయ్య, కనుకయ్య, గజ్జల్లి ఎల్లయ్య, రామ్మూర్తి ,సముద్రాల సుధాకర్, నాగేష్, గోనె ప్రవీణ్, పెండ్లి పూర్ణచందర్, రాజేశ్వర్, నరేష్, శేఖర్, కుస రాజు, కలకోట కొమురయ్య, కలకోట యాదయ్య గ్రామ ప్రజలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కడియం గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్



గులాబీ జెండా గెలుపే లక్ష్యంగా, సీఎం కేసీఆర్ అడుగుజాడల్లో కడియం శ్రీహరి నాయకత్వాన్ని బలపరుస్తూ కలిసి కట్టుగా పనిచే యాలని బీఆర్ఎస్ జిల్లా నాయకులు బూర్ల శంకర్ అన్నారు. మండలంలోని శివునిపల్లి గ్రామంలో కడియం శ్రీహరి గెలుపు కోరుతూ ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలకు మేలు చేశారని అన్నారు. ప్రకటించిన మేనిఫెస్టోతో రాబోయే రోజుల్లో ప్రజలకు మరింత మేలు చేకూరుతుందని అన్నారు. అన్ని నియోజక వర్గాల్లోకెల్లా స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గ మార్కు చూపి బీఆర్ఎస్ అభ్యర్థి కడియంను అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో బైరి బాలరాజు, కొంతం శ్రీనివాస్, ఉమా శంకర్, తోట సత్యం, వంగ శ్రీనివాస్, గుర్రం ఫాతి కుమార్, రాజు, శంకర్, బూర్ల శ్రీను, రాజు, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలం లోని నెల్లుట్ల, పటేల్ గూడెం, నవాబుపేట, కొత్తపల్లి ,వనపర్తి గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు డి.పి.ఎం. అనిల్ శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకుని వచ్చి మద్దతు ధర పొందాలని కోరారు. ధాన్యం ఏ గ్రేడ్ ధర.2203రూపాయలు, కామన్ గ్రేడ్ ధర. 2183 రూపాయలు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సి.సి.లు శ్రీకాంత్ రెడ్డి, వెంకట్, మల్లేశం, వి.ఓ.ఏ.లు బాబు, రేఖ, స్వరూప, సునీత, వి.ఓ. అధ్యక్షులు ఉమా, భాగ్యలక్ష్మి కమిటీ సభ్యులు హమాలీలు పాల్గొన్నారు.

జనగామ కాంగ్రెస్ అభ్యర్థిగా కొమ్మూరి పేరు ఖరారు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్:



జనగామ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మాజీ శాసన సభ్యులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి పేరును ఖరారు చేస్తూ అధిష్టానం శుక్రవారం జాబితాను విడుదల చేసింది. మొదటి జాబితాలోనే ఆయన పేరును ప్రకటిస్తారని అంతా భావించారు. ఎట్టకేలకు అంతా ఊహించినట్లుగానే అధిష్టానం ఆయననే ఎంపిక చేసింది. మొదటి నుండి ఆయన జనగామ నియోజకవర్గం నుండి పోటీ చేయాలనే ఉద్దేశంతోనే కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ వస్తున్నారు. మాజీ టిపిసిసి అధ్యక్షులు, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య ఇటీవల బిఆర్ఎస్‌లో చేరిన విషయం తెలిసిందే. పార్టీ టికెట్ కోసం పొన్నాల, కొమ్మూరి ఢీ అంటే ఢీ అంటూ పోటీ పడ్డారు. పొన్నాల పార్టీ మారిన తరువాత కూడా కొమ్మూరితో పాటు ఒకరిద్దరి పేర్లు పరిశీలనలో ఉన్నట్లుగా ప్రచారం జరిగింది. అంతే కాకుండా రెండు రోజుల క్రితం పొన్నాలను కాంగ్రెస్ అధిష్టానం పిలుస్తోందని ప్రచారం జరిగింది. టికెట్ కోసం పోటీ పడుతూనే కొమ్మూరి తన ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. సిద్దిపేట జిల్లా మద్దూరు మండలం నర్సాయపల్లి గ్రామానికి చెందిన ప్రతాప్‌రెడ్డి 1958 జనవరి 2న జన్మించారు. ఎల్ఎల్‌బి పూర్తి చేశారు. భార్య అరుణ, ఇరువురు కుమారులు, కుమార్తె ఉన్నారు. చేర్యాల శాసన సభ్యులు నిమ్మ రాజిరెడ్డి మంత్రిగా ఉన్నప్పుడు ఆయన వద్ద పి.ఎస్.గా పని చేశారు. 2001లో టిఆర్ఎస్ ఆవిర్భావంతో రాజకీయాల్లోకి వచ్చిన ప్రతాప్‌రెడ్డి అదే సంవత్సరంలో జరిగిన ఎన్నికల్లో నర్మెట జెడ్పీటిసిగా పోటీ చేసి గెలుపొందారు. 2004 ఏప్రిల్ 20న జరిగిన శాసన సభ ఎన్నికల్లో చేర్యాల నుండి టిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి శాసన సభ్యులుగా గెలిచారు. 2008లో జరిగిన ఉప ఎన్నికల్లో పొన్నాల వైశాలిపై విజయం సాధించారు. 2009 సాధారణ ఎన్నికల్లో పొన్నాల లక్ష్మయ్యపై పోటీ చేసి 236 ఓట్ల స్వల్ప తేడాతో ఓటమిపాలయ్యారు. సాంకేతికపరమైన అంశాలతో పొన్నాల అక్రమాలకు పాల్పడ్డారని సుప్రీం కోర్టు వరకు వెళ్ళారు. 2014 శాసన సభ ఎన్నికల్లో బిజెపి నుండి పోటీ చేశారు. 2018 జనవరి 8న కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతాప్‌రెడ్డి ఆ తరువాత 2019లో శాసన మండలికి రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల స్థానం నుండి ఎంఎల్‌సిగా పోటీ చేసి 244 ఓట్ల తేడాతో ఓడిపోయారు.

కాంగ్రెస్ లో ఉత్కంఠకు తెర.. పాలకుర్తి అభ్యర్థిగా యశస్విని రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి



పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పాలకుర్తి నియోజకవర్గం లోని మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం చెర్లపాలెం గ్రామానికి చెందిన హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి కోడలు యశస్విని రెడ్డిని శుక్రవారం పీసీసీ ప్రకటించింది. ఝాన్సీ రెడ్డి కోడలు మామిడాల యశస్విని రెడ్డి 1997 ఫిబ్రవరి 3న దిండి చింతపల్లి గ్రామం, వంగర మండలం ,నాగర్ కర్నూలు జిల్లాలో మామిడాల మాధవి తిరుపతిరెడ్డి దంపతులకు జన్మించింది. హైదరాబాదులో గల నాగోల్ బిఈ శ్రేయస్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ పూర్తి చేశారు. 26 సంవత్సరాల ఎస్ఎస్సి ని రెడ్డిని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడంతో కాంగ్రెస్ పార్టీలో ఉత్కంఠకు తెరపడింది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా యశస్విని రెడ్డిని ప్రకటించడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బాణాసంచాను కాల్చారు.

వేలాల ద్వారా సోమన్న ఆలయానికి రూ.35 లక్షల 5 వేలు సమకూరిన ఆదాయం

నవతెలంగాణ-పాలకుర్తి



శ్రీసోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో 2023-2024 సంవత్సరం తలనీలాలు పోగు చేసుకోను హక్కు, కొబ్బరికాయలు పూజా ద్రవ్యములు అమ్ముకునే హక్కు (అభిషేకం, వాహన పూజ సామాగ్రి మినహాయించి) నిర్వహించిన బహిరంగ వేలం పాట ద్వారా రూ.35,05,000 లక్షలు దేవాలయానికి ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈఓ బి. లక్ష్మీ ప్రసన్న తెలిపారు. శుక్రవారం కమిషనర్, దేవాదాయ ధర్మదాయ శాఖ కార్యాలయం హైదరాబాద్ యందు తలనీలాలు పోగు చేసుకోను హక్కు, కొబ్బరికాయలు పూజా ద్రవ్యములు అమ్ముకునే హక్కు (అభిషేకం, వాహన పూజ సామాగ్రి మినహాయించి) బహిరంగ వేలం పాట నిర్వహించారు. పాలకుర్తి మండల కేంద్రం చెందిన సింగ మహేందర్ రాజు రూ.25,05,000 లక్షల హెచ్చు పాట పాడి కొబ్బరికా యలు పూజా ద్రవ్యములు అమ్ముకునే హక్కుదక్కించుకున్నారు. గత ఏడాది కొబ్బరికాయలు పూజా ద్రవ్యములు ద్వారా రూ.21,58,000 ఆదాయం రాగా ఈ ఏడాది అధనం గా రూ.3,47,000 ఆలయానికి ఆదాయం వచ్చినట్లు ఈఓ తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ గ్రామానికి చెందిన బొజ్జ ఏడుకొండలు రూ.10,00,000 లక్షల హెచ్చు పాట పాడి తలనీలాలు పోగు చేసుకోను హక్కు దక్కించుకున్నారు. ఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు పాటదారులు, పాల్గొన్నారు.


అక్రమ సంపాదన ధ్యేయంగా పనిచేస్తున్న గిరిజన సంక్షేమ శాఖ జిల్లా అధికారి ప్రేమ కళా రెడ్డి ని సస్పెండ్ చేయాలి

నవతెలంగాణ-జనగామ

అక్రమ సంపాదన ధ్యేయంగా పనిచేస్తున్న గిరిజన సంక్షేమ శాఖ జిల్లా అధికారి ప్రేమ కళా రెడ్డి ని సస్పెండ్ చేయాలి అని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు అజ్మీర సురేష్ నాయక్, మాజీ జిల్లా కార్యదర్శి భూక్యా చందు నాయక్ లు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక కలెక్టరేట్లో పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టరేట్ సూపరిండెంట్ మన్సూర్ కి అందజేశారు. ఈ సందర్భంగా సురేష్ నాయక్ చందు నాయక్ మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ జిల్లా అధికారిగా ప్రేమ కళా రెడ్డి గారు వచ్చిన నాటినుండి అవినీతి అక్రమాలకు అంతే లేదని ఆరోపించారు. విద్యార్థుల సమస్యలు పరిష్కారం చేయడంలో చిత్తశుద్ధి లేదని అక్రమ సంపాదనే దేయంగా పనిచేస్తున్నారని విమర్శించారు. జనగామ జిల్లాలో నర్మెట్ట, స్టేషన్ఘన్పూర్ మండలాల్లో గిరిజన బాలికల, జనగామలో బాలుర గిరిజన ఆశ్రమపాఠశాల ఆశ్రమ పాఠశాలలు ఉన్నాయని తెలిపారు. ఈ పాఠశాలలో 2018లో నియామకమైన సిఆర్టి లు మాత్రమే పని చేస్తున్నారన్నారు. మరో ఆరుగురు చొప్పున సీఆర్టీలను తీసుకోవాలని గిరిజన సంక్షేమ శాఖ రాష్ట్ర కమిషనర్ ఆదేశాలు జారీ చేసినప్పటికిని గిరిజన శాఖ డిడబ్ల్యూఓ ప్రేమ కళ రెడ్డి జాప్యం చేశారన్నారు. కానీ ఎన్నికల కోడ్ సమయంలో ఈ జిల్లాకు చెందిన వారు కాకుండా ఇతర జిల్లాల వారి నుండి లక్షల రూపాయలు లంచం తీసుకుని నర్మెట ఆశ్రమ పాఠశా లలో అక్రమంగా సిఆర్టి ల నియామకాన్ని చేపట్టారని ఆరోపించారు. జనగామ జిల్లా పరిధిలో ఉన్న నిరుద్యోగులకు అన్యాయం చేస్తూ జీవో నెంబర్ 317 అమలు చేయకుండా, జిల్లాలో పేపర్ ప్రకటన ద్వారా ఎటువంటి నియమాకా నోటిఫికేషన్లు ఇవ్వకుండా ఎన్నికల నియమా నిబంధనలు ఉల్లంఘిస్తూ డిటిడిఓ ఈ నియామకం చేపట్టిందన్నారు. ఎన్నికల నియమ నిబంధనావళి ప్రకారం గిరిజన సంక్షేమ శాఖ జిల్లా అధికారి ప్రేమ కళారెడ్డిని, నర్మెట్ట ఆశ్రమ పాఠశాల హెచ్ఎం సారయ్యలను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా దొడ్డిదారిన చేర్చుకున్న సి ఆర్ టి నియామకాలను రద్దు చేయాలని లేనియెడల నర్మెట్ట ఆశ్రమ పాఠశాల ఎదుట టెంట్ వేసుకుని రిలే నిరాహార దీక్షలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి యాకన్న పాల్గొన్నారు.

అల్పాహారం కార్యక్రమం ప్రారంభం...

సమస్యలను మాత్రం పట్టించుకోని వైనం..



నవతెలంగాణ-బచ్చన్నపేట


మండలంలోని పలు స్కూళ్లలో అల్పాహారం కార్యక్రమం ప్రారంభించారు. శుక్రవారం మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్లో అల్పాహార కార్యక్రమం ప్రారంభించి పిల్లలకు నాటు రవ్వ ఉప్మా ను వడ్డించారు. అలాగే మండలంలోని 42 స్కూల్ లకు గాను 36 స్కూళ్లలో ఒకటి రెండు రోజుల్లో మిగతా స్కూల్లో కూడా ప్రారంభిస్తున్నట్లు ఇంచార్జ్ ఎంఈఓ వేణు తెలిపారు. ప్రతి విద్యార్థి ఉదయం ఎనిమిది గంటల 30 నిమిషాలకు స్కూలుకు వచ్చి అల్పాహారం తీసుకొని ప్రేయర్ లో హాజరు కావాల్సి ఉంటుందని అన్నారు.

కిచెన్ షెడ్ లేక ఇబ్బందులు..

ఇది ఇలా ఉంటే జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో కిచెన్ సెడ్ లేక వంటలు చేయలేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. వెంటనే కిచెన్ షెడ్ ను ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాల్సిందిగా వంటలు చేసే మహిళలు కోరుతున్నారు.


నాగారంలో కాంగ్రెస్ ఇంటింటా ప్రచారం

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలం లోని నాగారం గ్రామం లో ఇంటి ఇంటి ప్రచారం లో భాగంగా. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సింగాపురం ఇందిరా ని భారీ మెజారిటి గెలిపించాలి అని గడప గడపకు తిరిగి కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు హామీల కడపత్రాలను చూపిస్తూ ప్రచారం నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ బోట్ల భాస్కర్ గారు, మండల పార్టీ నాయకుడు కౌడా ఆంజనేయులు, గ్రామ శాఖ మీదేపాక నగేష్, యూత్ అధ్యక్షులు దండు జైచేందర్ , మాజీ సర్పంచ్ మోటికే శ్రీశైలం, సీనియర్ నాయకుడు బోట్ల చెంద్రయ్య, యూత్ సీనియర్ నాయకుడు దండు ఉపేందర్, నాగారం సీనియర్ నాయకుడు గొల్లపెల్లి రమేష్ , నాగారం యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీ పథకాల పై అవగాహన




నవతెలంగాణ-లింగాలఘనపురం

స్టేషన్ ఘనపురం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిని సింగపురం ఇందిరా ఆదేశాల మేరకు శుక్రవారం నెల్లుట్ల గ్రామం లో సోనియా గాంధీ ప్రవేశ పెట్టినా 6 గారెంటీ పథకాలను గడప గడుపకు కాంగ్రెస్ పార్టీ పథకాలు వివరించడం జరిగింది.. ఈ ప్రచార కార్యక్రమంలో సింగపురం ఇందిర చేతి గుర్తుకు ఓటు వేసిఅత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేయడం జరిగింది కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బత్తిని అశోక్,క్లస్టర్ ఇంచార్జ్ దామెర నాగరాజు లింగాలఘుణపురం ఎస్సి సెల్ మండల అధ్యక్షులు నర్సింగ రమేష్ సీనియర్ నాయకులు రామలింగం,నర్సింగ యాదగిరి ఏస్తపురం కిష్టయ్య ఎర్ర లక్ష్మయ్య మారబోయిన ఉప్పలయ్య, కడకంచి గట్టయ్య,నల్ల అబ్బసాయిలు, సమ్మెట శ్రీనివాస్, తుపాకుల వెంకటేష్,శివరాత్రి ఎల్లయ్య,మారబోయిన సత్తయ్య, గజ్జెల చంద్రయ్య, దామెర మల్లేష్, దామెర లింగం, కుర్రెముళ్ళ. లక్ష్మీనారాయణ గ్రామఉపాధ్య క్షులు బొజ్జం లక్ష్మణ్,మాచర్ల మహేందర్ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింగ కిరణ్ దామెర లింగం దామెర నవీన్ రాజు గొరిగె శ్రీధర్ దామెర నరసింహులు నల్ల కష్ట, మామిడాల కరుణాకర్ దామెర మహేష్, మాటూరి రాజు ఆరె బాల గణేష్ దామెర దినేష్ దామెర విక్రమ్ దీకొండ ప్రసాద్ వడ్డేపల్లి కర్ణాకర్ నల్ల గణేష్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీ పథకాలతోనే కాంగ్రెస్ అధికారం

నవతెలంగాణ-లింగాలఘనపురం



కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియా గాంధీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీ పథకాల తోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని మండల పార్టీ అధ్యక్షుడు శివకుమార్ అన్నారు. శుక్రవారం మండలం లోని వనపర్తి గ్రామంలో కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిందని తెలంగాణ ప్రజలు చేతి గుర్తు కు ఓటు వేసి సోనియా గాంధీ రుణం తీర్చుకుందామని కోరారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుమారస్వామి, యువజన రాష్ట్ర కార్యదర్శి దీలిప్ రెడ్డి, నీలం మోహన్ ,రాజారవీందర్ రెడ్డి, భారతి ,వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

యశ్వంతాపూర్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

బస్ డ్రైవర్ మృతి పలువురికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-జనగామ



హనుమకొండ హైదరాబాద్ జాతీయ రహదారి జనగామ యశ్వంతపూర్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. శుక్రవారం సాయంత్రం జాతీయ రహదారి యశ్వంత్పూర్ సిజేఐటి ఇంజనీరింగ్ కళాశాల సమీపంలోఆగి ఉన్న వాటర్ ట్యాంకును ఆర్టీసీ సూపర్ లగ్జరీ బస్సు వెనకాల నుండి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బస్సు డ్రైవర్ యాదగిరి అక్కడికక్కడే మృతి చెందారు. కాగా బస్సులో ప్రయాణిస్తున్న 15 మందికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిని స్థానిక జనగామ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్నారు. హనుమకొండ నుండి హైదరాబాద్ కు వెళ్తున్న సూపర్ లగ్జరీ బస్సు జాతీయ రహదారి యశ్వంతపూర్ వద్ద రహదారి కిరువైపులుగా ఉన్న చెట్లకు నీళ్లు పడుతున్న వాటర్ ట్యాంక్ ను ఢీకొంది. దీంతో బస్సు ముందు భాగం పూర్తిగా నుజ్జు నుజ్జు అయింది. బస్సు వెంటనే డివైడర్ కు గుద్దుకొని రావడంతో పెను ప్రమాదం తప్పినట్లు అయిందని ప్రత్యక్ష సాక్షులు చెప్పున్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు జనగాం పోలీసులతో తెలిపారు.

సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కారదర్శిగా శ్రీనివాస్‌రెడ్డి నియామకం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జనగామ మండలం సిద్దెంకి గ్రామ మాజీ సర్పంచ్ సుంకరి శ్రీనివాస్‌రెడ్డిని నియమిస్తూ సేవాదళ్ ఛీఫ్ ఆర్గనైజర్ లాల్‌జీ దాశాయ్ శుక్రవారం ఆదేశాలు జారీ చేసినట్లు ఒక ప్రకటనలో శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. సేవాదళ్ ఆర్గనైజేషన్‌లో ఆశించిన మేరకు పని చేయాలని కోరినట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం తన శక్తి మేరకు పని చేస్తానని ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన నేతలు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జనగామ మండలంలోని గోపిరాజుపల్లి గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కడకంచి అనిల్ వివాహం శుక్రవారం జరుగగా పలువురు ఆ పార్టీ నాయకులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్, ఎంపిటిసి మెరుగు బాలరాజ్ గౌడ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మృతుడి కుటుంబాన్ని పరామర్శ.. ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలం లోని వడిచర్ల గ్రామ బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు దూసరి వెంకన్న తండ్రి దూసరి సోమనర్సయ్య ఇటీవల మరణించగా శుక్రవారం వారి కుటుంబాని సందర్శించి జనగామ జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షులు, ఎంపీపీ చిట్ల జయ శ్రీ ఉపేందర్ రెడ్డి పరామర్శించారు. మతుని చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మతుడి కుటుంబానికి 10.000/- ఆర్థికసాయం అందించి, వారి కుటుంబానికి మనోధైర్యాన్ని తెలిపి తనలోని మానవత్వాన్ని చాటుకున్నారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకుల, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

జరగబోయే ఎన్నికల్లో గట్టి పోటీ ఇస్తాం

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

నియోజకవర్గంలో జనసేనపార్టీ పోటీకి అన్ని విధాలుగా సిద్ధంగా ఉందని, జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో గట్టి పోటీ ఇస్తామని జనసేనపార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గాదె పథ్వి అన్నారు. నియోజకవర్గ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్లుగా జనసేనపార్టీ ప్రజల్లో ఉంటూ ప్రజాసమస్యలపై నిరంతర పోరాటం చేసిందన్నారు. దశాబ్ద కాలం పాటు నియోజకవర్గంలో నాయకులుగా ఉన్న రాజయ్య, కడియంలు ఆధిపత్యం కోసం పరితపిస్తునే అభివద్ధికి దూరం చేశారని అన్నారు. అధికారం కోసం మాత్రమే పరితపించే వీరి రాజకీయాలను చూసి నియోజకవర్గ ప్రజలు విసుగుపోతున్నారని విమర్శించారు. ప్రజలు నాయకత్వ మార్పిడి కోరుతున్నారన్నారు. నియోజకవర్గ ఓటర్లు యువతను ప్రోత్సహిస్తున్నారని పేర్కొన్నారు. వచ్చే నెల 3న జనసైనికులతో పెద్దయెత్తున ర్యాలీగా జనసేనపార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహమ్మద్ రజాక్, బాషబోయిన సమయ్య, పవన్, అక్కనపల్లి సాయి, వినయ్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

స్థానికుల తోనే జనగామ అభివృద్ధి

నవతెలంగాణ - నర్మెట్ట

స్థానికులతోటే జనగామ అభివృద్ధి చెందుతుందని బిజెపి జనగామ జిల్లా అధ్యక్షుడు బిజెపి జనగామ నియోజకవర్గ ఆరుట్ల దశమంత రెడ్డి అన్నారు. శుక్రవారం నర్మెట్ట మండలంలోని ఆగ పేట, మాన్సింగ్ తండా, రామచంద్ర తండా, కొత్త తండా, గండి రామవరం , మచ్చు పహాడ్, సూర్య బండ తండా, లోక్య తండ, గ్రామంలో ఆరుట్ల దమంత రెడ్డి, పర్యటించారు, ఆయన మాట్లాడుతూ, స్థానికేతుడైన పళ్ళ రాజశ్వర్ రెడ్డి నీ గెలిపిస్తే జనగామ అభివద్ధి చెందదు అని, ఎమ్మెల్సీగా 8 సంవత్సరాలు గా ఉండి జనగామకు ఏం చేశారో చెప్పి జనగామ ప్రజలను ఓట్లు అడగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి చౌడ రమేష్,జిల్లా కార్యదర్శి సొక్కం అనిల్ కుమార్,పార్లమెంటు కో కన్వీనర్ కొంతం శ్రీన్, గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవరాయ ఎల్లయ్య, బీజేపీ మండలం అధ్యక్షుడు దరవత్ రాజు, యువ మోర్చా అధ్యక్షులు పోలురాజు మండల ఉపాధ్యక్షులు జహంగీర్,చెవుల రాజు కార్యదర్శులు సిద్దుల ,ఆంజనేయులు నరేష్, మధు, భూత అధ్యక్షులు మేడ మీద ఆంజనేయులు భూమయ్య నాగేష్ శ్రీనివాస్ సుధాకర్ శ్రీనివాస్ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

బీఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పాలి

నవతెలంగాణ- జఫర్ గడ్

ఉద్యమ ద్రోహులను పార్టీలో చేసుకుని తెలంగాణకు ద్రోహం చేస్తున్న కెసిఆర్ ను, బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పాలని బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి విజయ రామారావు అన్నారు. మండల కేంద్రంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో క్లస్టర్ ఇంచార్జిలతో సమావేశం అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల్లో ఓట్ల ద్వారా లబ్ది పొందడానికే బిఆర్ఎస్ పార్టీ కొత్త పథకాలు తీసుకొస్తుందని ఆరోపించారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు పేరుకే కొద్దిమందికి ఆశ చూపి దశలవారీగా ఇస్తామని, ఎన్నికల కోడ్ వచ్చిందని తప్పించుకుందన్నారు. గత మనిఫెస్టోలో నిరుద్యోగ భతి ఎటు పోయిందని ఎద్దేవా చేశారు . అభివద్ధి పేరుతో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలను నిరుద్యోగులను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. బంగారు తెలంగాణ స్థానంలో అప్పుల తెలంగాణ మద్యం తెలంగాణగా మార్చారని ధ్వజమెత్తారు. కేంద్రం సహాయంతోనే రాష్ట్రంలో అభివద్ధి చెందుతుందని తెలియజేశారు. కేంద్రంలో రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడితే తెలంగాణ రాష్ట్రాన్ని అభివద్ధి చేసుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సురేష్ గౌడ్, మాజీ మండల అధ్యక్షులు మదన్మోహన్, బిజెపి నాయకులు లింగస్వామి, రమేష్, పవన్ యాదవ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-గూడూరు



మండలంలోని గాజులగట్టు గ్రామం నుండి బీఆర్ఎస్ పార్టీ నుండి బోడ.రాజు, ధరంసోత్. సుమన్‌లు కాంగ్రెస్ పార్టీలో శుక్రవారం బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తి స్వామి , మండల పార్టీ అధ్యక్షులు నునవత్ రమేష్‌ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ నాయకులు యాకుపాషా, గూడూరు ఉపసర్పంచ్ సంపత్, కన్నబోయిన వెంకన్న, కుమార్, గాజులగట్టు నాయకులు పాల్గొన్నారు.

అల్పాహారం పథకం ప్రారంభం

నవతెలంగాణ-పెద్దవంగర



మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహారం పథకాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బుదారపు శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని చెప్పారు. సర్కారు పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజలింగం, సదయ్య, టకీ పాషా, అంజయ్య, యాకయ్య, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నేతలను తెలంగాణ రైతులు నమ్మరు..



నవతెలంగాణ-మరిపెడ

కాంగ్రెస్ పార్టీ నేతల బ మాటలను తెలంగాణ రైతులు నమ్మ రని మరిపెడ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి అన్నారు. శుక్రవారం మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో జాతీయ రహదారిపై మరిపెడ మండల రైతులు కాంగ్రెస్ పార్టీ పిసిసి మాజీ అధ్యక్షులు ఉత్తమ కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు వ్యతిరేకంగా గాంధీ బొమ్మ దగ్గర నిరసన తెలిపి ధర్నా చేశారు. ఈకార్యక్ర మంలో మండల రైతులు ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, ఉప్పల నాగేశ్వరరావు, కిషన్ నాయక్, గణేష్, వెంకటేశ్వర్లు, కోటేష్, దిగజర్ల శ్రీనివాస్, బాలాజీ నాయక్, లతీఫ్, వస్రం నాయక్, రాందాస్, బోడరెడ్యా, ఉప్పలయ్య, ఇద్దయ్య, తిరుపతి, రైతులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ తీరుపై నిరసన..



నవతెలంగాణ-చిన్నగూడూరు

రైతుబంధు ఆపేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడంతో రైతుల పట్ల వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా శుక్రవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాలను సారంగా బీఆర్ఎస్ శ్రేణులు మండల కేంద్రంలోని దాశరధి ప్రాంగణంలో ధర్నా నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాంసింగ్ మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్నాయన్నారు. రైతులు, మహిళలు, సబ్బండ కులాలు ప్రజలందరూ మరోసారి మూడోసారిగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఆయే విధంగా ఆశీర్వదిస్తున్నారని అన్నారు. అనంతరం రామాలయంలో పూజలు చేసి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, మేనిఫెస్టో తో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ వీరయ్య, మండల ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, నాయకులు చెన్నయ్య, జెన్నయ్య, సర్పంచ్ మల్లయ్య, గ్రామా పార్టీ అధ్యక్షులు ఉప్పలయ్య, నరేందర్ బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను

గ్రామ గ్రామాన జరపాలి



నవతెలంగాణ-గార్ల

భూమి కోసం, భుక్తి కోసం భారతదేశ విముక్తి కోసం పేదలకు రాజ్యస్థాపన లక్ష్యం గా సాగిన విప్లవ ఉద్యమంలో ఎందరో వీరులు మరణించారని ఆ విప్లవ వీరుల వారోత్సవాలను నవంబర్ 1 నుండి 9 వరకు గ్రామ గ్రామాన సంస్కరణ సభలను జరపాలని న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి జి.సక్రు అన్నారు. న్యూడెమోక్రసి పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా స్థానిక ఎన్ డి కార్యాలయంలో సూత్రపు మనోహర్ అధ్యక్షతన శుక్రవారం జరిగిన ముఖ్య కార్యకర్తల విస్తతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు.నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నుండి నేటి గోదావరి లోయ ప్రతిఘటన పోరాటాల దారిలో ఎందరో అమరవీరులు ప్రాణా త్యాగాలు చేసి జెండా అండతో విప్ల ఉద్యమాన్ని ముందుకు తీసుక వచ్చారని చెప్పారు.ప్రధాని మోడీ,సియం కేసీఆర్ ప్రభుత్వాల తొమ్మిది ఏండ్ల పాలన దోపిడీలు,అవినీతి,అణిచివేతలతో సాగిందని ఆకలి, విద్య, ఆరోగ్యం, మౌలిక సదుపాయాలు, ఉపాధి కల్పన వంటి ప్రాథమిక సమస్యలు పరిష్కరించలేకపోయారని ఎద్దేవా చేశారు.ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే బడా భూస్వామ్య, సామ్రాజ్యవాద మతతత్వ పాలకుల కూటమికి వ్యతిరేకంగా ప్రజాతంత్ర ఉద్యమాన్ని చేపట్టి విజయవంతం చేసుకోవడమే మన ముందు ఉన్న ఏకైక మార్గమని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు యం. వీరభద్రం, సిహెచ్ గణేష్, శ్రీను, మానియా,మంగయ్య ,మంగిలాల్,సక్రు తదితరులు ఉన్నారు.

సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-ఇనుగుర్తి

మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ మురళి నాయక్ కు పార్టీ నియమించడంతో మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద కాంగ్రెస్ నాయకులు బానసంచార కాల్చి మిఠాయిలు పంచుకున్నారు. వారు మాట్లాడుతూ మానుకోట అభివద్ధికై డాక్టర్ మురళి నాయక్ కు ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించినందుకు రాహుల్ గాంధీ సోనియా గాంధీకి ఇనుగుర్తి మండల పక్షాన రుణపడి ఉంటామని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు , సోషల్ మీడియా ఇన్చార్జ్ లు తదితరులు పాల్గొన్నారు.

ఐక్యతతోనే మాలల అభివృద్ధి

నవతెలంగాణ-తొర్రూర్

ఐక్యతతోనే మాలల అభివద్ధి సాధ్యమని మాల మహానాడు జిల్లా అధికార ప్రతినిధి చిట్టిమల్ల మహేష్ అన్నారు.శుక్రవారం డివిజన్ కేంద్రంలో మాల మహానాడు ఆవిర్భావ వేడుకలు సంఘ డివిజన్ అధ్యక్షుడు గొడిశాల నవీన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.స్థానిక ఆసుపత్రులలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో మాలలు క్రియాశీలకంగా పనిచేశారని గుర్తు చేశారు.మాలల సమస్యల పరిష్కారం,అభ్యున్నతి కై 2006 అక్టోబర్ 27 న అద్దంకి దయాకర్ నేతత్వంలో ఉమ్మడి వరంగల్ ఏటూరు నాగారం కేంద్రంగా తెలంగాణ మాల మహానాడు పురుడు పోసుకుందని తెలిపారు. అంచెలంచెలుగా సంఘం విస్తరించి నేడు జాతీయ మాలమహానాడు గా విస్తరించి అనేక పోరాటాలకు చిరునామా గా నిలిచిందన్నారు. దళితుల ఐక్యత, రాజ్యాంగ రక్షణ,మాలల అస్తిత్వమే లక్ష్యంగా బుద్ధుడు,పూలే, అంబేద్కర్ ల సిద్ధాంతాలను గ్రామ గ్రామాన తీసుకెళ్ళడంలో మాల మహానాడు కృషి ఎనలేనిదని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు యనమల రాకేష్, ఎడ్ల రాజు, యనమాల క్రాంతి, మనోజ్ కుమార్, అనిల్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు

బీఆర్ఎస్ తోనే తొర్రూరు అభివృద్ధి: మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు ను డివిజన్ కేంద్రము చేశాం...మున్సిపాలిటీ ని చేశాం...150 కోట్లతో తొర్రూరును కడిగిన ముత్యంలా చేశామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శుక్రవారం పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు మున్సిపాలిటీకి చెందిన నాయకులు, కార్యకర్తలతో వార్డుల వారీగా సమీక్ష సమావేశం నిర్వహించి వారి కష్ట సుఖాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ బీఆర్ఏఎస్ ప్రభుత్వం చేసిన అభివద్ధిని, మన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి అని కార్యకర్తలకు సూచించారు. అలాగే కార్యకర్తలను ఆర్థికంగా ఎదగడానికి తప్పకుండా సాయం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కర్ల సోమయ్య రామ సహాయం కష్ణ కిషోర్ రెడ్డి, కాకిరాల హరి ప్రసాదరావు, కొనుగోటి



సోమేశ్వరరావు, హనుమాన్ల దేవేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, పట్టణ పార్టీ అధ్యక్షుడు రామిని శ్రీనివాస్, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

మానుకోట కాంగ్రెస్ అభ్యర్థిగా మురళి నాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్



ఎత్తులు పై ఎత్తులు రాజకీయ వ్యూహాలు గెలుపు ఓటముల సర్వేలు రాజకీయ సమీకరణలు రెడ్డి వర్గం రాజకీయ చదరంగం టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చొరవ వెలసి రాజకీయ వర్గాలను అధిగమించి మహబూబాబాద్ కాంగ్రెస్ అభ్యర్థిగా డాక్టర్ భూక్య మురళి నాయక్ ఎన్నికయ్యారు మహబూబాబాద్ అసెంబ్లీ టికెట్ కు కేంద్ర మాజీ మంత్రి పోరిక బలరాం నాయక్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ భూక్య మురళి నాయక్ తీవ్రంగా పోటీపడ్డారు ఎట్టకేలకు రాజకీయ సమీకరణలు సర్వేలు భూక్య మురళి నాయక్ అనుకూలంగా ఉండడం స్థానిక గిరిజనుల మనోభావాలకు కాంగ్రెస్ అభ్యర్థిగా డాక్టర్ భూక్య మురళి నాయక్ ఎన్నిక కావడం కాంగ్రెస్ లో జోష్ నింపింది సర్వేల ఆధారంగా ఎట్టి పరిస్థితులను కాంగ్రెస్ పార్టీ గెలుపు లక్ష్యంగా రసం చేసిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మురళి నాయక్ అభ్యర్థిగా వైపు మొగ్గు చూపింది గత రెండు అసెంబ్లీ ఎన్నికలలో మానుకోట టికెట్ ఆశించి బంగపడిన మురళి నాయక్ ఎట్టకేలకు టికెట్ సాధించారు గత నెల రోజులుగా నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది మురళి నాయక్ అభ్యర్థిత్వం ఖరారు కావడంతో మానుకోటలో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు.

విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-తొర్రూరు

విద్యార్థులు ప్రాథమిక దశ నుండే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జూనియర్ సివిల్ జడ్జి మరియు చైర్మన్ మండల న్యాయ సేవా సంస్థ మట్టా సరిత అన్నారు. శుక్రవారం స్థానిక సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మహబూబాబాద్ వారి ఆదేశానుసారం మండల న్యాయ సేవా సంస్థ తొర్రూర్ ఆధ్వర్యంలో మొబైల్ వ్యాన్ (చైతన్య రథం) ద్వారా న్యాయ అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ అనే దానిపై అవగాహన కల్పించారు. విద్యార్థినులకు, బాలికల హక్కుల మీద అవగాహన కల్పించారు. చిన్న వయసులోనే సెల్ ఫోన్ వాడకంతో కలిగే దుష్పరిణామాలు వివరించారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ జయశ్రీ, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బానోత్ లాలు,



న్యాయవాదులు లింగాల శ్రీనివాస్, గణపురం రామకష్ణ, ధరావత్ నాగేశ్వర్, కపావతి, విజయ, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

డోర్నకల్ కాంగ్రెస్ అభ్యర్థిగా జాటోత్ రామచంద్రనాయక్..?

నవతెలంగాణ-మరిపెడ

డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ పేరు కాంగ్రెస్ పార్టీ స్క్రీనింగ్ కమిటీ ఖరారు చేసినట్లు సమాచారం. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ రెండో విడతలో 45 మంది అభ్య ర్థులను ఖరారు చేస్తున్న నేపథ్యంలో అందులో రామచంద్రనాయక్ చోటు లభించినట్లు తెలుస్తుంది. డోర్నకల్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేయడానికి మాజీమంత్రి పోరిక బలరాం నాయక్, పిసిసి సభ్యులు మాలోత్ నెహ్రూ నాయక్ , జాతీయ నాయకులు ఎల్ హెచ్ పి ఎస్ వ్యవస్థాపకులు బెల్లయ్య నాయక్, కిషన్ పరివార్ సంస్థ అధినేత లూనావత్ భూపాల్ నాయక్, తోపాటు మరికొంతమంది దరఖాస్తు చేసుకున్న విషయం తెలిసిందే. అన్ని విషయాలను పరిగణంలోకి తీసుకున్న కాంగ్రెస్ స్క్రీనింగ్ కమిటీ రామచంద్రనాయక్ అభ్యర్థిగా అధికారికంగా ప్రకటించడమే మిగిలి ఉంది, దీంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం ఉప్పొంగుతున్నట్లు కార్యకర్తల ద్వారా తెలుస్తుంది. తొర్రూరు మండలం బొమ్మకల్లు గ్రామానికి చెందిన డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్, వారి సతీమణి ఇద్దరు వత్తిరీత్యా డాక్టర్‌గా సూర్యాపేటలో స్థిరపడ్డారు. అయినా రాజకీయాలలో మక్కువ చూపుతూ ప్రజలకు సేవ చేయాలని సంకల్పంతో 2014లో తెలుగుదేశం పార్టీ తరఫున అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసి అధికార బిఆర్ఎస్ పార్టీ కి గట్టి పోటీనిస్తూ సుమారు 72,000 ఓట్లు సాధించారు. కొద్ది తేడాతో ఓడిపోయిన ఆయన అనేక కష్టనష్టాలను ఎదుర్కొంటూ కాంగ్రెస్ కంచుకోట ను కాపాడుకోటు న్నారని పార్టీ వర్గాల్లో చర్చ జరిగింది, ఈ ప్రయత్నంలో భాగంగా రాంచ ద్రనాయక్ పేరు ను అధిష్ఠనం కారారు చేసినట్లు సమాచారం. డాక్టర్ రామ చంద్ర నాయక్ టికెట్ కట్టయించడంతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సంబ రాలకు సిద్ధమవుతున్నాట్లు విశ్వసనీయ సమాచారం.

బిజెపిలో చేరిన మాజీ జెడ్పీటిసి ధర్మారెడ్డి

నవతెలంగాణ-గూడూరు

గూడూరు మండల మాజీ జెడ్పిటిసి నాయన ధర్మారెడ్డి టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి శుక్రవారం సూర్యాపేట జన గర్జన సభలో కేంద్రమంత్రి అమిషా ఆధ్వర్యంలో బిజెపిలో చేరారు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నుండి మదనపురం నాయకులు లింగాల సుధీర్ రెడ్డి , బిఆర్ఎస్ నుండి బొద్దుగొండ మాజీ ఎంపిటిసి చవిటి ఎల్లయ్య, నాయకపల్లి సర్పంచ్ మాదాటి శశిరేఖ కుమారుడు దర్మేష్ రెడ్డి, అప్పరాజుపల్లి సర్పంచ్ విజయశ్రీ, దామరవంచ సర్పంచ్ కొమ్ములు, సీనియర్ నాయకులు బొడ రాజారాం,మల్లయ్య,వెంకన్న రాజీనామాలు చేసి బిజెపిలో చేరారు భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు, మహబూబాబాద్ బిజెపి పార్టీ అభ్యర్థి జాటోతు హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ అభివద్ధి చెందాలంటే అది కేవలం భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమని, తెలంగాణలో భారతీయ జనతా పార్టీ పరిపాలనను తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని, మానుకోట ప్రజల ఆశీస్సులతో మానుకోట గడ్డమీద కాషాయ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు గూడూరు మండలం ముఖ్య నాయకులు పాల్గొన్నారు.


బీఆర్ఎస్ ను ఓడించాలి: లేగ రామ్మోహన్ రెడ్డి

నవతెలంగాణ-పెద్దవంగర

వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్ఎస్ ను ప్రజలు ఓడించాలని పాలకుర్తి బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి లేగ రామ్మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇంటింటికీ తిరుగుతూ బీజేపీ కి ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నరేంద్ర మోడీ నాయకత్వాన్ని దేశ, రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో పాలకుర్తి గడ్డపై మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కు ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. కాంగ్రెస్ బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు గౌడ్, జిల్లా కార్యదర్శి సాయిని ఝాన్సీ రవి, మండల అధ్యక్షుడు బొమ్మెరబోయిన సుధాకర్ యాదవ్, బీజేపీ నాయకులు పూసల శ్రీమాన్, తలారి సోమయ్య, జలగం ఆనంద్, కట్బోజ్ భాస్కర్, జాటోత్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ చైతన్య రథం ప్రారంభం

నవతెలంగాణ-గూడూరు



ఓటు హక్కు విని చూసుకునే విధంగా ఓటర్లకు అవగాహన కల్పించేందుకు ఓటర్ చైతన్య రథాన్ని తాసిల్దార్ కార్యాలయంలో ఎం అశోక్ కుమార్ శుక్రవారం ప్రారంభించారు మండలంలోని అన్ని గ్రామాలలోని బూత్ సెంటర్లను తిరుగుతూ ఓటర్లకు ఓటు హక్కు ఏ విధంగా వినియోగించుకోవాలో అవగాహన పెంపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐకెపి ఎపిఎం రవీందర్ క్లస్టర్ సిసిలు ఐలయ్య, కుమారస్వామి, రమేష్, పర్వీన్ జ్యోతి, ఐకెపి సిబ్బంది తాసిల్దార్ కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా మాల మహానాడు ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




నవతెలంగాణ-నెల్లికుదురు

మండల కేంద్రంలో మాల మహానాడు ఆధ్వర్యంలో ఆవిర్భావ వేడుకను ఘనంగా నిర్వహించినట్లు జాతీయ మాల మహానాడు రాష్ట్ర పోలీట్ బ్యూరో చైర్మన్ ఆసోదాభాస్కర్ తెలిపాడు శుక్రవారం తెలంగాణ మాల మహానాడు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ మండల అధ్యక్షులు కారం ప్రశాంత్ చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ మాల మహానాడు బలోపేతానికి అన్ని గ్రామాలలో గ్రామ కమిటీలను మరియు మండల కమిటీలను.జిల్లా కమిటీలను పటిష్టంగా చేయడం జరిగిందన్నారు మాలలందరూ ఐక్యంగా మాలల హక్కుల కోసం పోరాడాలన్నారులి ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మద్దెల రమేష్.మండల ఉపాధ్యక్షులు మయ్య రాంబాబు.మండల అద్దంకి యువసేన అధ్యక్షులు బాణాల సంజీవ. నెల్లికుదురు గ్రామ అధ్యక్షులు బూర్గుల రజని కుమర్. మండల నాయకులు గాజుల ఉప్పలయ్య జంజిరాల రమేష్ గార వెంకన్న గార రామచంద్రు బోటుమంచి యాకయ్య గార అనిల్ బచ్చు సత్తయ్య గాజుల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-నెల్లికుదురు



నెల్లికుదురు మండలంలో పీన్యా తండా గ్రామం లో భూక్య బాలాజీ తల్లి గార్లైన భూక్య ఆగమ్మ మరణించడం తో అమే భౌతికయానికి శుక్రవారం పూలమాలవేసి ఘన నివాళులు అర్పించినట్లు కాంగ్రెస్ పార్టీ మాజీ జెడ్పీటిసి హెచ్ వెంకటేశ్వర్లు తెలిపాడు ఈ సందర్భంగా ఆమె కుటుంబ సభ్యులను సభ్యులను పరామర్శించి ఓదార్చి మనోధైర్యం తెలిపారు ఆమె మతి బాధాకరమని అన్నారు వారి కుటుంబాని ఆదుకునేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు మతి చెందిన కుటుంబాలకు ప్రతి ఒక్కరు అండగ నిలవాలని తెలిపారు అనంతరం మండల కేంద్రం చెందిన నాగవెల్లి సోమయ్య మనవడి జన్మదిన వేడుకలో హాజరై ఆశీర్వదించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో నెల్లికుదురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకుల కొమురెల్లి సట్ల యాకయ్య కాటమల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

డోర్నకల్ నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా భూక్య సంగీత

నవతెలంగాణ- దంతాలపల్లి

డోర్నకల్ నియోజకవర్గ బిజెపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నర్సింహులపేట మండల జడ్పిటిసి భూక్యా సంగీతను బిజెపి కేంద్ర, రాష్ట్ర కమిటీ ప్రకటించినట్లు మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు రామచంద్ర రావు తెలిపారు. దంతాలపల్లి మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సమావేశాన్ని ఉద్దేశించి భూక్యా సంగీత మాట్లాడుతూ డోర్నకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా నా పేరు ప్రకటించినందుకు బిజెపి పార్టీ నాయకత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాని ఆమె తెలిపారు. గిరిజన కుటుంబంలో ఓ మారుమూల తండాలో పుట్టి, పెరిగి. బిఎస్సి చదువు పూర్తి చేసుకుని 2009 లో కుమ్మరికుంట్ల గ్రామంలో ఎంపీటీసీగా పోటీ చేసి గెలుపొందాను,2018 లో రెండవసారి నరసింహులపేట మండలంలో టిఆర్ఎస్ పార్టీ నుంచి జడ్పిటిసిగా గెలుపొంది రాజకీయ అనుభవం ఉన్న నన్ను గుర్తించి టికెట్ ఇవ్వడం చాలా సంతోషమని డోర్నకల్ నియోజకవర్గం అభివద్ధి కొరకు నేను పాటుపడడానికి బిజెపి పార్టీ నాకు మంచి అవకాశం ఇచ్చిందని ఈ అవకాశం తో మీ ముందుకు వస్తున్నానని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కుటుంబ పాలనని అంతమొందించడం బిజెపి పార్టీ ద్వారానే సాధ్యమవుతుందని నియోజకవర్గ ప్రజలు నన్ను ఆశీర్వదించాలని కోరారు.

మహిళా కమిటీల సమన్వయకర్తగా కళావతి నియామకం

నవతెలంగాణ-తొర్రూరు



తొర్రూరు పట్టణానికి చెందిన కల్లూరు కళావతిని బీఆర్ఎస్ మహిళా కమిటీల సమన్వయకర్తగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు శుక్రవారం నియమించినట్లు మండల పార్టీ అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు తెలిపారు. కళావతి పట్టణ, మండల పరిధిలోని గ్రామపంచాయతీల మహిళ విభాగాలను సమన్వయపరచుటకు బాధ్యతను అప్పగించినట్లు ఆయన తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడిగా సుభాన్ నియామకం

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని రాజుల కొత్తపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ శుభాన్ కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడిగా నియమించినట్లు కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు ఎడెళ్ల యాదవ రెడ్డి ఆ పార్టీ మండల అధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ తెలిపాడు శుక్రవారం ఆయనకు నిమక పత్రాన్ని అందించే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కొన్ని ఏండ్లుగా గా పనిచేస్తున్నందున ఈ పదవిని కట్టబెడుతున్నట్టు తెలిపారు నూతన మండల ఉపాధ్యక్షుడు మాట్లాడుతూ పార్టీ అభివద్ధికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలుపొందించేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో రాజుల కొత్త పెల్లి ఎంపిటిసి గోవర్ధన్ గ్రామ పార్టీ అధ్యక్షులు డి వెంకన్న ప్రధాన కార్యదర్శి బొల్లంపల్లి వెంకన్న గ్రామ ముఖ్య నాయకులు దేగల నరేష్ రామచంద్రారెడ్డి కొండా వెంకట నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ సభకు భారీగా తరలిన ప్రజలు

నవతెలంగాణ-గూడూరు

మహబూబాబాద్ నియోజకవర్గంలో ఆశీర్వాద సభకు సీఎం కెసిఆర్ వస్తున్న సందర్భంగా గూడూరు మండల కేంద్రం నుండి బరాస శ్రేణులు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు గూడూరు మండల కేంద్రంలో బారాస రాష్ట్ర నాయకులు బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి జెండా ఊపి బస్సులను పంపించారు మండలంలో మొత్తం 125 బస్సులు 100 ప్రైవేట్ వాహనాల్లో జనాలను భారీగా తరలించారు ప్రతి గ్రామంలో నుండి మూడు బస్సులు తరలి వెళ్లాయి బస్సులు తరలింపులో కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వేం వెంకటకష్ణారెడ్డి, జెడ్పి కోఆప్షన్ మెంబర్ ఎండి కాసిం, వైస్ ఎంపీపీ ఆరే వీరన్న, ఎమ్మెల్యే కుమారుడు సూర్యచంద్ర, మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్ ,ముఖ్య నాయకులు లెక్కల యాస్పల్ రెడ్డి, దేశిడి మన్మోహన్ రెడ్డి, ఆకుల రమేష్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు

విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

నవతెలంగాణ-తొర్రూరు

వైద్య అధికారులు సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అంబరీష అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ ప్రాథమిక కేంద్రంలో తొర్రూరు మండలంలో డివిజన్ స్థాయిలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న డాక్టర్లు,పల్లే దవఖానా డాక్టర్, మరియు సూపర్ వైజర్లు తో జిల్లా వైద్యాధికారి డాక్టర్ అంబరీశ ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు, నిర్దేశిత లక్ష్యాలు వివరాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోలేకపోడం పై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. మాతా శిశు సంరక్షణ ,కుష్టు, టిబి, మలేరియా, ఆసుపత్రి ప్రసవాలు, పల్లే దావఖానా సమయ పాలన తదితర విషయాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్దేశించిన లక్ష్యాలను చేరికోకపోవడం, విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైంది కాదన్నారు. ఇలాంటి సంఘటనలో పునరావతం కాకుండా చూసుకోవాలని ఆయన అధికారులను హెచ్చరించారు. ఆస్పత్రికి వచ్చే రోగుల పట్ల జాగ్రత్తగా విహరి వ్యవహరించాలని, మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మురళీధర్, డా.బిందు, డా.సుధీర్ రెడ్డి, సిహెచ్ఓ విజయ్ కుమార్, నెల్లికుదురు, దంతాలపల్లి, మరిపెడ, ఉగ్గంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది, వైద్యులు పాల్గొన్నారు.

రైతు వ్యతిరేక కాంగ్రెస్ పార్టీ కి బుద్ధి చెప్పాలి

నవతెలంగాణ-కురవి

దేశానికి అన్నం పెట్టే రైతన్నలను అన్ని విధాలుగా ఆదుకోవాల్సిన ప్రభుత్వాలు చేయూత అందించాల్సింది పోయి రాష్ట్రంలో రైతులకు ప్రభుత్వం అందిస్తున్న రైతు బందును ఇవ్వద్దని చెప్తున్నా ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీకి రాష్ట్ర ప్రజలు రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటు బ్యాంక్ ద్వారా బుద్ధి చెప్పాలని శు క్రవారం మండల కేంద్రంలో మహబూబాబాద్ నుండి మరిపెడకు వెళ్ళఎన్ హెచ్ 365 ప్రధాన జాతీయ రహదారిపై బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు శుక్రవారం బైఠాయించి ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పాలనలో రైతులకు ఉచితంగా 24 గంటల ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతు బీమా వంటి సంక్షేమ పథకాల ప్రవేశపెట్టి రైతుల పక్షపాతంగా పనిచేస్తున్న బిఆర్ఎస్ పార్టీ అభివద్ధి ని ఓర్వ లేని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓటమి భయంతో ఏం మాట్లాడుతున్నారో తెలియని పరిస్థితులో ఉన్నారని వారు మండిపడ్డారు. రైతుల పక్షపాతిగా పనిచేస్తున్న కేసీఆర్ పాలనను మరోసారి బలపరచాలని , కాంగ్రెస్ పార్టీ అమలు కాని మేనిఫెస్టోను ప్రజలు నమ్మవద్దని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆమెడ మల్లికార్జున్, నాగిరెడ్డి, విష్ణు నాయక్ ఓరుగంటి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

మేచరాజుపల్లి పాఠశాల విద్యార్థులకు అల్పాహారం ప్రారంభం

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని మేచరాజుపల్లి పాఠశాల విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సిఎం బ్రేక్ ఫాస్ట్ (అల్పాహారం) కార్యక్రమం శుక్రవారం ప్రారంభించినట్లు మేచరాజుపల్లి హై స్కూల్ లో ఆ పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు జె మంగతాయి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు నాటు రవ్వ ను అల్పాహారంగా అందిస్తూన్న కార్యక్రమం విద్యార్థులకు, తల్లిదండ్రులకు చాలా ఉపయోగకరం ఆమె అన్నది. పాఠశాలకు వచ్చే ప్రతి విద్యార్థిని విద్యార్థులు క్రమం తప్పకుండా ప్రతి రోజూ పాఠశాలకు వచ్చి అందరూ అల్పాహారాన్ని పొంది ఆరోగ్యవంతులుగా ఉండి పాఠశాలలో ప్రతి సబ్జెక్టులో ఆయా గురువులు బోధించిన విద్యను అభ్యసించి పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు వచ్చే విధంగా కృషి చేయాలని అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు కావాల్సిన మౌలిక అవసలు అన్ని ఉన్నాయని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ బాదావత్ దినేష్ ఉపాధ్యాయులు శశి కుమార్ డ్రాయింగ్ రమేష్, సింహాద్రి, వెంకటేశ్వర్లు సంపత్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలి

నవతెలంగాణ-పర్వతగిరి

కాంగ్రెస్ పార్టీని బూత్‌స్థాయిలో బలోపేతం చేయడానికి ప్రతీ కార్యకర్త సైనికుడిలా కృషి చేయాలని మండల పార్టీ అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్ అన్నారు.మండల కేంద్రం లో శుక్రవారం మండలంలోని ఆయా గ్రామాల బూత్‌కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని బూత్ స్థాయిలో బలోపేతం చేసే విధంగా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలను ప్రజల వద్దకు వెళ్లి అవగాహన కల్పించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేసే పథకాలను గ్రామాల్లో బూతు స్థాయిలో, వార్డు స్థాయిలో ఓటర్ల దగ్గరికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ ఘన చరిత్రను ఓటర్లకు వివరించాలని చెప్పారు.బూరుగుమళ్ల, ముంజాల కుంట తండా, మూడేత్తుల తండా, పర్వతగిరి, గోపనపల్లి గ్రామాల బూత్ కన్వీనర్ల తో, గ్రామ శాఖ అధ్యక్షులతో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో యాకూబ్ నాయక్, కూసం రామచందర్, లింగారెడ్డి,నాగార్జున, వివిధ గ్రామాల బూత్ కన్వీనర్లు, సీనియర్ నాయకులు సునీల్ రావు, సుధాకర్, మట్ట కుమారు స్వామి, భాస్కర్, బొట్ల కనకరాజు పోకల శంకర్, వెంకన్న, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

సోమిడిలో బీజేపీ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-కాజీపేట



కాజీపేట పట్టణంలోని 62 వ డివిజన్ సోమిడిలో శుక్రవారం బిజెపి జిల్లా అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి రావు పద్మ ఇంటింటి ప్రచారం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ఓటర్‌కు వివరిస్తూ రాష్ట్ర ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపిస్తే సమర్థమైన, స్వచ్ఛమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి సామాజిక న్యాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు చిర్ర నర్సింగ్ గౌడ్, మాజీ మేయర్ రాజేశ్వరరావు, కోరబోయిన సాంబయ్య, కాగిత రాజ్ కుమార్ యాదవ్, మేకల శ్రావణ్ యాదవ్, సదానందం, జిల్లా యువ మోర్చా అధ్యక్షుడు భరత్, కందకట్ల సత్యనారాయణ, అర్చన, డాక్టర్ విజయలక్ష్మి, జీవన్, తిలక్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం బీఆర్ఎస్‌తోనే సాధ్యం

- పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



నవతెలంగాణ-నడికూడ

రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం బీఆర్ఎస్‌తోనే సాధ్య మని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్, బిజెపి పార్టీలకు చెందిన 100 మందికి పైగా ఆయా పార్టీలకు రాజీనామాచేస్తూ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరగా వారికి కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రకటించిన మేనిఫెస్టో ప్రతిపక్షాల్లో గుబులు మొదలైందన్నారు. ఈ కార్యకమంలో సర్పంచ్ ఊర రవీందర్‌రావు, ఉప సర్పంచ్ కిన్నెరమని, ఊర సతీష్ రావు, వీర్ల మధుకర్‌లు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ జేఏసీ కో-చైర్మన్ జ్యోతి మృతి

నవతెలంగాణ-భీమదేవరపల్లి



తెలంగాణ మహిళ జేఏసీ కో-చైర్మన్ అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు గాయకురాలు చెప్పియ్యాల జ్యోతి అనారోగ్యంతో మృతి చెందారు. జ్యోతి తెలంగాణఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారు. అంగన్వాడి ఉపాధ్యాయురాలుగా పనిచేస్తూ ఆదర్శంగా నిలిచారు తమ పాటలతో సమాజాన్ని చైతన్యవంతం చేశారు. ఆమె మృతి పట్ల జెడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్, తెలంగాణ జేఏసీ చైర్మన్ దేగల సారయ్య, ఎంపీపీ జక్కుల అనితరమేష్, జెడ్పీటీసీ వంగ రవి , ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు రేణికుంట్ల బిక్షపతి దళిత నాయకులు కండె రమేష్, మాట్లావెంకటస్వామి, సర్పంచులు, ఎంపీటీసీలు ప్రజా సంఘాల నాయకులు ఘనంగా నివాళులర్పించారు.

పాత్రికేయుడిపై దాడి హేయం

నవతెలంగాణ-భీమదేవరపల్లి

హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్ మండలంలోని రసూల్‌పల్లి గ్రామంలో గురువారం ఎన్నికల ప్రచారం చేస్తుండగా గ్రామస్తులు అడ్డుకునే ప్రయత్నం చేయగా వీ5 రిపోర్టర్ సతీష్ వీడియో తీస్తుండగా అదే గ్రామానికి చెందిన కొందరు దాడి చేయడం హేయమైన చర్యాన్ని సిపిఎం ప్రజాసంఘాల పోరాట సమితి కన్వీనర్ జుర్రు సంపత్ కుమార్ అన్నారు. దాడిచేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-ఖానాపురం

తెలంగాణ ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాలను అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నిలిపివేయాలని ఈసీకి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మండలంలోని బీఆర్ఎస్ పార్టీ నాయకులు, రైతులు భగ్గుమన్నారు. మంగళవారిపేట గ్రామ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి నిరసనలు తెలిపారు. తెలంగాణ ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ఓర్వలేకనే కాంగ్రెస్ నాయకులు పథకాలు ఆపాలని ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భూషణబోయిన రాజు, గుగులోతు బాలు నాయక్, తాళ్లపల్లి కమలాకర్, మక్కా వెంకన్న, తొట్ల వెంకన్న, లోకసాని రజనీకాంత్ రెడ్డి, జలగం బాబు,రమేష్, గొంది నరసయ్య, కట్ల అబ్రహం, గొంది కిరణ్, నాలాపురం పాపయ్య, మేకల శ్రీను, మచ్చ ముత్తయ్య, కలకోటి సహదేవ్, స్వామి, పిల్లల కుమారస్వామి, రాములు, ఆంగోత్ రమేష్, యాకూబ్ మియా, గంగయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి : ఎంపీపీ

శాయంపేట : రైతుబంధు పథకాన్ని నిలుపుదల చేయాలని, రైతుల ఖాతాల్లో నగదు జమ ఆపాలని ఏఐసీసీ ఇన్చార్జ్ భారత్ ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశారని, రైతుల పట్ల కపట ప్రేమ చూపిస్తున్న కాంగ్రెస్ పార్టీకి రాబోయే ఎన్నికల్లో రైతులే తగిన బుద్ధి చెప్పాలని సర్పంచ్ చిట్టిరెడ్డి రాజిరెడ్డి అన్నారు. మండలంలోని పత్తిపాక గ్రామంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సమావేశంలో నాయకులు గంట శ్యాంసుందర్ రెడ్డి, కందగట్ల ప్రకాష్, పసుల ప్రవీణ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దహనం

ఎల్కతుర్తి : రైతు వ్యతిరేక కాంగ్రెస్ పార్టీ రైతు బంధును నిలిపివేయాలని ఈసీకి ఫిర్యాదు చేయడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గోడిశాల సమ్మయ్య గౌడ్ ఆధ్వ ర్యంలో కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దహనం చేశారు. మండలంలోని గ్రామాల్లో రైతు వ్యతిరేక కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మలను దగ్ధంచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల స్వప్న, వైస్ ఎంపీపీ తంగెడ నగేష్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు బూరుగుల రామారావు, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కడారి రాజు, పోరెడ్డి రవీందర్ రెడ్డి, ఎల్తూరి స్వామి, శేషగిరి, గోడిషాల వినయ్ గౌడ్, మహిపాల్ రెడ్డి, విక్రమ్ గౌడ్, జడ్సన్, మదర్, దేవేందర్ రావు, సురేష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజేశ్వరరావు, కమ్రుద్దీన్, సాంబమూర్తి గౌడ్, సంపత్ రావు, సూరయ్య యూత్ నాయకులు శ్రీకాంత్ యాదవ్,అంబాల రాజ్ కుమా ర్, సాంబరాజు, కార్తీక్, మురళి, తదితరులు పాల్గొన్నారు.

జోరుగా సాగిన బీఆర్ఎస్ ప్రచారం

నవతెలంగాణ-ఖానాపురం

మండలంలోని అశోక్ నగర్, మంగళవారి పేట గ్రామాలలో మండల బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ప్రచారం శుక్రవారం జోరుగా కొనసాగింది. పెద్ది గెలుపే లక్ష్యంగా చేసుకొని మండలంలో అభివద్ధిని కొనసాగిద్దామనే నినాదంతో ప్రచారం సాగింది. అశోక్ నగర్ లోని కోదండ రామాలయం, వెంకటేశ్వర స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసి గ్రామాల్లో కరపత్రాలను అందించారు.మానుబోతుల గడ్డ గ్రామంలోని తేజావత్ హేమంత్, అజ్మీర సేవ్య లు ఎంపీపీ వేములపల్లి ప్రకాశరావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఓడిసిఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్, మహాలక్ష్మి వెంకట నరసయ్య, బత్తిని శ్రీనివాస్, సర్పంచ్ లు గొర్రె కవిత రవి, లావుడ్య రమేష్, ముచ్చ యాదగిరిరావు, రామసహాయం ఉపేందర్ రెడ్డి, బండి వెంకన్న గుడిపూడి నాగేశ్వరరావు, తక్కలపల్లి బాబురావు పాల్గొన్నారు.

50వేల పైచిలుకు మెజార్టీతో విజయం సాధిస్తా

- ప్రభుత్వ చీఫ్‌విప్, పశ్చిమ అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా


తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నన్ను బిఆర్ఎస్ అభ్యర్థిగా ప్రకటించడం సంతోషకరమని, ప్రజలు కూడా అలాగే ఆదరిస్తున్నారని వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని కార్యాలయంలో మీడియా సమావేశంలో ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. ఏ వాడకెళ్ళిన గల్లీ కెళ్ళిన డివిజన్ కెళ్ళిన ప్రజలు ఎంతగానో ఆదరిస్తున్నారని అన్నారు. ప్రతిచోట లబ్ధి పొందినటువంటి లబ్ధిదారులు ఎందరో ఉన్నారని, పార్టీలతో సంబంధం లేకుండా సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి అందిస్తున్నామన్నారు. ఏ వత్తిలో ఉన్న వారికైనా, వివిధ రకాల పెన్షన్ల వారికైనా అనేక అభివృద్ధి ఫలాలు ఇచ్చిన ఘనత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానిది, సీఎం కేసీఆర్‌దన్నారు. ప్రతి చోటా ఆత్మీయంగా పలకరించి వారి ఇంట్లోమనిషిగా ప్రజలు ఆశీర్వదిస్తున్నారన్నారు. కెసిఆర్ మళ్లీ అధికారంలోకి వస్తేనే తెలంగాణ రాష్ట్రం బాగుపడుతుందని, వేరే ఏ ఇతరులు వచ్చినా రాష్ట్రంలో అభివద్ధి కుంటుపడుతుందన్నారు. 2009నుండి ఇప్పటివరకు కేసీఆర్‌కు నమ్మకంగా వారికి తోడుగా పనిచేస్తున్నానని, డివిజన్ అధ్యక్షుడు కార్పోరేటర్, పశ్చిమ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు ఎంతగానో పార్టీ అభివృద్ధి కోసం, ప్రజల సమస్యలు తీర్చడానికి ఎంతగానో పాటుపడుతున్నారన్నారు. గతంలో కంటే ఈసారి మరింత మెజారిటీతో అనగా 50వేలకు పైచిలుకు మెజార్టీతో గెలుస్తాననే ధీమాను వ్యక్తం చేశారు. రెట్టింపు ఉత్సాహంతో అంకితభావంతో ప్రజలకు సేవ చేస్తూ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటున్నానన్నారు. కరోనా కష్టకాలంలో,వరదలు వచ్చినప్పుడు కూడా ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు తెలుసుకుని సమస్యలు పరిష్కరించడానికి నావంతు బాధ్యతగా కృషి చేశానన్నా రు. చేయికి ఓటేస్తే రైతులకు ఇబ్బందికర పరిస్థితులుకాంగ్రెస్ వాళ్ళకు అధికారం ఇస్తే కుక్కలు చెప్పిన ఇస్తారే.రాష్ట్ర ప్రణాళికా సంఘంఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ మీడియా సమావేశాన్ని ఉద్దేశిస్తూ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ ముచ్చటగా మూడోసారి శాసనసభ ఎన్నికలు రాష్ట్రంలో జరుగుతున్నాయని, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని ధీమాను వ్యక్తం చేశారు.

అలాగే మలిదశ ఉద్యమానికి ఆలోచనకు పురుడు పోసిన వరంగల్ మహానగరం, తెలంగాణ ఉద్యమానికి కేయూ కూడా ఎంతగానో కృషి చేసిందన్నారు. సమైక్య రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్రం దగాపడ్డదని, తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం ఆ రోజున 2001లో గులాబీ జెండాను ఆవిష్కరించి రాజకీయ ఉద్యమ పార్టీగా అవతరించి, నీళ్ల నిధులు నియామకాలు అనే నినాదంతో తెలంగాణ రాష్ట్ర సమితిని ఏర్పాటు చేసి రాష్ట్రం సాధించేవరకు అనేక కార్యక్రమాలు చేశామన్నారు. హనుమకొండ పార్లమెంటు సభ్యుడిగా పనిచేశానని, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఐదుగురు ఎంపీలు,32 పార్టీల దగ్గరికి తిరిగి 88 మందిని ఒప్పించి తెలంగాణకు సానుకూలంగా ప్రణబ్ ముఖర్జీ కమిటీకి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం లెటర్లు ఇచ్చామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ సుందర్ రాజు యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ జనార్దన్ గౌడ్, స్థానిక కార్పొరేటర్ చీకటి శారద, మైనారిటీ నాయకులు నయీముద్దీన్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతలోపంతో బస్తీ దావఖాన - పట్టించుకోని ఇంజనీరింగ్ అధికారులు





నవతెలంగాణ-హసన్‌పర్తి

గ్రేటర్ 65వ డివిజన్ పరిధి ఎల్లాపూర్‌లో నూతనంగా నిర్మిస్తున్న బస్తీదవాఖాన పరిస్థితి అధ్వా న్నంగా ఉందని స్థానికులు గగ్గోలు పెడుతున్నారు. నిరుపేదల ఆరోగ్య సంక్షేమం కోసం వైద్య సేవలను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు గాను బస్తీ దవాఖానాల నిర్మాణ పనులను చేపట్టింది. అయితే ఈ నిర్మాణ పనుల్లో సంబంధిత కాంట్రాక్టర్లు నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదని, కనీసం భద్రతతో కూడిన క్వాలిటీని మేయింటేన్ చేయడం లేదన్న ఆరోపణలు విని పిస్తున్నాయి. ఇంజనీరింగ్ అధికారులు ఇచ్చిన ప్లానింగ్ ప్రకారం నిర్మాణ పనులు చేపట్టాల్సి ఉండగా ఇందుకు భిన్నంగా పనులు కొనసాగుతున్నాయని పలువురు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. ఈ పనుల్లో ఒక వరుస రౌతు కట్టడం కాకుండా ఐదు ఇంచుల బెడ్డును పిల్లర్‌టూపిల్లర్‌కు సమానం లేకుండా చేపట్టారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు.ఎక్కువ కాలం మన్నికగా ఉండే భవన నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు లోపిస్తే ప్రజల ప్రాణాలుగాలిలో కలిసిపోవాల్సిందేని నిపుణులు తమఅభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. ప్రజారోగ్య రక్షణకోసం చేపట్టే ఇటువంటి భవన నిర్మాణపనుల్లో నాణ్యతా ప్రమాణా లు పాటించే విధంగా ఇంజనీరింగ్ అధికారులు తమ పర్యవేక్షణలో కొనసాగించాలని ప్రజలు కోరుతున్నారు.

55వ డివిజన్‌లో ఎన్నికల కోడ్ తూచ్

- కార్పొరేటర్ స్వంత నిధులతో మసీద్ ప్రహరి నిర్మాణం
- ఓటర్లను ప్రలోభపెట్టడం కోసమే స్వయంగా పర్యవేక్షణ
- చోద్యం చూస్తున్న ఎన్నికల పరిశీలకులు



నవతెలంగాణ-హసన్‌పర్తి

గ్రేటర్ 55వ డివిజన్ పరిధి భీమారంలో స్వయంగా కార్పొరేటరే ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. రూ.2 లక్షల స్వంత నిధులతో మసీదు నిర్మాణ పనులను ప్రారంభించి సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్న ఎన్నికల అధికారులు మాత్రం అవేమి పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారన్న అభిప్రాయాలు సర్వత్రా వినిపిస్తున్నారు. సామాన్యుడు రూ.50 వేలకు మించి ఎటువంటి లావాదేవీలు నిర్వహించినా ఎన్నికల అధికారులు, పోలీసులు తనిఖీలు నిర్వహిస్తూ హడావిడి చేస్తూ భయాభ్రాంతులకు గురిచేస్తున్నారే తప్పా అధికార పార్టీకి చెందిన కార్పొరేటర్ జక్కుల రజితవెంకటేశ్వర్లు మాత్రం ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు పాల్పడితే ఎన్నికల అధికారులకు కనపడకపోవడం విడ్డూరంగా ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఎన్నికల నిర్వహణలో విధులు నిర్వహిస్తున్న ఉన్నతాధికారులు, స్ట్రైకింగ్ ఫోర్స్, రూట్ ఆఫీసర్, టాస్క్‌ఫోర్స్, పోలీసు, రెవెన్యూ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించడం లేదనడానికి నిన్న భీమారంలో ముస్లీం ఓటర్లను ప్రలోభపెట్టేందుకు కార్పొరేటర్ జక్కుల రజితవెంకటేశ్వర్లు స్వయంగా రంగంలోకి దిగి రూ.2 లక్షల నిధులతో భీమారంలో మసీదు ప్రహరిగోడ నిర్మాణ పనులు చేపట్టడంపై పలు విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైన సంబంధిత ఎన్నికల అధికారులు తక్షణమే స్పందించి ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు పాల్పడుతున్న ఏ పార్టీ నాయకుడికైనా ఒకే విధమైన చట్టం అమలు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంలో ఎన్నికల నిర్వహణ అధికారులు ఏవిధగా స్పందిస్తారో వేచి చూడాల్సిందే.

బీఆర్ఎస్ నుండి బీజేపీలోకి చేరికలు

- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కొండేటి శ్రీధర్



నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో మోడీ చేస్తున్న అభివద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీ నుండి యువకులు భారీ సంఖ్యలో బిజెపి పార్టీలోకి చేరారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే వర్ధన్నపేట నియోజకవర్గం అభ్యర్థి కొండేటి శ్రీధర్, పార్టీ జిల్లా ఇన్చార్జి కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి లు యువకులకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కొండేటి శ్రీధర్ మాట్లాడుతూ చేస్తున్న అవినీతిరహిత పరిపాలనను చూసి ప్రజలు బిజెపి పార్టీలోకి వర్ధన్నపేట పట్టణ అధ్యక్షులు చిటూరి రాజు, మాజీ పట్టణ అధ్యక్షులు కొండేటి సత్యం, ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో యువకులు స్వచ్ఛందంగా బీఆర్ఎస్ ను వీడి బిజెపిలో చేరారు. నరేంద్ర మోడీ నాయకత్వాన్ని ప్రపంచమే హర్షిస్తున్న తీరును స్వాగతిస్తూ కేవలం బిజెపి వల్లనే తెలంగాణ రాష్ట్రం కూడా అభివద్ధి చెందుతుందని, ఆశాభావం వ్యక్తం చేశారు.

పార్టీలో చేరిన వారిలో సాయి కుమార్, ప్రభు చరణ్, చరణ్, బాబుల్, రాజు, రాకేష్, ప్రవీణ్ నవీన్, బన్నీ, రాజు, రాకేష్, శుషి బాలాజీ, మల్లేష్, రంజిత్ లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల అధ్యక్షులు రాయపురపు కుమారస్వామి, నియోజకవర్గ కన్వీనర్ ముత్తిరెడ్డి కేశవరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గాడి పెల్లి రాజేశ్వర్, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లాది తిరుపతిరెడ్డి, ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బన్న ప్రభాకర్, మాజీ ఎంపీటీసీ జలగం రంజిత్, జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి పెద్దూరి రాజ్ కుమార్, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఐత రవి, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు కర్క సోమిరెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి మల్లెపాక అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ : అభివద్ధికి నోచుకోని పరకాల నియోజకవర్గం అభివద్ధి బిజెపి తోటే సాధ్యమవుతుందని మాజీ ఎమ్మెల్యే మోలుగురి బిక్షపతి అన్నారు. శుక్రవారం ఆత్మకూరు మండలం పెద్దాపురం గ్రామంలో బిజెపి మండల ఉపాధ్యక్షులు గట్టు వేణు గౌడ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నుంచి యువకులు మాజీ ఎమ్మెల్యే మోలుగురు బిక్షపతి సమక్షంలో బిజెపిలో చేరారు వారందరికీ పార్టీ కండువా కప్పి స్వాగతించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం, బూత్ కమిటీ అధ్యక్షులు కొమ్ముల భద్రయ్య, బిజెపి నాయకులు దుబాసి వెంకటస్వామి, కొమ్ముల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని గోపనపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు ముంజాల సంపత్ గౌడ్ తల్లి కౌసల్య మరియు ప్రైవేట్ టీచర్ గా పని చేసిన వర్కాల సారయ్య తల్లి నరసమ్మ వీరు ఇటీవల అనారోగ్యంతో మతి చెందగా తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బాదా నరసింగరావు, మంద రవీందర్, జన్ను రాజు, వీరస్వామి, జన్ను రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : కడియం



నవతెలంగాణ-ధర్మసాగర్

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ముందుకు సాగుతున్నారని బిఆర్ఎస్ స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం మండలంలోని జానకిపురం, ఖ్యాతంపల్లి, కేశవనగర్ గ్రామాల్లో ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో అమలుకాని సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలో అమలవుతున్నాయన్నారు. కార్యకర్తలు రాష్ట్రంలో అమలు చేసిన సంక్షేమ ఫలాలను గడపగడపకు చేరవేసి, ప్రజలకు ముఖ్యమంత్రి కెసిఆర్ పరిపాలన విధానాలను వివరించాలన్నారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం,నియోజకవర్గ అభివృద్ధి విషయంలో ఎంతో చిత్తశుద్ధి,అంకిత భావం కలిగిన నాకు మరోసారి అవకాశాన్ని కల్పించేలా ప్రతీకార్యకర్త పనిచేయాలని సూచించారు. రాష్ట్రం అభివద్ధి చెందాలంటే కేవలం బిఆర్ఎస్‌తోనే సాధ్యమని ఈ విషయాన్ని ప్రజలందరూ గుర్తించుకొని టిఆర్ఎస్ పార్టీకే పట్టం కట్టాలని కోరారు.

ఇంటింటా బీఆర్ఎస్ ప్రచారం ...

మండలంలోని అన్ని గ్రామాలలో టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, మండల స్థాయి,గ్రామస్థాయి పార్టీ నాయకులు ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి నాయకత్వాన్ని బలపరిచేందుకు పార్టీ మేనిఫెస్టో, అభివద్ధి సంక్షేమ ఫలాలను ప్రజలందరికీ వివరిస్తూ ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమాలలో జడ్పిటిసి పిట్టల శ్రీలత, వైసిపి బండారు రవీందర్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సర్పంచ్ మునిగెల రాజు,ఆయా గ్రామాల సర్పంచులు కుర్సపల్లి నవ్య, మునిగాల శోభ, ఎర్రబెల్లి శరత్, పెసర రమేష్, కలకోట అనిల్ కుమార్, కడియం యువసేన నాయకులు అడిగొప్పుల ప్రవీణ్ కుమార్, చిలుక విన్ను,బూత్ కమిటీ నాయకులు కొలిపాక రమేష్, దంతూరి బాలరాజు, చిర్ర రవీందర్ గారు,మేకల రవి,ఎండీ.సలీం,గంటే సదయ్య, ముప్పారపు కోటేశ్వర్,ఎండీ.సాదిక్,సోషల్ మీడియా ఇంచార్జ్ ఎండీ.హఫీజ్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు తెలియపరచాలి

నవతెలంగాణ-గీసుగొండ

మండలంలోని బొడ్డు చింతలపల్లి, వంచనగిరి, శాయంపేట, ఊకల్ హవేలీ, మరియపురం, గంగదేవిపల్లి గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు,అనంతరం నూతన బూత్ కమిటీలను ఎన్నుకున్నారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రాజుకుమార్ మాట్లాడుతూ చల్లా ధర్మారెడ్డిని అందరం కలిసి గెలిపించుకోవాలని కోరారు ,ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను ప్రతి ఓటరుకు వివరించి చల్లా గెలుపుకోసం ప్రతి కార్యకర్త బాధ్యత తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పోలీస్ ధర్మరావు, చల్లా వేణుగోపాల్, సమన్వయ కమిటీ సభ్యులు పుండ్రు జైపాల్ రెడ్డి,డోలే చిన్ని, రడంభరత్, అంకతి నాగేశ్వర రావు,గోనె మల్లారెడ్డి, బోడకుంట్ల ప్రకాష్, జక్కు మురళి, ముంత రాజయ్య, మండల యూత్ అధ్యక్షుడు సిరిసే శ్రీకాంత్, కోట ప్రమోద్, అజార్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిపివేత

- ఈఈ రామాంజనేయులు

నవతెలంగాణ-హసన్‌పర్తి

వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు మండలాలు, వర్ధన్నపేట, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ పరిధిలోని మండలాలకు మిషన్ భగీరథ తాగునీటి సరఫరాను అక్టోబర్ 30, 31వ తేదీలలో రెండు రోజుల పాటు నిలిపివేస్తున్నట్లు ఈఈ రామాంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ధర్మసాగర్, వేలేరు, ఐనవోలు, జఫర్‌ఘడ్, వర్ధన్నపేట, పర్వతగిరి, హసన్‌పర్తి మండలాల్లో మిషన్ తాగునీటి సరఫరా నిలివిస్తున్నామని ఇందుకు ఆయా గ్రామాల ప్రజలు సహకరించాలని కోరారు. నీటి శుద్ధీకరణ కేంద్రాల్లో మరమ్మతు పనులు చేపడుతున్న దృష్ట్యా ఆయా గ్రామాలకు తాగునీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన వివరించారు.

ప్రజలే తగిన గుణపాఠం చెబుతారు

నవతెలంగాణ-పరకాల



అహంకార మాటలు మాట్లాడుతున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి ప్రజ లే తగిన గుణపాఠం చెబుతారనిబిజెపి రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి అన్నారు. శుక్రవారం పట్టణంలోని బిజెపి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తనకు సమానమైన వ్యక్తి పోటీగా లేడని అహంకార పూరిత మాటలు మాట్లాడటం సరైన పద్ధతికాదన్నారు. చల్ల ధర్మారెడ్డిని ఢీకొనేందుకు ఇప్పుడు బిజెపి పార్టీ ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పెసర్ విజయచందర్ రెడ్డి, డాక్టర్ సంతోష్ కుమార్ గురు ప్రసాద్, మార్త బిక్షపతి ,మేఘనాథ్, ఆర్ పి జయంతి లాల్,తిరుపతి, రాజభద్రయ్య, వెంకటస్వామి, గోపీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

దళిత బంధు పేరుతో ఎమ్మెల్యే దగా

ఆత్మకూర్ : దళిత బంధు,డబుల్ బెడ్రూమ్ లు ఇస్తానని చెప్పి దళితులను మోసం చేసిన ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ని గ్రామాలలో దళితులే తరుముతారని బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ అన్నారు. శుక్రవారం మండలంలోని అక్కంపేటలో ప్రజలను ఉద్దేశించి కాళీ ప్రసాద్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఇర్సడ్ల సదానందం, గట్టు వేణు, గౌడ్, ఉప్పుగల్లు శ్రీకాంత్ రెడ్డి, మాడిశెట్టి రవీందర్, పూజారి సత్యనారాయణ, ఊగ సాయికృష్ణ, బయ్య పైడి కళ్యాణ్, చిట్ల మధు, వేముల సురేష్, కొత్తపల్లి రాజు, కొమ్ముల భద్రయ్య, పోగుల యాదగిరి, మాదాసి రాజేష్, పిట్టల రవీందర్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
శనివారం | అక్టోబర్ 28, 2023 | www.navatelangana.com

కాంగ్రెస్ రెండవ జాబితా విడుదల

ఏడుగురి అభ్యర్థిత్వాలు ఖరారు

పెండింగ్‌లో డోర్నకల్ నియోజకవర్గం



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన రెండవ విడత జాబితాలో ఏడుగురి అభ్యర్థిత్వాలను ఖరారు చేసింది. ఇందులో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం నుండి నాయిని రాజేందర్‌రెడ్డి, వరంగల్ తూర్పు నుండి కొండా సురేఖ, పరకాల నుండి రేవూరి ప్రకాష్‌రెడ్డి, జనగాం నుండి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, పాలకుర్తి నుండి యశస్వీనిరెడ్డి, మహబూబాబాద్ నుండి డాక్టర్ మురళీనాయక్, వర్ధన్నపేట నుండి కేఆర్.నాగరాజు అభ్యర్థిత్వాలను ఖరారు చేసింది. కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన తొలి జాబితాలోఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన భూపాలపల్లి, ములుగు, నర్సంపేట, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గాల అభ్యర్థిత్వాలను ప్రకటించిన విషయం విధితమే. కాగా డోర్నకల్ నియోజకవర్గానికి అభ్యర్థిని ఇంకా ఖరారు చేయలేదు.

కేసీఆర్‌కి శ్రీ మల్లికార్జునస్వామి చిత్రపటం



నవతెలంగాణ-ఐనవోలు

ఎన్నికల ప్రచారంలో భాగంగా వర్ధన్నపేట నియోజవ కర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాదసభలో బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్‌కి ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి చిత్రపటం అందజే సిన ఎమ్మెల్యే ఆరురి రమేష్, ఉమ్మడి వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ మర్నేనీ రవీందర్ రావు.

కానిస్టేబుల్ కుటుంబానికి భద్రత చెక్కు పంపిణీ



నవతెలంగాణ-గీసుగొండ

గీసుగొండ పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తూ ఇటీవల కాలంలో గుండెపోటుతో మరణించిన అశోక్ కుటుంబాన్ని పరామర్శించి, అశోక్ సతీమణి ఝాన్సీరాణి చేతికి రూ.7.89 లక్షల భద్రత చెక్‌ను వరంగల్ సీపీ అంబర్ కిషోర్‌ఝా అందించారు. అనంతరం మాట్లాడుతూ పోలీస్ డిపార్ట్‌మెంట్ తరుపున రావాల్సిన అన్ని బెనిపిట్లను సంబంధితశాఖ సిబ్బంది వారికి సకా లంలో అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆయనతో పాటు అదనపు డీసీపీ రాగ్యానాయక్, ఏవో రామకృష్ణ స్వామి,సెక్షన్ సూపరింటెండెంట్ యుగేందర్, శోభన్ తదితరులు పాల్గొన్నారు.

పలువురి పై కేసు నమోదు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని దౌలత్ నగర్ లో సోషల్ మీడియాలో ఓటర్లను ప్రలోభాలకు గురి చేసిన వారిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై వీరభద్ర రావు తెలిపారు.ఆయన వివరాల మేరకు ఇమ్మడిశెట్టి సురేష్ కుమార్ ఫ్లయింగ్ స్క్వాడ్ మెంబర్, వర్ధన్నపేట నియోజక వర్గం లో ఆయన ఫిర్యాదు మేరకు గురువారం దౌలత్ నగర్ గ్రామపంచాయతీ లోని బాజీ తండా గ్రామానికి చెందిన మాలోత్ మున్యా కేసీఆర్ మీటింగ్ సందర్భంగా ఒక్కొక్కరికి 250 రూపాయలు ఇస్తానని ఇట్టి మీటింగ్ కు అందరూ హాజరుకావాలని ఇట్టి మెసేజ్ ను తన కుమారుడైన మాలోత్ నవీన్ ద్వారా వాట్సాప్ గ్రూపులలో పంపడం జరిగింది.వీరు ఎలక్షన్ కోడ్ ను ఉల్లంఘించి వాట్సాప్ గ్రూప్ లో బహిరంగంగా మీటింగ్ కు వస్తే డబ్బులు ఇస్తా అనడం నేరం కావున ఇట్టి వాటిని వాట్సప్ గ్రూప్ లలో పెట్టినా వ్యక్తుల పైన మరియు ఇట్టి వాటిని డిలీట్ చేయకుండా , గ్రూపు నీ మానిటరింగ్ చేయని గ్రూప్ అడ్మిన్ లు అయిన మాలోతు రాజు, మాలోతు సుమన్ ల పైన కేసులు నమోదు చేయడం జరిగిందని ఎస్సై తెలిపారు.

'అజర'లో పసికందుకి వీఎస్‌డి శస్త్రచికిత్స



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

వరంగల్ లోని అజర హాస్పిటల్స్‌లో 7 నెలల పసికందుకి విజయ వంతంగా విఎస్‌డి నిర్వహించినట్లు వరంగల్ అజర హాస్పిటల్స్ యాజమాన్యం ప్రకటించింది. సందర్భంగా డాక్టర్ బి.శివ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ సంచలనాత్మక శస్త్రచికిత్స పీడియాట్రిక్ కార్డియాక్ సర్జరీలో కొత్త మైలురా యిని గుర్తించడమే కాకుండా పుట్టుకతో వచ్చే గుండె జబ్బులతో బాధపడు తున్న కుటుంబాలకు కొత్త ఆశను అందిస్తుందన్నారు.

నేడు ఉచిత నేత్ర వైద్య శిబిరం

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండలోని రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న రోహిణి ఆసుపత్రిలో శనివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆస్పత్రి వైద్యాధికారి డాక్టర్ జి.వి.రమణ రెడ్డి తెలిపారు. వరంగల్లోని శరత్ మాక్స్ విజన్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి సహకారంతో రోహిణి శనివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు శిభిరంలో వైద్యులు పరీక్షలు నిర్వహిస్తా మన్నా రు. కంటి వైద్య చికిత్సల అవసరం ఉన్న వారు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైద్యుడు రమణారెడ్డి కోరారు.

ఎన్నికల ప్రక్రియపై అవగాహన అవసరం



నవతెలంగాణ-వరంగల్

ఎన్నికల ప్రక్రియపై రాజకీయ పక్షాలకు అవగాహన అవసరం అని వరంగల్ (తూర్పు) నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి,బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా అన్నారు.శుక్రవారం వరంగల్ (తూర్పు) 106-నియోజక వర్గానికి చెందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల ప్రక్రియ,నామినేషన్ విధానం, సువిధ యాప్ ద్వారా ఫిర్యాదు చేసే విధా నం,ఎన్నికల సరళిపై అవగాహన కోసం ఏర్పాటు చేసిన సమావేశానికి ఆర్‌ఓ హాజరై తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్‌పై రాజకీయ పార్టీలకు అవగాహన ఉం డాలని, నామినేషన్ ప్రక్రియ గురిం చి ఏమైనా అనుమానాలు ఉంటే హెల్ప్‌డెస్క్ ద్వారా నివత్తి చేసుకోవాలని, సువిధ పోర్టల్ ద్వారా నామినేషన్‌లను దరఖాస్తు చేసుకో వచ్చునని, పేర్కొన్న అన్ని అంశాలను సమ గ్రంగా పూర్తి చేయవలసి ఉంటుందని, సూచించిన అన్ని కాలమ్స్‌ను పూరించాలని, ఖాళీగా వదిలివేస్తే నామినేషన్ తిరస్కరణకు గురయ్యే అవకాశం ఉంటుందని, దరఖాస్తు అనంతరం ఒకసెట్ జిరాక్స్ తీసు కొని అందుబాటు ఉంచుకొని నామినేషన్ సమ ర్పణ సమయంలో అందజేయాలని, ప్రజలకు అభ్య ర్థుల గురించిన కనీస అవగాహన కోసం ఎంసీఎంసీ నిబంధనలకు లోబడి పోటీచేయు అభ్యర్థులు 3 పర్యాయాలు ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా యాడ్‌ల రూపంలో ప్రచారం చేయాల్సి ఉంటుందన్నారు.

అభ్యర్థులు ప్రచారం కోసం నిర్వహించే ఆర్థిక పరమైన ప్రతి అంశాన్ని (ఎక్స్పెం డిచర్) లెక్కించడం జరుగుతుందని, ఎన్నికల సంఘం సూచించిన విధంగా ప్రతిఅభ్యర్థి ఎన్నికల ఖర్చు రూ.40లక్షలకు మించరాదని, ఫారం-8లో సూచించిన విధంగా పో లింగ్ ఏజెంట్స్‌కు బ్యాడ్జెస్, గుర్తింపు కార్డ్ లు అందజే యడం జరుగుతుందని, నామినేషన్ దరఖా స్తులో ఎలాంటి తప్పులు దొర్లకుండా ఉండడానికి ఎన్ని కల సంఘం ఆగస్టు-2023లో ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచిన నామినేషన్ టెంప్లేట్‌ను డౌన్‌లోడ్ చేసుకొని పూరించడం ద్వారా తప్పులు దొర్లకుండా నివారించవచ్చునని ఇట్టి ప్రక్రియ అభ్యర్థులకు ఉపయుక్తంఅని, నామినేషన్ సమర్పించే క్రమంలో అభ్యర్థితో పాటు నలుగురికి మాత్రమే అనుమతి ఉంటుందని, ఒక్కో అభ్యర్థి 2 నియోజకవర్గాల్లో మాత్రమే పోటీచేసే అవకాశం ఉంటుందని ఇందు కోసం 4 సెట్‌ల నామినేషన్ పత్రాలు మాత్రమే సమర్పించడానికి వీలుందని, సువిధ, సీ-విజిల్ ఆప్, పోస్టల్ బ్యాలెట్ వినియోగం, 12-డి,పీ డబ్ల్యుడి, ఓట్ల గురించి రాజకీయపక్షాలు ప్రజలలో చైతన్యం కలిగించాలని ఈ సందర్భంగా ఆర్‌ఓకోరారు. ఈ కార్యక్రమంలో అద నపు కమీషనర్ అనిసుర్ రషీద్, తహశీల్దార్ ఇక్బాల్, మాస్టర్ ట్రైనర్ సందీప్ కుమార్, రాజకీయ పార్టీల ప్రతినిధులు సయ్యద్ ఫైజుల్ల (ఎం.ఐ.ఎం), శ్యామ్, అడేపు వెంకటేష్ (బిజేపి),మనోహర్ (బిఆర్ఎస్) తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఆశీర్వాద సభకు భారీగా తరలిన బీఆర్ఎస్ శ్రేణులు





నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని బట్టుపల్లి ఎస్సార్ ప్రైమ్ కళాశాల సమీపంలో గల మైదానంలో శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభకు ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరవుతుండడంతో వర్ధన్నపేట మండలం నుంచి పార్టీ శ్రేణులు కార్యకర్తలు అధిక సంఖ్యలో బయలుదేరారు. కార్యకర్తలు, నాయకులు ప్రత్యేక బస్సులు, ఇతర వాహనాలలో బయలుదేరుతుండడంతో ఎంపీపీ అన్నమనేని.అప్పారావు, జెడ్పిటిసి మార్గం బిక్షపతి,మండల పార్టీ అధ్యక్షుడు కుమారస్వామి జెండా ఊపి ప్రారంబించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజకవర్గంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ మూడోసారి రాష్ట్రంలోని అధిక మెజారిటీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఆరూరి రమేష్ ను ఆశీర్వదించేందుకు గ్రామాలలో నుండి ప్రజలు స్వచ్ఛందంగా అదేక సంఖ్యలో పాల్గొనడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కమ్మగాని.స్వామి నాయుడు, పట్టణ అధ్యక్షుడు పులి శ్రీనివాస్, సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ అధ్యక్షులు,కార్యకర్తలు మొదలగువారు పాల్గొన్నారు.

తూర్పులో కాంగ్రెస్ నుండి కొండా సురేఖ ఖరారు

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా కొండ సురేఖను అధిష్టానం రెండవజాబితాలో అధికారికంగా ఖరారు చేసింది. శాయంపేట నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా, అదేవిధంగా పరకాలలో నియోజక వర్గంలో ,తూర్పు నియోజకవర్గాల్లో వరుస విజయం సాధించినది. ప్రస్తుతం తూర్పులో కాంగ్రెస్ నుండి మరొకసారి టిక్కెట్ ఖరారు. కొండ సురేఖ 2014లో టి ఆర్ ఎస్ అభ్యర్థిగా రంగలోకి దిగి నాటి మంత్రి కాంగ్రెస్ అభ్యర్థి బస్వరాజు సారయ్య ను ఓడించింది. 55 వేల మెజారిటీ సాధించింది. 2018 లో పరకాల నియోజక వర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా ఓడిపోయింది. ఈసారి తూర్పు నియోజకవర్గంలో నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా రెండవ జాబితాలో అధిష్టానం అధికారికంగా ఖరారు చేసింది.